ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-2-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 14 పేజీలు: 12 వెల: 6.50

అమలులోకి పిఎం- రాహత్

బంగ్లా ప్రధానిగా రహ్మాన్ ఎంపిక లాంఛనమే

9లో

# సంపద సృష్టికి బాటలు

## విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

## విశాఖలో 15 బిలియన్ల పెట్టుబడితో డేటా సెంటర్

## ఐదేళ్లలో 20లక్షల మందికి ఉద్యోగాలు

## పిపిపిలో నిర్మించినా హక్కులు ప్రభుత్వానివే

## గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమం, అభివృద్ధి జరిగినప్పుడే సంపద సృష్టి జరిగి రాష్ట్ర బాగుపడుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.ఏపీని ఆర్ధికంగా పరిపుష్టం చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మామూలు విధ్వంసం జరగలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే తీర్మానంపై ధన్యవాదాలు తెలిపే సందర్భంలో సీఎం మాట్లాడుతూ పీపీపీలో ఏదైనా నిర్మిస్తే నిర్ధిష్టకాలం ప్రైవేటు వ్యక్తులు నిర్వహించి తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారన్నారు. సంపద రావాలి అభివృద్ధి జరగాలి. సంపద కొంతమంది దగ్గరే పరిమితమవ్వడం సరికాదు. అందరూ శ్రద్ధగా పనిచేస్తే పీ4 దేశం లోనే ఆదర్శంగా మారుతుంది. ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ తయారు చేసేలా ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలి. త్వరలోనే ప్రతి ఒక్కరికీ ఏఐ డాక్టర్‌ను కేటాయిస్తాం. ఏం తినాలి ఏం చేయాలో ఏఐ డాక్టర్ చెబుతుంది. విశాఖలో 15 బిలియన్ల పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. అసెంబ్లీలో నాకు జరిగిన అవమానానికి కన్నీళ్లు పెట్టుకున్నానని, నా మాదిరిగానే ఎంతో మంది కన్నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేశారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా తనను అరెస్టు చేశారని, పవన్ కల్యాణ్ విశాఖ పర్యటనకు వెళ్తే అడ్డుకున్నారని సీఎం అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని, దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్ రేట్ తో ఓటర్ల గెలిపించారని చంద్రబాబు గుర్తు చేశారు. నాడు మమ్మల్ని అడ్డుకున్నవాళ్లు ఈ రోజు నీతులు చెబుతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఈ అసెంబ్లీ బూతులకు నమూనాగా ఉండేదని అన్నారు. అభివృద్ధికి ఎల్లప్పుడూ మద్దతు ఇచ్చిన జనసేన, బీజేపీకి సీఎం ధన్యవాదాలు తెలిపారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని కానీ వారికి ఒక్క పైసా ఇవ్వలేదని అభివృద్ధి చేసి ప్లాట్లు ఇస్తామని చెప్పామని వివరించారు. అలానే రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజాన్ని నిర్మూలించగలిగాం కానీ రాజకీయ నేతల ముసుగులో నేతలే నేరాలు చేస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఎక్కడికి పోయినా దౌర్జన్యం చేయడం, రోడ్డంతా బ్లాక్ చేస్తున్నారని అన్నారు. గుంటూరు నుంచి విజయవాడ పోవాలంటే ఆరుగంటలా అయితే ఈ ఆరు గంటలూ ప్రజలు నరకం అనుభవించాలా అని ప్రశ్నించారు. జాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా

>>2

# బడ్జెట్ నేడే



## అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

## దాదాపు రూ.3.50 లక్షల కోట్ల కేటాయింపులు!

## మరో ప్రధాన హామీ అమలుకు అవకాశం

**విజయవాడ.జనవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం 202627 వార్షిక బడ్జెట్ కసరత్తు తుది దశకు చేరుకుంది. అసెంబ్లీలో శనివారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. కాగా, ఈ సారి బడ్జెట్ అభివృద్ధి.. సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నారు. దాదాపు రూ 3.45 నుంచి 3.50 లక్షల కోట్ల వరకు అంచనాలు ఉండే అవకాశం ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో ప్రధాన హామీ అమలు దిశగా ఈ బడ్జెట్ లో ప్రకటన ఉండనున్నట్లు సమాచారం. అసెంబ్లీలో 14వ తేదీ ఉదయం 11.15కి శాసనసభలో ఏపీ బడ్జెట్ 2026 27 ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఆ తరువాత వ్యవసాయ శాఖ బడ్జెట్ ను మంత్రి అచ్చెన్నాయుడు సభ ముందు ఉంచనున్నారు. ఈ సారి ప్రత్యేకంగా ఇరిగేషన్ బడ్జెట్ ను సభలో ప్రవేశ పెట్టే అవకాశం ఉంది. దాదాపు రూ 3.50 లక్షల కోట్ల వరకు అంచనాలుగా ఉండే అవకాశం కనిపిస్తోంది. అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే నాలుగు అమలు చేస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు నూ 1500 పథకం పైన బడ్జెట్ లో ప్రకటన చేస్తారని అంచనా వేస్తున్నారు. అదే విధంగా ప్రాధాన్యత రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర బడ్జెట్ తరువాత రాష్ట్రానికి కేంద్రం నుంచి పన్నుల వాట, వివిధ రంగాల్లో వచ్చే నిధుల పైన స్పష్టత రావటంతో.. ఏపీ ప్రభుత్వం ఈ లెక్కల ఆధారంగా బడ్జెట్‌కు తుది రూపు ఇస్తోంది. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక

>>2

# నంబూరు-మంగళగిరి రైల్వే ఫ్లై ఓవర్‌కు ఆమోదం

## అమరావతికి మరింత దగ్గరి మార్గం

## టెండర్లు పిలిచిన రైల్వేశాఖ

**రాజంపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** గుంటూరు విజయవాడ రైల్వే సెక్షన్లో అతి ముఖ్యమైన నంబూరు మంగళగిరి రైల్వే స్టేషన్ మధ్య రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేస్తూ కేంద్ర రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా శుక్రవారం గుంటూరు డివిజన్ రైల్వే అధికారులు 90.57 కోట్లతో ఈ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు టెండర్లు కూడా పిలిచారు. నాలుగు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇప్పటికే కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి సోమన్న లకు వివరించారు. అంతకుముందు ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్రమంత్రికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి రైల్వే అధికారులతోనూ చర్చించారు.

దీంతో రైల్వే అధికారులు త్వరితగతిన టెండర్లు పిలిచారు. ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ మార్గము గుండా నేరుగా అమరావతికి చేరుకునేందుకు ఎంతో అవకాశం ఉంటుంది.ముఖ్యంగా విఐటి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు వెళ్లేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుంది. నంబూరు మంగళగిరి రైల్వేమార్గం లో 14 రైల్వే క్రాసింగ్ గేటు వద్ద నిర్మిస్తారు 18 నెలల్లోగా రైల్వే బ్రిడ్జిని పూర్తి చేయాలని టెండర్ నిబంధనలో పేర్కొన్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 48 నెలలు డిఫెక్ట్ లైబిలిటీ షరతును రైల్వే అధికారులు విధించారు.






# పార్లమెంటు మార్చి 9కి వాయిదా

## లోక్‌సభ స్పీకర్‌పై విపక్షాల అవిశ్వాస తీర్మానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ముగిశాయి. రాష్ట్రపతి ప్రసంగం నుంచి రోజు మినహా మిగిలిన అన్ని రోజులూ ఉభయ సభల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం, వాగ్వాదం, వాయిదాలతో నడిచింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రిటైర్డ్ ఆర్మీ చీఫ్ నరవణె రాసిన పుస్తకం చేతబట్టి అందులోని అంశాలను సభలో ప్రస్తావనతో మొదలైన రభస కొనసాగింది. చివరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ లోక్‌సభలో రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించకుండానే ఆమోదించేశారు. ఇదిలా ఉండగా, రాహుల్‌గాంధీకి మాట్లాడే అవకాశం కల్పించాలంటూ కాంగ్రెస్ సహా పలువురు ప్రతిపక్ష ఎంపీలు నినాదాలతో చేస్తూ స్పీకర్ పోడియంను చుట్టుముట్ట

>>2



## 'తపోవనం' స్వామీజీ సచ్చిదానంద సరస్వతి

# శివైక్యం

## పార్థివ దేహాన్ని దర్శించిన మాజీ మంత్రి యనమల, పలువురు ప్రముఖులు

**తుని, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తుని మండలం కుమ్మరి లోవ తపోవనం పీఠాధిపతి శ్రీసచ్చిదానంద సర స్వతి స్వామీజీ శుక్రవారం గుండెపోటుతో శివైక్యం అయ్యారు. ఆధ్యాత్మిక లోకానికి పున్నమి వెలుగులు నింపిన సచ్చిదానంద సరస్వతి స్వామీజీ శివైక్యం చెందడంతో ఆయన భక్తులు,శిష్యులు శోక సంద్రంలో తల్లడిల్లిపోయారు. శృంగేరి పీఠాధిపతి భారతీ తీర్థ శిష్యుడైన శ్రీసచ్చిదానంద సర స్వతి స్వామీజీ బ్రహ్మచర్య దీక్ష

>>2

# 'పోలవరం' వచ్చేయేడు పూర్తి

## క్వాంటం నైపుణ్యాల కోర్సుకు 60వేలమందిపైగా రిజిస్ట్రేషన్

## గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి రాష్ట్రం రోల్‌మోడల్

## కానిస్టేబుల్ స్టైపెండ్ రూ.12,500కు పెంపు

## అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** క్వాంటం నైపుణ్యాల కోసం కోర్సు నిర్వహిస్తుంటే 60 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అసెంబ్లీలో వెల్లడించారు. ప్రస్తుతం ఇందన రంగంలో ట్రాన్సిషన్ సమయం నడుస్తోంది. హరిత ఇంధనానికి డిమాండ్ ఉంది. గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి ఏపీ, మహారాష్ట్ర ఓ మోడల్ అవుతాయి. ఏపీలో ప్రొజ్యూమర్ విధానంలో ఇంధన ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. సోలార్ ప్యానళ్లను ఇళ్లపై ఏర్పాటు చేసుకుని గ్రిడ్‌కు అనుసంధానిస్తాం. సంజీవని ప్రాజెక్టుపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. జనాభా నిర్వహణపై ఈ అసెంబ్లీ సెషన్లోనే పాలసీ తెస్తాం. డెమో గ్రాఫిక్ డివిడెండ్‌ను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా సంపద సృష్టించేందుకు అవకాశం ఉంటుంది. మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఏడాదిలోగానే టీచర్లకు పోస్టింగులు ఇచ్చాం. కానిస్టేబుళ్ల నియామకాలు కూడా పూర్తి చేసి స్టైఫండ్‌ను రూ.4500 నుంచి రూ.12500 కు పెంచాం. భూమి ఇవ్వకుండా, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పరిశ్రమలు, ఉద్యోగాలు ఎలా వస్తాయి? ప్రముఖ పరిశ్రమలకు భూములిస్తుంటే కొందరు వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమలను ప్రోత్సహించేలా ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో వేగంగా అనుమతులు ఇస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25.6 శాతం ఏపీకే వచ్చాయంటే ఏపీ బ్రాండ్ విలువ ఏమితో అందరూ అర్థం చేసుకోవాలి. గత పాలకుల వేధింపుల కారణంగా అమర్

>>2



బెంగళూరు సమీపంలో బోల్తా పడిన లారీ

# ప్రాణాలు తీసిన జాలీ రైడ్

## కారు ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం

## మృతుల్లో ఆరుగురు మైనర్ విద్యార్థులే

## బెంగళూరు సమీపంలో దుర్ఘటన

## 150కి.మీ అతివేగంతో నడిపిన కారు

**హిందూపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** జాలీ రైడింగ్ కు వెళ్లి న మైనర్ విద్యార్థులు భీకరమైన రోడ్డు ప్రమాదానికి గురై దుర్మరణం చెందిన పెను విషాదం శుక్రవారం తెల్లవారుజామున బెంగళూరు రూరల్ జిల్లా పరిధిలో జాతీయ రహదారి పై చోటుచేసుకుంది. హృదయ విదారకరమైన ఈ దుర్ఘటనకు సంబంధించి వివరాలు ఇలాఉన్నాయి. బెంగళూరు నగరం కొత్తూరు చెందిన

>>2

# కంటైనరే కాలయముడు!

## బైక్‌ను తప్పించబోయి, కారుపై బోల్తా పడిన కంటైనర్

## కారు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి

**చిత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి ఇరువారం చెక్‌పోస్టు వద్ద శుక్రవారం తెల్లవారుజాము ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు నుండి తన స్వగ్రామం గుడిపాల మండలం 189 రామాపురం గ్రామంకు కారులో వెళ్తున్న అనుదీపక్(18)ను కంటైనర్ రూపంలో కాలయముడు పరలోకానికి తీసుకెళ్ళిపోయాడు. ఉదయం నిర్మానుష్యంగా వున్న ప్రదేశంలో ఒక్కసారిగా వెళ్తున్న కారుపై కంటైనర్ బోల్తా పడటంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. భారీ బరువు వున్న కంటైనర్ మొత్తం కారుపై పడటంతో కారును డ్రైవ్ చేస్తున్న అనుదీపక్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. వివరాలిలా వున్నాయి. గుడిపాల మండలం 189 రామాపురం గ్రామంకు చెందిన అనుదీపక్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్

>>2

# నీట్ ద్వారా నర్సింగ్ ప్రవేశాలు

## ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ.జనవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:**విద్యా రంగానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలను నీట్‌యూజీ పరీక్ష ఆధారంగా నిర్వహించాని నిర్ణయించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు.20266 27 విద్యా సంవత్సరానికి గాను నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్ పరీక్షను విద్యార్థులు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఉన్నతాధికారులతో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సింగ్ ప్రవేశాలకు ఉత్తమ విధానంపై చర్చించారు. అనంతరం నీట్ పై కీలక నిర్ణయం తీసుకున్నారు.



వార్త

విజయానికి రెండు ప్రధాన సూత్రాలున్నాయి. ఆచరణకు ముందు ఆలోచించాలి. ఆ తరువాత ఆలోచనలు ఆత్మవిశ్వాసంతో ఆచరణలో పెట్టాలి.

-రవీంద్రనాథ్ ఠాగూర్

# 'కంగాళీ' ఒప్పందమేనా?

రెండువేల నలభైఏడు నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలని ఆశిస్తున్న భారత్ తన వాణిజ్య విస్తరణకు ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. రష్యా నుండి ముడి చమురు కొంటూ భారత్ ఉక్రెయిన్ రష్యాల యుద్ధానికి ఆర్థిక సంపత్తిని సమకూరుస్తోందన్నది అమెరికా వ్యాఖ్య. అందుకే రష్యా చమురు కొనుగోలుకు స్వస్తి చెప్పాలని శ్వేతసౌధాధానేత ట్రంప్ హుకుం జారీ చేశారు. యూరోపియన్ యూనియన్‌తో పాటు మరికొన్ని దేశాలతో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు చేసుకుని భారత్ వాణిజ్య విపణిని విస్తరించింది. యుఎఇ, న్యూజిలాండ్, ఒమన్, బ్రిటన్ వంటిదేశాలతో ఈ ఒప్పందాలు ఉభయ తారకంగా ఉంటాయని విశ్వసిస్తోంది. ఎఫ్.టి.ఎ లన్నిటిలోనూ అమెరికాతో చేసుకున్న ఒప్పందాల్లో ఎన్నో మెలికలున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఎన్నో సందేహాలకు జవాబు దొరకడం లేదు. ముందుగా ఏక పక్షంగా వాణిజ్య ఒప్పంద విశేషాలను ట్రంప్ ఎంతో దూకుడుగా ప్రకటించారు. ఆ వెనువెంటనే భారత్ ఆ ప్రతిపాదనలపై సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. జాతి జనులలో చులకన కాకుండా భారత్ ఆ మేరకు ఎన్నో వివరణలిచ్చుకుంది. ప్రధానంగా వ్యవసాయోత్పత్తులకు సంబంధించి పోటీపడే పరిస్థితి వస్తే భారతీయ రైతాంగం కుదేలయిపోతుంది. దీని విషయంలో భారత ప్రధాని నరేంద్రమోడీ చెప్పిన దానికి, ఆ తర్వాత అమెరికాతో ఒప్పంద విషయాలు బయటపడ్డాక ఎన్నో వ్యత్యాసాలున్నాయని అవన్నీ భారతీయ రైతు ప్రయోజనాలకు దెబ్బేనని తేలింది. 'ఒప్పందాలు వేరు, పర్యవసానాలు వేరు' అనే ట్రంప్ ధోరణిని నిలువరించే వారు లేరు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఎర్రజొన్నలు, సోయాబీన్ నూనె, డ్రైఫ్రూట్స్‌ను భారతీయ మార్కెట్‌కు అనుమతిస్తే ఇక్కడి రైతు ఉత్పత్తులను కొనేవారెవరూ లేరు. దాని వలన ఫౌల్ట్రీ, డైరీ రంగాలు నష్టపోతాయి. ఒకప్పుడు 5 శాతమే ఉన్న సుంకాలు పెరిగి పెరిగి తిరిగి ట్రంప్ దయాదాక్షిణ్యాలతో తగ్గి 18కి చేరాయి. ఇదంతా ఈ మధ్యకాలంలో వచ్చిన పరిణామాలు. ఎలా విశ్లేషించినా ఇవి రైతు ప్రయోజనాలకు భంగం కలిగించేవే. భారత్ నుంచి ఈ ఒప్పంద అంశాలపై తీవ్ర వ్యతిరేకతలు వ్యక్తమైన సందర్భంలో మళ్లీ ఉభయ దేశాలు 'ఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేయడం ప్రత్యేకించి చర్చించాల్సిన అంశం. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి కట్టు బడి ఉన్నామంటూనే భారత్ నేతలు అదే సమయంలో భారతీయ రైతుల ప్రయోజనాలకు ఏ మాత్రం భంగం కలిగించని రీతిలో తమ ముసాయిదా ఒప్పందం తయారైందని భారత్ నమ్మబలుకుతోంది. అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులు భారత్‌ను ముంచెత్తితే భారత్ పరిస్థితి ఏంటని విపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో కేంద్రంపై విరుచుకపడ్డారు. వ్యవసాయం, ఇంధన రంగాలను అమెరికాకు అప్పగించారంటూ దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రాహుల్ అన్నమాటల్ని అధికార పక్షం ఎంత తిప్పికొట్టినా భారతీయ రైతాంగంలో ఉన్న అనుమానాలు తొలగిపోలేదు. అమెరికా వస్తూత్పత్తులపై భారత్ టారిఫ్‌లు సున్నా స్థాయికి చేరడం ఖజానాకు నష్టమే. మార్కెట్‌లో పోటీలో భారతతట్టుకోలేని పరిస్థితి ఉంటుంది. ఇప్పటికీ భారత్ కొన్ని ప్రాధాన్య రంగాల్లో స్వయం సమృద్ధి సాధించలేదు. అమెరికా దిగుమతులు 46 బిలియన్ డాలర్ల నుంచి 146బిలియన్ డాలర్లకు పెరుగుతున్నాయంటే అది ఎంతో ఆందోళనకరమైన విషయం. పైగా ట్రంప్ బెదిరింపులకు ఏమాత్రం లొంగకపోయినా సుంకాల బాదుడు ఉంటుంది. ఇతర దేశాలతో సౌహార్ద్ర సంబంధాల విషయాల్లో ఏ మాత్రం మొహమాటం కానీ, అవగాహన కాని దేశాధినేత ఎవరైనా ఉన్నారంటే అది ట్రంపే. అమెరికా ముందుగా వదిలిన 'ఫ్యాక్ట్‌షీట్'ను మళ్లీ మార్పు చేసి 'సవరణ ఫ్యాక్ట్‌షీట్'ను విడుదల చేయడం నేపథ్యమేమిటో ఎవరికీ అర్థంకాదు. సవరించి జాబితాలో 'కొన్ని తృణధాన్యాలు' అనేపదాన్ని తొలగించింది. అమెరికా ఎగుమతులకు భారత్ 'కట్టుబడి' ఉందన్న పదాన్ని 'కొనాలని భావిస్తోంది' అని మార్చారు. కేవలం భారత్‌లో పెరుగుతున్న వ్యతిరేకతలను చల్లబరచడానికే ఈ మార్పులుగా స్పష్టమవుతోంది. మరికొద్ది కాలం తర్వాత ట్రంప్ భారత్‌కు మరిన్ని షరతులు పెట్టబోదన్న గ్యారంటీ ఏమీ లేదు. అమెరికా నుంచి తృణధాన్యాలను దిగుమతి చేసుకుంటే భారతీయ రైతాంగం ఎంతగానో నష్టపోతుంది. ఒకపక్క ప్రభుత్వం తృణధాన్యాలు మంచి ఆహారమని, వాటి సాగుకు ప్రోత్సహిస్తోంది. అదే సమయంలో తృణధాన్యాలు భారత్‌కు వచ్చిపడితే భారత్ రైతుకు అధోగతే. భారత్‌తో వాణిజ్య ఒప్పందమంతా తప్పుల తడక అని ఫ్యాక్ట్‌షీట్‌లు చెబుతున్నాయి. ఈ ఒప్పంద విషయాల్లో భారతీయులు ఆందోళన పడే పలు అంశాలకు తాజా ఫ్యాక్ట్‌షీట్‌లో సమాధానం లభించినట్లే. భారతీయుల్లో తమ దేశ నేతల్ని చులకన చేసేందుకు ఇలాంటి కంగాళీ ఒప్పందాలను అమెరికా ఆఘమేఘాల మీద ప్రకటించేసింది. మద్యం తయారీకి అవసరమైన ఎర్రజొన్నలు, డ్రైఫ్రూట్, తాజా పండ్లు, ఫలరసాలు, సోయానూనె, వైన్ తదితరాలపై భారత్ 'జీరో' సుంకాల తో కొనుగోలు చేస్తుందని చెప్పేశారు. ఆనక భారత్‌లో అలజడి బయలుదేరడంతో భారత్ నేతలు అమెరికాతో మాట్లాడి తాజాఫ్యాక్ట్ షిట్‌ను విడుదల చేయించినట్లు అర్థం చేసుకోవాలి. భారత్ లక్ష్యాలకు భిన్నంగా అమెరికా ప్రకటనలు సామాన్య ప్రజానీకానికి సైతం గందరగోళ పరిస్థితిలోకి నెట్టివేసింది. దీన్నుంచి గట్టెక్కడానికి కొంత కాలం పట్టేట్టుంది.

> పేరు, ప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి. కానీ తలకెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

> నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.



ఆల్బర్ట్ కామూ

# ప్రజావాక్కు



### ఇంటి పన్నుపై చర్చ జరగాలి

ముఖ్యమంత్రిగారు నిన్న ఎమ్మెల్యేలు అందరిని ఉదయం తొమ్మిదికిఅసెంబ్లీ సమావేశాలకు రావాలని, సమస్యలను సిరియస్‌గా చర్చించాలని ఆదేశించటం అభినందనీయం. అయితే వారు ఏ సమస్యలమీద చర్చిస్తారో తెలియదు. ముఖ్యంగాపట్టణాలలో హౌస్‌టాక్స్ విషయం చర్చించాలి. గతప్రభుత్వం హౌస్‌టాక్స్ ప్రతిసంవత్సరం 15 శాతం పెంచుతూ బిల్‌తెచ్చింది. ప్రస్తుతప్రభుత్వం కూడా దానినే కొనసాగిస్తుంది.అనగా ప్రతిసంవత్సరం15 శాతం ఇలాపెంచుకుంటూ పోతే చివరికి సామాన్యుడికి టాక్స్ కట్టలేని స్థితివస్తుంది. హౌస్‌టాక్స్ కట్టలేక ఇల్లు అమ్ముకునే పరిస్థితి రావచ్చు. ఈ సమస్య అందరిదీ శాసనసభ్యులకు కూడా ఇదే పరిస్థితి. కనుక తక్షణమే 15 శాతం ఇంటి పన్ను కలుపుతూ పోయ్యే ఈబిల్లు రద్దుపరచే విధంగా అసెంబ్లీలో చర్చించాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ప్రహసనంగా మారుతున్న సమావేశాలు

దేశపార్లమెంట్‌రోజూరోజుకు ఒకప్రహసనంగా మారుతోంది. ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామిక దేశం అని చెప్పుకుంటున్న భారత్ లాంటి దేశంలో జరగడం విచారకరం. బడ్జెట్ సమావేశాలలోనరవనేరాసినబుక్‌చర్చనీయాంశం అయ్యింది. ఇది అత్యంత విచారకరం. ప్రజల సంక్షేమం వాణిజ్య ఒప్పందాలు రైతుల మీద ప్రభావంవీటి గురించి చర్చ జరగకుండా ఒక అధికారిరాసిన బుక్‌పైన చర్చజరగడం దానికి మీడియా కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసం. పార్టీలు పార్లమెంట్ సమావేశాలను ఒక పిక్నిక్ లాగ భావిస్తున్నాయా అన్నది ప్రశ్న.

- భారత అవినాష్, జనగామ

### అపరిచిత వ్యాధులు

వైద్య విజ్ఞాన ప్రగతి వల్ల మనిషి సగటు ఆయుర్దాయం గణనీయంగా పెరిగింది. అయితే, ఒకవిరుద్ధమైన పరిస్థితి ఏమిటంటే, ఆయుష్షు పెరుగుతున్నప్పటికీ కొత్త రకమైన అపరిచిత వ్యాధులుమానవాళిని వెంటాడుతూనే ఉన్నాయి. కేవలం జీవించిన సంవత్సరాల సంఖ్య పెరగడం వల్లనేజీవితానికి పరిపూర్ణత లభించదు. పెరిగిన ఆయుర్దాయానికి సాటిమనిషి పట్లసానుభూతి, కరుణ సోదరభావం తోడైనప్పుడే ఆ జీవితం అర్థవంతంగా మారుతుంది.

-సి. సాయిరుత్విక్, శ్రీకాకుళం

### కృత్రిమ బురద

కృత్రిమ మేధని ఉపయోగించి తయారుచేసిన వీడియో, ఫోటో లేదా కంటెంట్‌పై స్పష్టంగా లేబిల్‌ఉంచాలని సామాజిక మాధ్యమాలను ఆదేశిస్తూ కేంద్రప్రభుత్వం కొత్త నిబంధనల్ని ఈనెల నుండి అమలు పరచబోతుంది. ఆమేరకు ఐటీచట్టాన్ని సవరిస్తోంది. ఇది మంచి నిర్ణయం. కృత్రిమ మేధ అందుబాటులోకి వచ్చింది లగాయతు సామాజిక మాధ్యమాల నిండా ఏఐ జెనరేటెడ్ కంటెంట్ వెల్లువెత్తుతుంది. ఏది వాస్తవమో, ఏది నకిలీయో తెలుసుకోవడంఆలోచనాపరులకు కూడా కష్టమైపోతుంది. ప్రముఖులు మాట్లాడినట్టు చూపించే వీడియోలద్వారా మరింత నకిలీ సమాచారం చలామణి అయిపోతోంది. వివాదాస్పద, రాజకీయ పక్షపాత సందేశాలు నేతల నోటినుండి వచ్చినట్టు చూపించడం, అవి వైరల్ అవుతూ సామాజిక గందరగోళానికి దారితియ్యడంరొటీన్ వ్యవహారమైపోయింది. ఈ నేరాలకు అడ్డుకట్ట వెయ్యడంలో సమాజం వెనకబడే ఉంది.

-డా. డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సభా కాలాన్ని వృథా చేయొద్దు

పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని మాట్లాడడానికి సమయమివ్వని స్పీకరు ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెసుతో కూడిన ఇండీ బ్లాక్ వారు వంద మందికి పైగా సంతకం చేసి సంచలనం సృష్టించారు. మంచిమెజారిటి కలిగిన పాలకపక్షం వారిచేతిలో ఈ అవిశ్వాసంవీగిపోతుందని తెలుసున్న విషయమే. అయితే ఇది సభాపతి అయిన స్పీకరు గౌరవానికి ఓమాయని మచ్చగామిగిలిపోతుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత లోక్‌సభ సభాపతులుగా వ్యహరించిన మావలాంకర్, అనంతశయనం అయ్యంగారులాంటివారు సభను ఎంతో హుందాగా సంప్రదాయాన్ని పాటిస్తు నడిపారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### జాతి వివక్ష

మూడేళ్ళ క్రితం అమెరికాలో సియాటెల్‌లో పరిమితికి మించిన వేగంతో పోలీసు వాహనం నడిపి భారతీయ విద్యార్థిని కందుల జాహ్నవి మృతికి కారణమైన కేసులో ఆ పోలీసు అధికారి ఈమె సాధారణ వ్యక్తి. ఈ ప్రాణానికి విలువ లేదు అని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపాయి. జాతి వివక్షతో కూడినటువంటి ఆవ్యాఖ్యలను భారత్‌తో సహా అనేకదేశాలు ఖండించాయి. ప్రజాస్వామ్య దేశాలలోపౌరులకుస్వేచ్ఛా స్వాతంత్రాలతో పాటు వ్యక్తి గౌరవం, వారి ప్రాణాలకు ప్రాధ్యాన్యత ఉండాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రాస్తారోకోలతో జనం విలవిల!

**ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గంటల తరబడి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నారు. ఎంతసేపు స్తంభింప చేస్తే అంత గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఈ రాస్తారోకోల పట్ల ప్రజల్లో వ్యతిరేక భావం పెరిగిపోతున్నది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల న్యాయస్థానాలు, దేశ అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసాయి. ప్రభుత్వాలు కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పులేదు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దానినే ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

ఎంకిపెళ్లి సుబ్బిచావుకు వచ్చినట్లుంది. ఎందరో నాయకుల ఆత్మబలిదానంతో, నిర్విరామకృషితో సాధించి పెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నాలు లాంటి నిరసన కార్యక్రమాలు కొన్నిసార్లు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఏ నిబంధనలంటూ లేకుండా ఎవరికి వారు, ఎక్కడపడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో మామూలు ప్రజలు అల్లాడిపోతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడంతో ఆందోళన కలిగించే అంశం. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిర్వహించడంలో కొంత అర్థంఉంది. అందుకు అన్ని వర్గాలు సహకరించాల్సిన అవసరం కూడా ఉంది. ఇందులో మరో వాదనకు తావులేదు. అయితే చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడాన్ని తప్పుపట్టలేం. కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సామాన్య ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎవరికి ఏ సమస్య వచ్చినా రోడ్లమీదకు వచ్చేస్తున్నారు. రాకపోకలను స్తంభింపచేస్తున్నారు. గంటల తరబడి ఎర్రటి ఎండలో రోడ్లమీద గడపడం ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. తాజాగా శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిని అధికార పార్టీ నేతలు ఎత్తుకెళ్లారని ఆరోపణలతో ఆందోళనకు గిగిన ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలు ఖమ్మం- వరంగల్ ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలకు పైగా రాకపోకలు స్తంభింపజేశారు. సుమారు 3 కిలోమీటర్లకు పైగా ఎక్కడి వాహనాలు అక్కడ ఆగిపోయాయి. నగరాల్లోనే కాదు పట్టణాల్లోనే కాదు చివరకు పల్లెల్లో కూడా రోడ్డుకు అడ్డంగా వస్తున్నారు. ముఖ్యంగా ఆస్పత్రికి వెళ్లే రోగులు సకాలంలో చేరుకోలేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలా ఎందరో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రతిసమస్యకు సమ్మె ముఖ్యంగా రాస్తారోకోలు చేస్తే తప్ప ప్రభుత్వ దృష్టిని ఆకర్షించలేమని నమ్మకం రానురాను పెరిగిపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తెలంగాణలో ఇటీవల కాలంలో యూరియా దొరకక రైతులు రోడ్లెక్కుతున్నారు. గంటల తరబడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. అవి గ్రామీణ రోడ్లా, జాతీయ రహదారుల అనే విషయం కూడా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకొని స్థానికంగానే సమస్య పరిష్కారం వైపు అడుగులు వేస్తే ఇటువంటివి జరిగే అవకాశాలు ఉండవు. ఏదిఏమైనా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ ధర్నాలు, రాస్తారోకోలు రానురాను పెరిగిపోతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు వీటి పట్ల అసహనం పెరిగిపోతున్నది. వినడానికే కటువుగా అని పించినా ఇది వాస్తవం. సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారుల కాలంలో కొన్ని వర్గాలు దోపిడీకి గురై కట్టు బానిసలుగా బడుగు జీవులుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు ఇండియాలో రైలు మార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపారసంస్థలు నెలకొల్పడం ఆరంభమైంది. వాటితో పాటు కార్మిక వర్గం సమస్యలు మొదలయ్యాయనే చెప్పొచ్చు. 1857లో విద్యుచ్ఛక్తితోపాటు

## ఒక్క మాట

పారిశ్రామికీకరణ పెరగడంతో కార్మికవర్గం ఊపందుకుంది. కార్మికుల సమస్యలు అదేస్థాయిలో పెరిగిపోయాయి. దానికితగ్గట్టు అప్పట్లో కార్మికుల ప్రయోజనాలకు ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యాజమాన్యం చెప్పిందే వేదం. వారు ఇచ్చిందే జీతం. పదహారు నుంచి పద్దెనిమిది గంటలు పనిచేయాల్సిందే. 1858లో భారతదేశంలో బ్రిటిష్ ప్రత్యక్ష పాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో 'వర్క్‌మెన్ బీచ్ ఆఫ్ యాక్ట్' చట్టం వచ్చింది. ఆతర్వాత ఫ్యాక్టరీ కార్మి కుల కోసం 1881లో ఫ్యాక్టరీ చట్టం అమలులోకి వచ్చింది. ఇది భారతదేశంలో అవతరించిన తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించింది. కానీ ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని చర్చల అనంతరం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అప్పటికి చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలోని కార్మికలోకం సంఘటితమై నిరసన సమ్మె మొదలుపెట్టారు. సమ్మె అలా ఆరంభమైందని చెప్పొచ్చు. ఆ తర్వాత ధరలు పెరిగినా అందుకు అనుగుణంగా జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె సైరన్ మోగింది. 1920లో ట్రేడ్ యూనియన్ డిస్ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అయినా చట్టాలు నిబంధనలు కార్మికుల హక్కులను కాపాడలేకపోవడంతో 1926లో కొత్త కార్మిక చట్టాలకు రూపకల్పన చేశారు. అయితే ముందున్న ట్రేడ్ యూనియన్ యాక్ట్‌లో కొన్ని మార్పులు చేయాలని తలపెట్టడంతో 1929 ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో భగత్‌సింగ్ బాంబు విసిరి వ్యతిరేకత తెలిపారు. మొత్తంమీద స్వాతంత్ర్యం అనంతరం ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమ హక్కులు కాపాడేందుకు అనేక చట్టాలు చేశారు. నిబంధనలు విధించారు. ఇలా ఎందరో మహానుభావుల అవిరామ కృషి, త్యాగాలతో ఈ సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు లభించింది. ఆనాటి సమ్మెలకు కానీ, నిరసన కార్యక్రమాలకు కానీ, ధర్నాలకు కానీ ప్రజల మద్దతు ఉండేది. ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా, సాధ్యమైనంత వరకు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూసుకునేవారు. రానురాను పరిస్థితి మారిపోతున్నది. కొందరు ఈ హక్కులను దుర్విని యోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. పదిమంది కూడి వారి సొంత సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. పట్టుమని పదిమంది కూడా లేకుండానే చెప్పాపెట్టకుండా రోడ్డుపై కూర్చొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే సంప్రదాయం మితిమీరిపోతున్నదేమోనని అపిస్తున్నది. ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేయడానికి పోలీసులు గంటల తరబడి శ్రమపడాల్సి వస్తున్నది. ఇది గ్రామాలకు కూడా విస్తరించింది. గ్రామాల్లో వీధిలైట్లు వెలగడంలేదనో, పారి శుధ్యం సక్రమంగా నిర్వహించడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తు న్నారు. గంటల తరబడి రాస్తారోకో పేరుతో వాహనాలను స్తంభింపచేస్తున్నారు. అందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు, కష్టాలను పట్టించుకోవడం లేదు. చివరకు ఇంటి నుంచి బయలుదేరిన వారు గమ్యానికి చేరడానికి ఎంత సమయం పడుతుందో, ఏ రాస్తారోకోలో ఇరుక్కుపో తారో, తర్వాత ట్రాఫిక్ ఎంతసేపటికి క్లియర్ అవుతుందో చెప్పలేని దుర్భర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు ఎంతోముందుగా టిక్కెట్లు బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమానప్రయాణికులు, కార్యలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ప్రధానంగా పరీక్షల కాలంలో విద్యార్థులు పడుతున్న టెన్షన్ అంతాఇంతా కాదు. ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గంటల తరబడి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నారు. ఎంతసేపు స్తంభింపచేస్తే అంత గొప్పగా చెప్పుకునే పరిస్థితులు దాపురించాయి. ఈ రాస్తారోకోల పట్ల ప్రజల్లో వ్యతిరేక భావం పెరిగిపోతున్నది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల న్యాయస్థానాలు, దేశ అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసాయి. ప్రభుత్వాలు కూడా సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నాయి. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పు లేదు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దానినే ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాలి. ●

# డిజిటల్ మీడియాలో ఫేక్ వార్తలకు చెక్ పెట్టాలి

సి. హెచ్. ప్రతాప్

నేటి ఆధునిక సాంకేతిక యుగంలో సమాచార ప్రసారం మునుపెన్నడూ లేనంత వేగంగా జరుగుతోంది. స్మార్ట్ ఫోన్ ఇంటర్నెట్ విప్లవం వల్ల ప్రతి ఒక్కరూ సమాచార సృష్టికర్తలుగా మారిపోయారు. అయితే ఇదే సమయంలో 'ఫేక్ న్యూస్' లేదా నకిలీ వార్తల వ్యాప్తి సమాజానికి ఒక పెద్ద సవాలుగా పరిణమించింది. సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజానిజాలు నిర్ధారించుకోకుండానే సమాచారం క్షణాల్లో లక్షలమందికి చేరుతోంది. ఈ తప్పుడు సమాచారం కేవలం వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా దేశ భద్రతకు, సామాజిక సామరస్యానికి ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతోంది. డిజిటల్ మాధ్యమాల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల కలిగే నష్టాలు చాలా తీవ్రంగా ఉంటున్నాయి. ఫేక్ వార్తలు ప్రధానంగా రాజకీయ లబ్ధి కోసం, మతపరమైన విద్వేషాలు రగిల్చడం కోసం లేదా ఆర్థిక ప్రయోజనాల కోసం సృష్టించబడుతున్నాయి. ఆధునిక కాలంలో 'డీప్ ఫేక్' సాంకేతికత ద్వారా ఒక వ్యక్తి ముఖాన్ని లేదా గొంతును మరొకరితో మార్చి అసలైన దానికంటే మిన్నగా నకిలీ వీడియోలను సృష్టిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలైన ఎన్నికల వంటి సందర్భాల్లో ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి ఉపయోగపడుతోంది. అదేవిధంగా ఆరోగ్య రంగంలో తప్పుడు చిట్కాలు వ్యాప్తి చేయడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. ఏదైనా ఒకసంఘటన జరిగినప్పుడు దాని వెనుకఉన్న వాస్తవాలను తెలుసుకోకుండా కేవలం సంచలనం కోసమే వార్తలను ప్రసారం




చేయడం వల్ల సామాజిక అశాంతి కలుగుతోంది. తప్పుడు సమాచారంవల్ల ప్రజల్లో భయాందోళనలు పెరిగిపోతున్నాయి. ఈ డిజిటల్ మహమ్మారికి అడ్డుకట్ట వేయడంలో ప్రతి పౌరుడికి ప్రత్యేక బాధ్యత ఉంది. మన ముందుకు వచ్చే సమాచారం ఏ మూలం నుంచి వచ్చింది?ఆ వార్తా సంస్థకు ఉన్న గుర్తింపు ఏమిటి? వంటి అంశాలను పరిశీలించాలి. ఫ్యాక్ట్‌చెకింగ్ వెబ్ సైట్లు లేదా ప్రభుత్వ అధికారిక పోర్టల్స్ ద్వారా సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం ప్రాథమికసూత్రంగా మారాలి. ప్రభుత్వం కూడా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలను మరింత కఠినతరం చేస్తూ నకిలీ వార్తలను సృష్టించే వారిపై, వాటిని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా సంస్థలుకూడా తమ ఆల్గారిథమ్స్‌లో మార్పులు తీసుకువచ్చి తప్పుడు సమాచారాన్ని ముందే గుర్తించి హెచ్చరించే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సామాజిక స్పృహ డిజిటల్ అక్షరాస్యత ద్వారానే ఈ సమస్యకు శాశ్వతపరిష్కారం లభిస్తుంది. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు సోషల్ మీడియాను ఎలా బాధ్యతగా ఉపయోగించాలో నేర్పించాలి. ప్రజలు తాము చూసే ప్రతి అంశాన్ని విమర్శనాత్మక దృక్పథంతో ఆలోచించడం నేర్చుకోవాలి. అనామక మూలాల నుంచి వచ్చే సందేశాలను ఇతరులకు ఫార్వార్డ్ చేయకుండా ఉండటమే మనం చేసే అతిపెద్ద సహాయం. సమాజంలో శాంతియుత వాతావరణం ఉండాలంటే సమాచార విశ్వసనీయత ఎంతోముఖ్యం. సాంకేతికతను మానవ వికాసానికి, సమాజ శ్రేయస్సుకు వినియోగించుకున్నప్పుడే డిజిటల్ యుగం నిజమైన అర్థాన్ని సంతరించుకుంటుంది. ప్రతిఒక్కరూ ఒక బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరుడిగా వ్యవహరించినప్పుడే ఫేక్ వార్తలకు శాశ్వతంగా చెక్ పెట్టడం సాధ్యమవుతుంది. ●

# బహుభాషా సామర్థ్యాలు అవసరమే!

దాడిశెట్టి శ్యామ్ కుమార్

సమాజం నుండి ఎదురయ్యే ప్రతి విషయాన్ని భిన్న కోణాల్లో ఆలోచిస్తూ విభిన్నమైన ధోరణిలో భావవ్యక్తీకరణను ప్రతిబింబించేలా మాతృ భాషా అనేది స్వీయ భావనలకు స్వతంత్ర ఆలోచనలకు అనుగుణంగా సృజనాత్మకమైన భావప్రసారాలకు సరళీకృతంగా ఉంటుందనేది భిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ, దేశంలో స్వదేశీ భాషల కన్నా విదేశీ భాషలు చాలా కాలంనుండి ప్రభుత్వ ప్రైవేటు విద్యా ఉపాధి వ్యవస్థల్లో ఎంతో కొంత ప్రాధాన్యతను కలిగి ఉంటున్నాయి. ప్రధానంగా తల్లిదండ్రుల నుండి వచ్చే భాషని మొదటి మాతృభాషగా భావవ్యక్తీకరణకు అనువైనదిగా భావిస్తారు. బాల్యదశ నుండి విద్యార్థి దశకు వచ్చేటప్పుడు సమాజంలో మాతృభాషతోపాటు సమాజంలో చుట్టూ ఉన్న పరిసరాల్లోని వివిధ ప్రాంతంలో వ్యక్తులు మాట్లాడే భాషలు ప్రభావితం చేస్తుంటాయి. ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో ఎక్కువ ఆధిపత్య ధోరణిని ప్రదర్శించే భాషలో మాతృభాష చాలావరకు విషయాన్ని నేర్చుకోవడానికి అర్థం చేసుకోవడానికి అనుకూలంగా విద్యార్థులు ప్రతిస్పందిస్తుంటారు. అంతేకాకుండా భారతదేశంలోని అనేక జాతీయ విద్యా కమిషన్‌లోని నిష్ణాతులైన ప్రముఖులు కొందరు మొదట ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని సూచించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా విభిన్న జాతుల మధ్య వారి సంస్కృతి సాంప్రదాయాలు, వారి మాతృభాషలోనే ఉండడం సహజంగా గోచరిస్తుంది. కొన్ని భాషలకు లిపి లేకపోయినా భాషాపరమైన జీవన విధానాలు స్వదేశంతోపాటు విదేశాల్లో కూడా కనపడుతుంటాయి. ఇప్పటికీ మాతృభాష ఆధారంగా విభిన్నమానవ జాతులు సమూహాలుగా ఏర్పడి జీవన విధానాలను కొనసాగిస్తూ ఉండడం ఆధునిక ప్రపంచంలో కూడా ఎక్కువగానే ఉంటున్నాయి. సమాజం పట్ల ఆలోచనాత్మక ధోరణి కలిగి అర్థం చేసుకునే స్వభావం తద్వారా భావాన్ని నిర్మొహమాటంగ చెప్పేవిధంగా మాతృభాష దోహదం చేస్తున్నప్పటికీ, ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆలోచనా విధానాలు పరస్పరం పంచుకోవడానికి వేరే ఇతర భాషల పట్ల కూడా ఆసక్తి కనబరిచే వారు లేకపోలేదు. ఎక్కువగా భారత దేశంలో స్వదేశీ మాతృభాషకు తగినంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ , విద్యా రంగంలో గతంతో పోలిస్తే ఆంగ్ల విద్యా విధానంలోనేచదివే విద్యార్థుల సంఖ్య అధికమవుతుంది. దీనికి ప్రధానంగా సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటులో వస్తున్న నేపథ్యంలో ఇతరభాషల ప్రాధాన్యత తెలుసుకోవడం, స్వదేశీ భాషతో పాటు ఇతర విదేశీ భాషల్లో కూడా తమ సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను అనుసంధాన




పరిచి ఇతరులు కూడా అర్థం చేసుకునేవిధంగా ఇతర భాషలను నేర్చుకోవడం వల్ల మానవీయ సంబంధాలు కూడా పురోగతి చెందుతున్నాయి. అయినప్పటికీ చాలావరకు మాతృభాష మాట్లాడే వారిసంఖ్య అధికంగానే ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. దేశంలో ఆయా రాష్ట్రాల్లో ఉండే మాతృభాషా ఆధారంగా బోధన మాధ్యమాలు సర్వ సాధారణంగా ఉంటాయి. అయితే గత రెండు దశాబ్దాల నుండి ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యత క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొంత మినహా ప్రైవేట్ పాఠశాలలో దాదాపు బోధన ఇంగ్లీష్ మాధ్యమాల్లోనే ఉంటుండడం విశేషం. అయితే రాష్ట్రాల్లో ప్రైవేట్ పాఠశాలల సంఖ్యగణనీయంగా పెరగడం ఎక్కువ మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం వైపు మొగ్గుచూపుతున్న సహజంగా ఏదైనా అంశంలో మాతృభాషలో భావవ్యక్తీకరణను అనర్గళంగా చెప్పగలిగేంత విదేశీ భాషల్లో చెప్పడం కొన్ని సందర్భాల్లో అంతగా కుదరకపోవచ్చు. భాషద్వారా భావవ్యక్తీకరణ అనేది ఇతరుల భావాలను అనుభవాలను పంచుకునే విధంగా సమస్యలను ఆలోచించిపరిష్కరించుకునే రీతిలో భాషా పదజాలం భాష భావం విభిన్న సంస్కృతులు కలిగినటువంటి దేశంలో విభిన్న జాతుల మధ్య సమైక్యత సమగ్రత సహకారం పెంపొందించడానికి అవకాశం ఉంటుంది. అయితే భారతదేశంలో హిందీ రాష్ట్ర భాషగా ఉంటున్నప్పటికీ, ఆయా రాష్ట్రాల్లోని మాతృభాషతో పాటు ఇంగ్లీష్, హిందీ కూడా ఒక భాషగా తప్పనిసరిగా నేర్చుకోగలిగితే దేశంతోపాటు ప్రపంచ స్థాయిలో మాతృభాష పదజాలంతో పాటు విదేశీ భాషల్ని కూడా సమాంతరంగా ఉపయోగించగలిగితే బహుభాషా నైపుణ్యం మంచి భావప్రసార వ్యాప్తికి మరింత దోహదం చేస్తుందేమో. ఇప్పటి కూడా అంతర్జాతీయ వేదికల్లో దేశ ప్రధానులు విదేశీ వ్యవహారాల్లో వివిధ దేశాల మధ్య సంబంధాల అంగీకార విషయాల్లో అధికారిక కార్యక్రమాల్లో కూడా ఎక్కువగా ఆయా దేశాల నాయకత్వం వారి మాతృ వ్యవహారిక భాషలోనే మాట్లాడడం జరుగుతూ వస్తున్నది అంటే మాతృభాషలో భావవ్యక్తీకరణను అనర్గళంగా చెప్పగలిగేంత ప్రాముఖ్యత ఉండడమే ప్రధాన కారణం అనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ భాషా దినోత్సవాలు తరుచూ అధికారికంగా జరుపుకుంటున్న మాతృభాషాతో పాటు ఇతర భాషలు అనుసంధానంగా ఇతర భాషలపై ఎంతో కొంత పరిజ్ఞానం పెంపొందించుకుంటే, భారతదేశంలోని అనేక వేలసంవత్సరాల నాటి నాగరికత, సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు పరిజ్ఞానం , వైజ్ఞానిక తత్వవేత్తలు గురించి తదితర అనేక విషయాల్లో ఉన్న ఔన్నత్యాన్ని ప్రపంచంలోని విభిన్న జాతుల వారికి వివరించడానికి విభిన్న భాషా పరిజ్ఞానం కొంతైనా ఉపయుక్తంగా ఉంటుందనేది వాస్తవమైనప్పటికీ మాతృ భాషాతో పాటు ఇతర భాషల మీద పట్టుఉన్నవారికి అన్ని రంగాల్లో విస్తృతమైన ఉపాధి అవకాశాలు ప్రపంచవ్యాప్తంగా గోచరిస్తున్నాయి. అంతేకాకుండా భారతదేశంలోని ప్రాంతీయ భాషలపై పట్టు సాధిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భాషల పట్ల ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తూ స్వదేశంలో రాష్ట్రాల్లో ఉన్న మాతృభాషకు మరింతగా ఆదరణ ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ●

# గుంటూరు వార్త

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ జరగాలి

### -జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

**గుంటూరు ఫిబ్రవరి 13 ప్రభాత వార్త ప్రతినిధి :** వినియోగదారుల హక్కుల పరిరక్షణ జరగాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సమావేశంలో జేసీ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు జిల్లా వినియోగదారుల రక్షణ మండలి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు సూచించిన అంశాల పట్ల సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నగరంలో నీళ్ల ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో పరీక్షలు, స్కానింగ్ లకు నిర్దేశిత ధరల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆహార తనిఖీ విభాగం హోటళ్ళ పై నిఘా పెంచి కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. గ్యాస్ డెలివరీ చార్జీలు అధికంగా వసూలు చేస్తున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలల వద్ద హానికరమైన ఆహార పదార్థాలను కట్టడి చేయాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ తయారీ కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు.

## ఏఎన్‌యు 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలో ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంఎస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సుల 3వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. కంప్యూటర్ సైన్స్‌లో 57కు 52మంది, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో 16కి 16మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. రీవాల్యుయేషన్ కోరుకునేవారు ఈనెల 23వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సిఇ సూచించారు.

## అమరావతిలో హజ్ హౌస్ నిర్మించండి

### సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు ఈస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** రాజధాని అమరావతి ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణంతోపాటు ఇస్లామిక్ అకడమిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ విన్నవించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే నసీర్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ మరింత ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. అనంతరం రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వీటి పట్ల ముస్లిం మైనారిటీలు సంతోషంగా ఉన్నారని వివరించారు. అమరావతి రాజధాని ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తూ నిధులు విడుదల చేస్తే ముస్లిం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. గన్నవరం నుంచి హజ్ యాత్రికులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సౌదీలో పరిస్థితులపై హజ్ యాత్రికులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని విన్నవించారు. తన వినతి మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు.

## ముస్తాబైన అమరేశ్వర క్షేత్రం



**అమరావతి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** మహాశివరాత్రిని పురస్కరించుకుని పంచరామ క్షేత్రాల్లో ప్రథమ క్షేత్రమైన శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వరస్వామి ఆలయం విద్యుత్ దీపాల కాంతులతో సుందరంగా ముస్తాబైంది. ఉత్తర కాశీగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రం కృష్ణా నది ఒడ్డున ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. శివరాత్రి వేళ స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే వేలాది మంది భక్తుల కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి
-అవాంఛనీయ సంఘటనలకు తావు ఉండకూడదు
-జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి(క్వారీ)లో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వరస్వామి వారి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా శుక్రవారం సందర్శించి పరిశీలించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేసిన ఏర్పాట్లను ఆమె అడిగి తెలుసుకొన్నారు. ఆలయంలో సాధారణ భక్తుల క్యూలైన్లు, శీఘ్ర దర్శనం, విఐపి క్యూలైన్లు, వాహనాల పార్కింగ్, ప్రసాదాల





తయారీ, పంపిణీ, వైద్య శిబిరాలు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని దేవాదాయశాఖాధికారులను ఆదేశించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, వారందరికీ పకడ్బందీగా ఏర్పాటుల చేయాలన్నారు. పోలీసు శాఖ సూచనలమేరకు భక్తుల రద్దీకి తగ్గట్లుగా బారికేడ్లు, క్యూలైన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో నీడ వచ్చే విధంగాచూడాలన్నారు. సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. ప్రసాదాలను పరీక్షించిన తరువాతనే భక్తులకు పంపిణీ చేయాలన ఆనరు. సూచిక బోర్డులతో పాటు నిరంతరం భక్తులకు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను,సీసీ టీవీ కెమెరాల మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. విద్యుత్, అగ్నిమాపకశాఖ మార్గదర్శకాల ప్రకారం అన్నీ భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు చేసి సర్టిఫై చేయాలన్నారు. నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు సిబ్బందిని నియమించుకోవాలన్నారు.భక్తుల రద్దీకి తగ్గట్లుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి తొక్కిసలాటలు, తోపులాటలు, భక్తులను భయభ్రాంతులు చేసే సంఘటనలు జరగకుడా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు ఎస్పీ జి.వి.రమణమూర్తి, డిఎస్పీ బి.జనార్ధనరావు, జిల్లా పంచాయితీ అధికారి బివి నాగసాయికుమార్, తహశీల్దార్ కళ్ళం శ్రీనివాసశర్మ, కార్యనిర్వహణాధికారి నరసింహారావు, స్థానిక నాయకులు మైలా వెంకటరామరాజు తదితరులున్నారు.

## ప్రతి రైతు 11అంకెల ఐడీ పొందాలి

### -జిల్లా కలెక్టర్ అన్సారియా

చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: ప్రతి రైతు 11అంకెల ఫార్మర్ ఐడీ తప్పనిసరిగా పొందాలని జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా కోరారు. మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. స్వయంగా జిల్లా కలెక్టర్ మొబైల్‌లో రైతులకు సంబంధించిన వివరాలను నమోదు చేసి, సంబంధిత రైతు యొక్క ఫోటోను తీసి యాప్‌లో అప్‌లోడు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తాము వేసిన పంటలను ఈ పంట నమోదు చేయించాలన్నారు. ఈ నెల 20వ తేదీ లోపు పంట నమోదు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కి లింక్ అయిన ఉన్న మొబైల్‌ను తీసుకొని రైతు సేవా కేంద్రానికి వెళ్ళి 11అంకెల ఫార్మర్ ఐడీని పొందాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ కళ్ళెం శ్రీనివాసశర్మ, వ్యవసాయాధికారి పి.ప్రియదర్శని తదితరులున్నారు.



## విద్యార్థులను ఉత్సాహ పరిచిన జిల్లా కలెక్టర్

### విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్నం భోజనం కలిసి చేసిన కలెక్టర్

**చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల కేంద్రంలోని సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎ.తమీం అన్సారియా శుక్రవారం ఆకస్మికంగా చేశారు. నేరుగా పదవ తరగతి గదిలోకి ప్రవేశించారు. మార్చి 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు సన్నద్దతను గురించి విద్యార్థులను అడిగారు. అంతా సిద్దంగా ఉన్నామని





ఉత్సాహంగా సమాధానం చెప్పారు. పరీక్షలు అంటే ఎవరికీ భయం లేదా..? అని అడిగారు. భయం లేదు....పరీక్షలు రాసేందుకు సిద్దంగా ఉన్నామని మరోసారి స్పందిస్తూ చెప్పారు. భవిష్యత్తు లక్ష్యాలు నిర్ధేశించుకున్నారా..? ఎవరు ఏమి కావాలని అనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కొంత మంది ఐఏఎస్, కొంత మంది డాక్టర్లు, టీచర్లు అంటూ సమాధానం ఇచ్చారు. జీవితానికి మొదటి సోపానం పదవ తరగతి అని జిల్లా కలెక్టర్ అన్నారు. అందరూ బాగా చదువుతున్నారు. అందరూ ఉత్తీర్ణత సాధిస్తారు. రాష్ట్రంలో మనమే టాప్ ర్యాంక్‌లో నిలవాలి అంటూ ప్రేరేపించారు. పరీక్షలను ప్రశాంతంగా రాయాలని, ఎట్టి ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు బహుమతిగా ఇవ్వండి అంటూ పిలుపునిచ్చారు. అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలను తనికీ చేసి పరీక్షలకు సంసిద్ధత, ఏర్పాట్లు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పంపిణీ చేస్తున్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భుజించారు. నాణ్యత, రుచిని కలెక్టర్ పరిశీలించారు. రోజువారి నాణ్యత, రుచి, శుభ్రతను విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. అందరూ మధ్యాహ్న భోజనం తింటున్నారా..? లేదా అని అడిగారు. అందరూ తింటున్నారని, భోజనం సంతృప్తికరంగా ఉందని విద్యార్థులు తెలిపారు.

## తిరునాళ్ళ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** వడ్లమూడి క్వారీ తిరునాళ్ల సందర్భంగా పోలీసులు చేసిన బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.శుక్రవారం చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్లమూడి గ్రామ క్వారీ వద్ద ఉన్న శ్రీ బాల కోటేశ్వర



స్వామి ఆలయాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందర్శించారు.ఈ నెల 15వ తేదీన జరగనున్న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న క్వారీ తిరునాళ్ల సందర్భంగా చేపట్టిన భద్రతా, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ సమీక్షించారు.గుడి పరిసర ప్రాంతాలు, ప్రభలు ఏర్పాటు చేసే ప్రదేశాలు, దుకాణాల సముదాయాలు, పొంగళ్ల/నైవేద్యాల సమర్పణ స్థలాలు తదితర ప్రాంతాలను సందర్శించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ప్రణాళికలు రూపొందించాలని ఎస్పీ అధికారులకు సూచించారు.గుడి వద్ద గానీ, ప్రభల ప్రదేశాల్లో గానీ, దుకాణాల సముదాయాల వద్ద గానీ ఎక్కడా శాంతి భద్రతా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని,గుడి ప్రాంగణంలో భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించాలి.ఆలయ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా నిర్వహించాలి.భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలి.అదేవిధంగా, గుంటూరు-తెనాలి ప్రధాన రహదారికి ఆనుకుని ఆలయం ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ముందస్తుగా ట్రాఫిక్ డైవర్షన్ సూచికలు ఏర్పాటు చేసి, వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గత సంవత్సరాల్లో తలెత్తిన ట్రాఫిక్,భద్రతా సమస్యలను విశ్లేషించి, ఈ సంవత్సరం అవి పునరావృతం కాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆలయ సమీపంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ (మైక్ సిస్టమ్) ద్వారా భక్తులకు ట్రాఫిక్ మార్గాలు, జాగ్రత్తలు, సూచనలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు.ప్రభల నిర్వాహకులు తమ ప్రభలను నిర్ణీత ప్రదేశాల్లోనే నిలుపుకోవాలని, ప్రతి ప్రభ వద్ద డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా గుంటూరు జిల్లా పోలీస్ శాఖ సమగ్ర భద్రతా చర్యలు చేపడుతున్నదని ఎస్పీ తెలిపారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న 2054 మంది న్యాయవాదులు

**గుంటూరు, లీగల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గుంటూరు నుండి 2054 ఓట్లు పోలయ్యాయి. బార్ కౌన్సిల్ ఓటర్ల జాబితాలో 2,378 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 324 మంది గైర్హాజరయ్యారు. ఉదయం





10:30 గంటల నుండి ప్రారంభమైన ఎన్నికలతో జిల్లా కోర్టు ఆవరణ కిక్కిరిసిపోయింది. భారీగా ఏర్పాట్లు చేసినప్పటికీ సాయంత్రం ఐదు గంటల గడువు ముగిసేటప్పటికి మరికొంతమంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు సమయం తీసుకోవాల్సి వచ్చింది. ఐదు గంటల లోపు లోపలికి వచ్చిన వారిని ఓటు వేసేందుకు బార్ అధ్యక్షుడు యంగలశెట్టి శివ సూర్యనారాయణ అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా 143 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా, గుంటూరు నుండి 12 మంది న్యాయవాదులు పోటీలో ఉండటం విశేషం. ఈసారి ఎన్నికల్లో మహిళలకు కూడా 30 శాతం రిజర్వేషన్ లభించింది. 18 జనరల్, 5 మహిళ కౌన్సిల్ సభ్యులను రాష్ట్రవ్యాప్తంగా ఎన్నుకోవచ్చు. వచ్చిన ప్రయారిటీ ఓట్ల ప్రకారం మహిళలు కూడా జనరల్ కేటగిరిలో సభ్యులుగా ఎన్నిక కావచ్చు. గుంటూరు నుండి సిట్టింగ్ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్న సీనియర్ న్యాయవాదులు సోమసాని బ్రహ్మానందరెడ్డి, వట్టిజొన్నల బ్రహ్మారెడ్డితో పాటు, మహిళ న్యాయవాదులు సోమసాని ఝాన్సీ లక్ష్మి, మల్లెల నర్మద, యువ న్యాయవాదులు కవిపురపు పట్టాభిరాముడు, క్రి అబ్రహం లింకన్, రాయపూడి మాణిక్యరావు, చిలుకూరి నరేంద్రబాబు, గరికపాటి రాంబాబు, గొర్రెముచ్చు శాంతకుమార్, కొండవీటి శ్రీనివాసరావు, కెవికె.సురేష్ హోరాహోరీగా తలపడ్డారు. అనేక రకాలుగా ప్రచారం ఉధృతంగా సాగింది. న్యాయవాదులు కూడా అయిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వణుకూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోటీ చేస్తున్న న్యాయవాద అభ్యర్థికి మద్దతుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు కోర్టులో పర్యటించారు.

### గుంటూరులో నక్షా సర్వే శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని

## వేగవంతంగా చర్యలు తీసుకోవాలి

### నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో నక్షా సర్వే పై ఏర్పాటు చేసిన శిక్షణను సద్వినియోగం చేసుకొని వేగవంతంగా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ సూచించారు. గుంటూరు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం మందిరంలో



శుక్రవారం అడ్మిన్, రెవిన్యూ, ప్లానింగ్ కార్యదర్శులకు న్యూ అసెస్మెంట్ అండ్ నాలెడ్జి బెస్ట్ సర్వే ఫర్ హోలీ స్టిక్ అడ్వాన్స్మెంట్ ( నక్షా ) పై నోడల్ అధికారి, డిసిపి సూరజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ కే మయూరి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నక్షా సర్వేలో నైపుణ్యం సాధించాలని అందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ సర్వే కి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని పక్కాగా ఎస్ఓపి మేరకు ఖచ్చితమైన వివరాలతో పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే వల్ల భవిష్యత్తులో నగరపాలక సంస్థ ఆస్తుల క్రమబద్ధీకరణ, మౌలిక వసతుల కల్పనకు దోహదపడుతుందన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా ఆస్తుల కొలతలు తీయడం, ఫోటోలను అప్లోడ్ చేయటం, ఇళ్ల యజమానుల వివరాలు నమోదు చేయడంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సర్వే సమయంలో అడ్మిన్, రెవిన్యూ కార్యదర్శులు జాయింట్ గా వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ సర్వే వల్ల వారికి కలిగే ప్రయోజనాలు వివరిస్తూ సంబంధిత యజమాని సమక్షంలోనే పూర్తి చేయాలన్నారు. చదివేకి అవసరమైన ట్యాబ్ లను ఇప్పటికే అందించడం జరిగిందని, రోవర్లు కూడా ఇస్తామని వాటిని జాగ్రత్తగా నిర్వహణ చేయాలనే ఆదేశించారు...

**నేడు, రేపు సెలవు రోజులైనప్పటికీ ఆస్తి పన్ను చెల్లించేందుకు క్యాష్ కౌంటర్లు**

గుంటూరు నగరంలో కార్పొరేషన్ పరిధిలో ఉన్న భవన నిర్మాణ యజమానులు, వ్యాపార సముదాయాల యజమానులు ఆస్తి పన్ను చెల్లించేందుకు శని, ఆదివారం సెలవు దినాలైనప్పటికీ క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ కే మయూరి అశోక్ తెలిపారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం తో పాటు, గార్డెన్స్ లోని సర్కిల్ కార్యాలయంలో కూడా ఆస్తి పన్ను కట్టించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వార్డు సచివాలయాల అడ్మిన్, కార్యదర్శులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులు ఉదయం నుంచి పన్ను వసూళ్లకు సంబంధించి తమ తమ పరిధిలోని ఏరియాలలో విధులలో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ కమిషనర్లు పన్ను వసూళ్లే అధిక ప్రాధాన్యతగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. మొండి బకాయిలు, ఎక్కువ మొత్తంలో బకాయిలు పడ్డ వారిని పన్ను చెల్లించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

## నగరంలో వార్డు సచివాలయాల వారీగా ప్రజల సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలి : కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 13 ( ప్రభాతవార్త ) :** గుంటూరు నగరంలోని వార్డు సచివాలయాల వారీగా ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా శుక్రవారం శాంతినగర్, ఏటి అగ్రహారం, చుట్టుకుంట ఇది చాలా ప్రాంతాల్లో పర్యటించి సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జరికకాలంగా డ్రైనేజీ సమస్యపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ ఫిర్యాదులు వచ్చాయని తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. వర్షం వచ్చినప్పుడు నీటి నిల్వలు ఎక్కడ ఉన్నాయి, ముంపుకు గురికాకుండా డ్రైన్ లలో పూడిక తీత పనులు చేపట్టాలని ప్రజారోగ్య విభాగం అధికారులు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా డ్రైనేజీలపై ఆక్రమణలను తొలగించాలని స్పష్టం చేశారు. ఇంటింటి నుంచి నూరు శాతం చెత్త సేకరించాలన్నారు. ఉదయం ఏడు గంటల కంటే ముందే ట్రాఫిక్ రద్దీ లేని సమయం చూసి ప్రధాన రహదారులలో స్వీపింగ్ చేపించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డి వెంకట రమణ, జిఎంసి అన్ని విభాగాలు అధి కారులు, సిబ్బంది, సచి వాలయాల కార్యదర్శిలు పాల్గొన్నారు..



**రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన పన్ను బకాయిలు వసూలు చేయాలి : అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి పన్ను బకాయిలు ఆయా కార్యాలయం చెందిన అధికారులు చెల్లించేలా కార్పొరేషన్ రెవెన్యూ విభాగం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిఎంసి అదనపు కమిషనర్ చల్ల ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ లో రెవెన్యూ విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒక లక్ష్యం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన పన్ను బకాయిలను వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

### మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 2వ రోజు

## బాలా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ భ్రమరాంబ దేవి

**గుంటూరు ఈస్ట్ క్రైమ్, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** శ్రీ బాల త్రిపురసుందరీ దేవీ అలంకారములో శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారు పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము లో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 2వ రోజు శుక్రవారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవిగా భక్తులు దర్శించుకున్నారు.ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సాయంత్రం గం.5.00 నుండి నిత్యోపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సాయంత్రం 6.00 లకు శ్రీ స్వామి వారిని ప్రత్యేకముగా పూలతో అలంకరించిన నరనంది వాహనముపై గ్రామోత్సవమును మేళతాళములతో పెదకాకాని పుర వీధులలో అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామోత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.శుక్రవారము సాంస్కతిక కార్యక్రమ ములలో భాగముగా ఓ.రమేష్‌బాబు తెనాలి వారిచే భక్తిరంజని, నటరాజ నృత్య నిలయం విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, ఉల్లంగుల బ్రహ్మం, వెనిగండ్ల వారిచే గయోపాఖ్యానం నాటకం నుండి యుద్ధం సీను, యేపసూరి వెంకట్రావు, నిడుబ్రోలు వారిచే బాలనాగమ్మ నాటకం నుండి ఫకీరు, సంగు సీను మె దలైన సాంస్కతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి.మహాశివరాత్రి పర్వదినమున తెల్లవారుజామున 3 గం. నుండి దర్శనమునకు అనుమతి దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశములు ప్రకారము మహాశివరాత్రి పర్వదినము ఆధివారం తెల్లవారుజామున 230 గంటలకు అర్చక స్వాములచే శ్రీ మూలవిరాట్ స్వామి వారి ప్రత్యేక అభిషేకము జరిపి అనంతరం గం.3.00 నుండి భక్తులకు దర్శనమునకు అనుమతించుట జరుగునని మరియు భక్తులకు మూలవిరాట్ స్వామి వారి అభిషేకములు పూర్తిగా నిలుపుదల చేసినట్లు, శ్రీ స్వామివారి మూలవిరాట్ దర్శనము, అభిషేక మండపము నందు నిర్వహించు రూ.100/లు అభిషేకములు, రాహుకేతు పూజలు మినహా అన్నీ అర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని



మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని తెలిపినారు.బ్రహ్మోత్సవముల 3వ రోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవి అలంకారముగా దర్శనమిస్తారని, కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, ధర్మకర్తలమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

పల్నాడు జిల్లా వార్త





## ఘనంగా ఏకాదశి పర్వదినం

### -ప్రత్యేక అభిషేకాలు, మెట్ల పూజలు, పొంగళ్ళు - కిటకిట లాడిన ఆలయ ప్రాంగణం

నరసరావుపేట ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :: మండలంలోని ప్రముఖశైవక్షేత్రమైన కోటప్పకొండ లో శుక్రవారం ఘనంగా ఏకాదశి పర్వదినం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్త జనంతో కోటప్పకొండ తిరునాళ్ల మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏకాదశి నుంచి మహాశివరాత్రి వరకు మూడు రోజుల పాటు కోటప్పకొండలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం కోటప్పకొండలో భక్తుల రద్దీ నెలకొంది వేలాది మంది స్వామి వారిని దర్శించుకున్నారు..









తెల్లవారుజామున స్వామి వారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తుల రద్దీ దృష్ట్యా మూలవిరాట్ అభిషేకాలు నిలిపివేయడంతో అభిషేక మండపంలో నిర్వహించిన అభిషేకాల్లో భక్తులు పాల్గొన్నారు. మహిళలు ఆలయం వెనుక రావిచెట్టు, మహనంది. నాగేంద్రుని పుట్ట వద్ద ఖిపూజలు చేసారు. పొంగళ్ల పొంగించి స్వామి వారికి సమర్పించారు. సోపాన మార్గం నుంచి మెట్ల పూజ చేసుకుంటూ భక్తులు కొండ మీదకు చేరుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉచిత, శీఘ్ర, అభిషేక క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఆనందవల్లి అమ్మవారి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. దర్శన అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తారు. ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లపై భక్తులు కొండకు చేరుకున్నారు దీంతో కొండపై పార్కింగ్ ప్రాంతం వాహనాలతో నిండిపోయింది. నరసరావుపేట పరిసర ప్రాంతాల నుంచి బాలప్రభలతో భక్తులతో కొండకు వచ్చారు. ఘాట్రోడులోని ప్రకృతి పర్యావరణ కేంద్రం వద్ద యాత్రికులు సందడి కనిపించింది. నరసరావుపేట, చిలకలూరిపేట నుంచి ఆర్టిసి సంస్థ ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపి భక్తులను కొండకు చేరవేసింది. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## వక్ఫ్ భూములను కాపాడండి: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మస్తాన్ వలి

రొంపిచర్ల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : అంజుమన్ ఇస్లామీయ సంస్థకు చెందిన వేల కోట్ల రూపాయల ఆస్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయనిస్థానిక గుంటూరు రోడ్డులోని పెద్దమసీదు కమిటీ అధ్యక్షులు మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షేక్. మస్తాన్ వలి విమర్శించారు. శుక్రవారం జుమ్మా నవాజ్ అనంతరం మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఒక విధంగా, ఎన్నికలు అయిపోయిన తర్వాత మరొక విధంగా మాట్లాడటం తగదన్నారు. వక్ఫ్ బోర్డుకు చెందిన విలువైన భూములు అన్యకాంతం చేయాలని కూటమి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదులకు చెందిన, దర్గాలకు చెందిన ఆస్తులు, మైనార్టీ సంస్థలకు చెందిన ఆస్తులు, వక్ఫ్ బోర్డు కు చెందిన ఆస్తులు గాని అన్యాక్రాంతం చేయాలని ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తే ముస్లిం సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

## 'ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి'

నరసరావుపేట,టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ల వద్ద పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయకపోవడం, రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లలో ఆందోళన నెలకొందని తెలుపుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ, పిఆర్సి కమిటీ చైర్మన్ గా డాక్టర్ మన్మోహన్ సింగ్ ని నియమించినప్పటికీ 2024 జూన్ లో ఆయన రాజీనామా చేయడం ప్రభుత్వం పిఆర్సి కమిటీ ఏర్పాటు గురించి ఆలోచించకపోవడం ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ నిర్లిప్త వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. డిఎ నాలుగు విడతల మంజూరు చేయవలసి ఉండగా కేవలం ఒక్క విడత డిఎ మాత్రమే మంజూరు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు తమ మేనిఫెస్టోలో హామీలు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు మరుసటి రోజు నుండే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన నాలుగు డి.ఎ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి స్టేట్ టీచర్స్ యూనియన్ ఫిబ్రవరి 25న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోయ శ్రీను, యువజన సంఘం నాయకులు రోద్ద అంజిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 1200 కోట్ల రూపాయల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేస్తూ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయంపై వినుకొండలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు గారి ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గ తెలుగు యువత,టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుండి స్తూపం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి






తమ కృతజ్ఞత చాటుకున్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు విడుదల చేసిన లోకేష్ గారికి ఈ సందర్భంగా నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తెలుగు యువత,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ఈపూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రొంపిచర్ల,బొల్లాపల్లి,ఈపూరు మండలాల్లోని అనుమానిత గ్రామాలు, మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. మద్యం నిల్వలను పరిశీలించి,టి.పిలతో సరి పోల్చుకోవడం జరిగింది. దీనికి ముందుగా డెకాయ్ ఆపరేషన్‌లు చేసి సదరు మద్యం దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యం ధరలు నిర్ధారించుకోవడం జరిగింది. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి,కల్తీ మద్యం,నకిలీ మద్యం,గంజాయి తదితర మాదకద్రవ్యాలు,కల్తీ కల్లు గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలపాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. మద్యం దుకాణాల మీద పర్యవేక్షణ కోసం ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా సిబ్బంది కి విధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## హైలండ్ పాకేజీకి 'తిరుమల' విద్యార్థుల ఎంపిక



నకరికల్లు, ఫిబ్రవరి 13 ప్రభాత వార్త ::విజ్ఞాన విశ్వవిద్యాలయం జనవరి 23న నిర్వహించిన ఇంటర్వ్యూలలో జొన్నలగడ్డ గ్రామంలోని తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరచి 46 మంది విద్యార్థులు ఇన్ఫోసిస్ కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి. నారాయణ శుక్రవారం తెలిపారు. వీరిలో 6 గురు అతున్నత హై అండ్ పాకేజీ కోసం ప్రత్యేక ఇంటర్వ్యూలకు హాజరవ్వగా వారిలో 3 విజయవతంగా హైఅండ్ పాకేజీ లో ఎంపికయ్యారని అన్నారు. బి. సాయి అన్నపూర్ణ 11 లక్షల పాకేజీ తో స్పెషలిస్ట్ ప్రోగ్రామర్ ఎల్ 1 రోల్ లోను, సిఎస్ఈ శాఖ నుండి ఏవి. సుప్రజ, షేక్. హెబా డిజిటల్ స్పెషలిస్ట్ ఇంజనీర్స్ గా 7 లక్షల పాకేజీ తో ఎంపికయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా హైఅండ్ పాకేజీకి ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, టీపీవో ఎం. సాంబశివరావు అభినందనలు తెలిపారు.

# మహాశివరాత్రికి భక్తుల సౌకర్యం, భద్రతే ధ్యేయం: కలెక్టర్ కృతిక శుక్లా




నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటప్పకొండకు వచ్చే భక్తుల సౌకర్యం మరియు భద్రతే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం, దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎస్పీ బి.కృష్ణారావుతో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ, ఈ ఏడాది భక్తుల సంఖ్య గత ఏడాది కంటే 30 శాతం అధికంగా ఉంటుందని, సుమారు 1.50 లక్షలకు పైగా భక్తులు దర్శనానికి వస్తారని అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**భక్తుల సౌకర్యార్థం దర్శన వేళలు**

శివరాత్రి రోజు 15వ తేదీ తెల్లవారు జాము 1 గంట నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయి. సాధారణ భక్తుల కోసం ప్రత్యేక ఉచిత క్యూ లైన్లు ఏర్పాటు చేశాం. ఆన్‌లైన్‌లో అన్ని రకాల టికెట్లతో పాటూ ..300 వీఐపీ టికెట్లు 14వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. కొండపై కౌంటర్లలో ..100, ..200, ..500 టికెట్లు ఆఫ్‌లైన్‌లో సైతం లభిస్తాయి. దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడికి 20 గ్రాముల లడ్డూ ఉచితంగా అందజేస్తారు. లడ్డూ కొనుగోలు చేసేందుకు 10 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 618 ప్రత్యేక బస్సులు నడుపుతున్నాం. ఇందులో కొండపైకి వెళ్లేందుకు 120 బస్సులు నిరంతరం అందుబాటులో ఉంటాయి. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుంది (ఆధార్ కార్డు తప్పనిసరి). 6 లక్షల వాటర్ బాటిళ్లు, లక్షకు పైగా మజ్జిగ ప్యాకెట్లు, లక్ష బిస్కెట్లు ప్యాకెట్లు సిద్ధం చేశాం. ఎండ తీవ్రత దృష్ట్యా షేడ్ నెట్ల ఏర్పాటు జరిగింది. కొండ వద్ద 10 మెడికల్ క్యాంపులు, 170 మంది వైద్య సిబ్బంది, 8 అంబులెన్సులు అందుబాటులో ఉంటాయి. 440 మంది సిబ్బందితో నిరంతర పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నాం. 16వ తేదీ వరకూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబరు 9440900885 సంప్రదించవచ్చునని కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ కోటప్పకొండ తిరునాళ్ళుసందర్భంగా తిరునాళ్ల ప్రశాంతంగా జరగడానికి ప్రజలు ఎటువంటిఇబ్బందులు లేకుండా దర్శనంచేసుకునే విధంగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ప్రభల వద్దమరియు ఇతర ప్రదేశాలలోఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండాఉండేందుకు గాను సుమారు2,500 మంది పోలీసు అధికారులు,సిబ్బంది మరియు 9 ప్లటూన్ల ప్రత్యేక పోలీసు బలగాలతో(మొత్తం సుమారు 3,000 మందితో)పోలీసు బందోబస్తు నిర్వహించడంజరుగుతుందన్నారు.

## రూ.100 కోట్ల నిధుల విడుదలకు ఎంపీ 'లావు' వినతి

నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని చారిత్రక, సంస్కృతి వైభవానికి ప్రతీకగా, పర్యటకానికి అత్యంత వీలుగా ఉన్న కొండవీటి కోట వారసత్వ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ పథకం స్వదేశ దర్శన్ స్కీమ్ 2.0 కింద త్వరితగతిన నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేపట్టాలని ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు శుక్రవారం కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను ఆమోదించి, స్వదేశ దర్శన్ 2.0 కింద కేంద్రానికి ప్రతిపాదనను పంపిందని, ఈ ప్రాజెక్టు సుమారు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో దశలవారీగా అమలు చేయడానికి రూపుదిద్దుకుందని వివరించారు. మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ వినతి పత్రాన్ని అందించారు. కొండవీడు కోట 14వ శతాబ్దానికి చెందిన ప్రాచీన చారిత్రక స్మారక కట్టడమని, రెడ్డి రాజవంశపు మాజీ రాజధాని అని, కోట పునరుద్ధరణ, తగిన సంరక్షణ చర్యలు, సందర్శకుల సౌకర్యాలు, వివరణాత్మక కేంద్రాలు, సమగ్ర పర్యాటక మౌలిక వసతులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. మంత్రి గజేంద్ర సింగ్ షకావత్ సానుకూలంగా స్పందించారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.



## మహాశివరాత్రి పురస్కరించుకుని జ్యోతిర్లింగాల ప్రదర్శన

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: మహాశివరాత్రి పురస్కరించుకొని పట్టణంలో ఎన్ఎస్‌పి మైదానంలో బ్రహ్మకుమారిల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల నమూనాలు ప్రదర్శించారు సహస్ర లింగాలతో పాటు కలశాలతో ఊరేగించిన 108 లింగాలను భక్తులు దర్శించుకున్నారు ఆరుబయట రంగుల ముగ్గులతో వేసిన శివలింగాకారం చుట్టూ ప్రమిదలతో దీపాలు వెలిగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బ్రహ్మకుమారి సీనియర్ సభ్యురాలు భారతి మాట్లాడుతూ కాశీ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న ద్వాదశ లింగాల సందర్శనకు అందరికీ అవకాశం ఉండకపోవచ్చు అని భక్తుల కోసం వాటి నమూనాలను ఇక్కడ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రదర్శన ప్రారంభించిన శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి మాట్లాడుతూ ఈ ప్రదర్శన తిలకించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు వీకే రాధిక, ఉమా,అరుణ,శాంతి తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి విశిష్టత తెలుపుతూ మానవహారం

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: స్థానిక వెన్నపూస కాలనీ నందు గల గీతాంజలి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు శివరాత్రి పర్వదినం సందర్భంగా చేసిన మానవహారం విశేషంగా చూపరులను అల్లరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులకు ఎంతో ఇష్టమైన పండుగలలో శివరాత్రి ఒకటని చిన్నారుల ఆనందం కోసం ప్రత్యేకతను తెలియజేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రైతులు బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి: డీసీసీబీ చైర్మన్ 'మక్కెన'

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు ఉమ్మడి జిల్లాలోని 44 జీడీసీసీ బ్రాంచ్‌లలో రైతులు తీసుకున్న రుణాలు మార్చ్ 31 నాటికీ రికవరీ చేయాలని జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు బ్యాంకు సూపర్ వైజర్‌లతో స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సకాలంలో రుణాలు రికవరీ చేసి బ్యాంకు అభివృద్ధికి దోహదపడాలన్నారు. సమావేశంలో బ్యాంకు సీఈఓ ఫణి కుమార్,అధికారులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం కల్తీ మహాపాపం: తెదేపా నాయకులు

### -జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

వినుకొండ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గంలో ఐదేళ్ళు అధికార మదంతో అరాచకం చేసిన వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు,ఆ పార్టీకి చెందిన నేతలు నేడు కూటమి ప్రభుత్వంపై, చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుపై పదే పదే నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని వినుకొండ తెదేపా నేతలు హెచ్చరించారు. శుక్రవారం చీఫ్‌విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు,పత్తి పూర్ణ,పల్ల మీసాల దాసయ్య తదితరులు మాట్లాడారు. వైకాపా తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం కల్తీ చేసి కోట్లాదిమంది భక్తుల విశ్వాసాన్ని అవహేళన చేసి మహాపాపం చేసిందన్నారు. లడ్డు నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ సుప్రీంకోర్టుకు నివేదిక ఇస్తే వినుకొండలో అవగాహనా బుద్ధి లేని వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని వైకాపా నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు.వినుకొండ పట్టణ త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాడు ఎమ్మెల్యే జీవీ రూ.210 కోట్లు నిధులు తెస్తే అధికారంలోకి వచ్చిన బొల్లా శాశ్వత త్రాగునీటి పథకాన్ని అటకెక్కించారన్నారు. తిరిగి నేడు ఆ పథకానికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే విధంగా చీఫ్‌విప్ జీవి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కోట్లు విలువచేసే 22 ఎకరాల ఎన్ఎస్పి భూమిని మున్సిపాలిటీకి బదలాయించి అభివృద్ధి చేసేందుకు నాడు జీవి ఆంజనేయులు జీవో తెస్తే ఐదేళ్ల పాలనలో బ్రహ్మనాయుడు ఒక ఇటుక వేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ పాలనలో బొల్లా బ్రహ్మనాయుడు అధికారం అడ్డం పెట్టుకొని కోట్లు సంపాదించారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. బొల్లా కొనుగోలు చేసిన భూములకు విలువలు పెంచుకునేందుకు ప్రజాధనంతో రోడ్లు వేసుకొని దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. సీఎం,డిప్యూటీ సీఎంలను విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదన్నారు. టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు బొంకూరి రోశయ్య,గంధం కోటేశ్వరరావు,గోవిందు నాయక్ తదితరులు ఉన్నారు.




## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో 'థాంక్యూ లోకేష్ అన్న'

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : : రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1,200 కోట్లు విడుదల చేసినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలిసి "థాంక్యూ లోకేష్ అన్న" అనే ప్లా కార్డులను ప్రదర్శిస్తూ మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, చదివే బాధ్యత విద్యార్థులదని, వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని ఇచ్చిన మాట ప్రకారం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి మంత్రి లోకేష్ విద్యార్థుల నమ్మకాన్ని నిలబెట్టారని పేర్కొన్నారు.భావితరాల భవిష్యత్తు దృష్ట్యా వివిధ దేశాల పారిశ్రామికవేత్తలను కలుసుకుని వారి సంస్థలను రాష్ట్రంలో స్థాపించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. దీని ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని, నిరుద్యోగ నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## ఆధ్యాత్మిక సేవా స్రవంతి ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ::ఆధ్యాత్మిక సేవా స్రవంతి ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలను సభ్యులు నిర్వహించారు. నరసరావుపేట బస్టాండ్, యూనియన్ ఆఫీస్ వద్ద పులిహోర, శనగ గుగ్గిళ్ళ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి దొరెడ్ల శ్రీనివాసరావు, నరసింహారావు, అప్పారావు, పుట్టా శ్రీనివాసరావు హైమావతి లు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో దొరెడ్ల శ్రీనివాసరావు, శివకుమారి , వ్యవస్థాపకులు జల్లి శ్రీనివాసరావు అధ్యక్షులు మండవ వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి బండి కొండారెడ్డి కోశాధికారి చౌడం చంద్రరావులు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేళ్లచెరువు వీరాంజనేయులు, బత్తుల మురళి పాల్గొన్నారు.యన్నం వీరారెడ్డి కూలింగ్ వాటర్ ఉచితంగా అందజేశారు,వంకాయలపాటి రవి మునగా శ్రీనివాసరావు,బొగ్గారపు బ్రహ్మానందం, వేణు, వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ సలాం, నాగ లక్ష్మయ్య, నర్రా శివప్రసాద్, రజిని లు సహకారం అందజేశారు.



## జాతీయ రహదారికి భూములిచ్చిన రైతులకు పరిహారం జమచేయాలని కలెక్టర్ ఆదేశం

నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ::జాతీయ రహదారి 167/ఎ నిర్మాణం కోసం భూములిచ్చిన విప్పర్ల, పురుషోత్తపట్నం, మాచవరం, కావూరు గ్రామాల రైతులకు పరిహారం వెంటనే జమ చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. పరిహారం విషయంలో రైతుల ఆందోళనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 20 నాటికి నరసరావుపేట మండలం పరిధిలో గల రావిపాడు, కేశానుపల్లి రైతుల పరిహారం అంశాన్ని కొలిక్కి తీసుకురావాలన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో 167 ఏ జాతీయ రహదారి నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజన సింహా, ఎన్.హెచ్ 167/ఎ ఈ.ఈ శ్రీనివాస్, నరసరావుపేట తహశీల్దార్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## నకరికల్లులో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన డ్రైవ్: ఇద్దరు బాల కార్మికులకు విముక్తి

నకరికల్లు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ::బాల్యానికి శాపంగా మారిన బాల కార్మిక వ్యవస్థను అంతం చేయడమే లక్ష్యంగా నకరికల్లు మండల కేంద్రంలో అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. పల్నాడు జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం నకరికల్లులోని పలు వ్యాపార సముదాయాలు, మెకానిక్ షెడ్లు మరియు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఇద్దరు (2) బాల కార్మికులను అధికారులు గుర్తించి, వారిని పని నుండి విముక్తి కలిగించారు. గుర్తించిన బాలలను సురక్షితంగా తరలించి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం తదుపరి సంరక్షణ కోసం సిబ్బందికి అప్పగించారు. 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాంబశివారెడ్డి హెచ్చరించారు. లేబర్ ఆఫీసర్ సాంబశివారెడ్డి, డి సి పి యు అధికారి శ్రీనివాస్, ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ సురేష్, నీడ్స్ ఎన్జీవో కోఆర్డినేటర్ రామచంద్ర, కమ్యూనిటీ సోషల్ వర్కర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## ఏ.ఎం.రెడ్డి కళాశాలకు ఎన్బిఏ గుర్తింపు

నరసరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ::నరసరావుపేట మండలం పెట్లూరివారి పాలెం గ్రామంలోని ఏ.ఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలకు ఎన్బిఏ గుర్తింపు పొందినట్లు కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో విద్యాసంస్థలకు ఎంతో గర్వకారణమైన మరియు ప్రతిష్టాత్మకమైన నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు పొందడం ఏ.ఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలకు ఎంతో గర్వకారణం అని ఈ గుర్తింపుతో పల్నాడు జిల్లాలో ఎన్బిఏ గుర్తింపు పొందిన ఏకైక ఫార్మసీ కళాశాలగా తమ కళాశాలకు దక్కిందని అన్నారు. ఈ గుర్తింపుతో కళాశాల విద్యార్థులకు మెరుగైనటువంటి ఉద్యోగ అవకాశాలు, నాణ్యమైనటువంటి విలువలతో కూడిన విద్యను అందించడమే కాక విద్యార్థులకు పరిశోధనల పట్ల అవగాహన కల్పించడమే ధ్యేయంగా అనేక జాతీయ సంస్థల నుండి నిధులను రాబట్టేందుకు ఈ గుర్తింపు ఎంత దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి భార్గవ్, కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ ఏ. పావని, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. మల్లికార్జునరావు, డిప్లొమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. కృష్ణారెడ్డి, విభాగాధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# కన్న తల్లిని సజీవ దహనం చేసిన కూతురు..

## ఆలస్యంగా వెలుగులోకివచ్చిన వైనం : పల్నాడుజిల్లాలో సంచలనం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: సత్తెనపల్లిలో అనుమానాస్పద మృతి కేసు కాస్తా ..హత్య కేసుగా మారిన వైనమిది. కన్నతల్లిని కుమార్తె చంపిందని విచారణలో పోలీసులు



ఆశ్చర్యపోయారు. సత్తెనపల్లి 8వ వార్డులోని క్రిస్టియన్ పేటలో ఈ నెల 8న ఒంటరి మహిళ రమాదేవి ఒళ్లంతా కాలిన గాయాలతో సజీవ దహనమైంది.పోలీసులు మరణ సమాచారాన్ని కుమార్తెకు తెలియజేసినా ఆమె సరైన రీతిలో స్పందించక పోవడంతో పోలీసులు ఒకింత అనుమానించారు. సీసీ కెమేరాల ఫుటేజీతో రమాదేవి చనిపోయిన సమయంలో ఆమె కుమార్తె అక్కడే ఉందని పోలీసులు నిర్ధారించుకున్నారు. మృతురాలి కూతురు కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి అదుపులోకి తీసుకుని వెంటనే విచారించారు. కుటుంబ గొడవలతో తానే తల్లిని చంపానని ఆ కుమార్తె పోలీసులు ఎదుట ఒప్పుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.తల్లికి టీలోటాబ్లెట్లువేసి ఆమె మత్తులోకి వెళ్లిన తర్వాత చీరలు ఒంటి పైవేసి పెట్రోలుతో నిప్పంటించిందని తెలిసింది. తల్లిని చంపేంత పగ కుమార్తెకు ఎందుకు వచ్చింది? వారి మధ్య అంతకు ముందు ఏం జరిగింది? అనే విషయాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

# సత్తెనపల్లి సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని సబ్ జైలును శుక్రవారం సాయంత్రం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అదారిటి చైర్మన్ గారి ఆదేశాల మేరకు





సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ మరియు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్ ) వి. విజయ్ కుమార్ రెడ్డి మరియు రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) జె. సుజన్ కుమార్ లు ముందగా సబ్ జైలు పరిసరాలు క్షుణంగా పరిశీలించారు, అంతేకాకుండా అక్కడ నిందితులకు అందుతున్న ఆహార పదార్థాలు మరియు సరుకులు నాణ్యత ను పరిశీలించారు. ముద్దాయిలు కు చట్టప్రకారం అందాల్సిన వసతులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకొన్నారు. అంతేకాకుండ ముద్దా యిలు సత్ ప్రవర్తన తో భవిష్యత్ జీవితం గడపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు తో పాటు ప్యానల్ న్యాయవాది బి. ఎల్. లక్ష్మి కోటేశ్వరరావు మరియు సబ్ జైలు సూపర్నెంట్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### ఇరుకుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం: ఒకరికి గాయాలు



సత్తెనపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం ఇరుగుపాలెం గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది.ఉదయం 8:30 గంటల సమయంలో వ్యాపారం నిమిత్తం వెళ్తున్న ఓ ఆటో, వెనుక నుంచి వస్తున్న బైక్ను ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. అధిక వేగమే ప్రమాదానికి కారణమని అక్కడి స్థానికులు తెలిపారు

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శ్రీ బాబా గురుదేవ్ కళాశాల లో రక్తదాన శిబిరం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల నందు రక్తదాన శిబిరం జరిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ హర్షిత, ప్రిన్సిపల్ మాధవి మాట్లాడుతూ ఈ కళాశాల తరఫున స్వచ్ఛం దంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.




ముఖ్యంగా ఈ రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం వలన ఎందరో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సంకల్పంతో ఉన్నామని తెలియజేశారు. సత్తెనపల్లి రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ ఆళ్ల చంద్రశేఖర రావు మాట్లాడుతూ రక్తం అనేది కృత్రిమంగా కర్మాగారాలలో తయారు చేసేది కాదని మనిషికి అవసరమైన రక్తాన్ని కేవలం మనిషి మాత్రమే దానం చేయగలరని అన్నారు. రక్తదానం చేసే వారికి రెడ్ క్రాస్ తరఫున ప్రశంసా పత్రాలను అందజేస్తామని ఈ ప్రశంసా పత్రం చాలా విలువైనదని దీని ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలలో ఉపయోగపడుతుందని తెలియజేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాలల చైర్మన్ హర్షిత, ప్రిన్సిపల్ మాధవి మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకోటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల చైర్మన్ హర్షిత,, ప్రిన్సిపాల్ మాధవి , సత్తెనపల్లి రెడ్ క్రాస్ చైర్మన్ ఆళ్ల చంద్రశేఖర రావు,వైస్ చైర్మన్ పోతుగంటి రామకోటేశ్వరరావు,రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు భుజంగరావు , సత్తెనపల్లి కార్యవర్గ సభ్యులు మరియు పుట్టి సాంబశివరావు , కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ దేవరాజు ,కళాశాల సిబ్బంది రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సత్తెనపల్లిలో ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు



సత్తెనపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం కోర్టు ప్రాంగణంలో ఉన్న బార్ అసోసియేషన్ హల్లో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ ఎన్నిక ప్రశాంతంగా జరిగిందని పోలింగ్ అధికారి సీనియర్ న్యాయవాది జి మార్క్ రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 23 మంది బార్ కౌన్సిల్ మెంబర్ కు గాను 143 మంది పోటీ పడ్డారని తెలిపారు. ఈ ఎన్నికలలో సత్తెనపల్లి న్యాయవాదులు 171 ఓట్లకుగాను 156 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. 91 పోలింగ్ నమోదయిందన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లు సీనియర్ సివిల్ జడ్జి వి.విజయకుమార్ సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సుజన్ కుమార్ ఆధ్వర్యంలో సీల్ వేసి హైకోర్టుకు పంపిస్తున్నామన్నారు. ఈనెల 16న తేదీన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగూరి అజయ్ కుమార్ కు, న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులుగా చిన్నం మణిబాబు షేక్ జానీ ఖాజావలీలు వ్యవహరించారన్నారు.

## కోటప్పకొండ తిరునాళ్లకు సిద్ధమైన ప్రభలు





సత్తెనపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: సత్తెనపల్లి, వడ్డవల్లి శ్రీ పోలేరమ్మతల్లి వద్ద గుడి ప్రభ బుడగాల సుబ్బారావు ఆధ్వర్యంలో 114 వ వార్షికోత్సవ ప్రభ శ్రీ త్రికోటేశ్వరస్వామి కోటప్పకొండ తిరణాళ్లకు బయలు దేరుటకు ప్రభను సిద్ధం చేశారు. ఈసందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో నులిపురుగుల నివారణ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు

అచ్చంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: అచ్చంపేట మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయం మీటింగ్ హాల్‌లో నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహణపై మండల అధికారులతో సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈనెల 17వ తేదీన చేపట్టనున్న



కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు విస్తృతంగా చర్చించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డా. వి. రాంబాబు నాయక్ మాట్లాడుతూ, 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఆల్‌బెండజోల్ 400 మి.గ్రా మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.మండల తహసీల్దార్ సి.హెచ్. శ్రీనివాసరావు ,మండల విద్యాధికారి ఏకుల ప్రసాదరావు,మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కార్యాలయం పరిపాలన అధికారి ఎ. రమేష్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.కె. జానీ బాషా, ఆరోగ్య విస్తరణ అధికారి పి. వెంకటరావు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కోటప్పకొండ యాత్రకు సన్నద్ధమవుతున్న గణపవరం గ్రామ ప్రభ

నాదెండ్ల (చిలకలూరిపేట), ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణపవరం గ్రామంలో ప్రభ ఏర్పాట్లు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గత వారం రోజులుగా గ్రామ యువకులు సమష్టిగా శ్రమించి కోటప్పకొండకు తీసుకెళ్లే గ్రామ ప్రభను సిద్ధం చేస్తున్నారు. గ్రామ ప్రజల ఆర్థిక, భౌతిక సహకారంతో, రాజకీయ పార్టీలకు అతీతంగా





మొట్టమొదటిసారిగా గ్రామ ప్రభను ఏర్పాటు చేయడం విశేషంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా నాదెండ్లలో కొలువై ఉన్న విఘ్నేశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటప్పకొండకు తీసుకెళ్లే ప్రభను భక్తి శ్రద్ధలతో అలంకరిస్తున్నారు. భజాభజంత్రీలు, డప్పుల వాయిద్యాల నడుమ విద్యుత్ కాంతులతో అలంకరించిన ప్రభ శోభాయమానంగా రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతీ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. గ్రామ పెద్దల అండదండలతో, వారి మార్గదర్శకత్వంలో మొట్టమొదటిసారిగా విద్యుత్ దీపాల అలంకరణతో ప్రభను ఏర్పాటు చేయడం గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపుతోంది. ఈ సందర్భంగా గ్రామ ప్రభ నిర్వహణ కమిటీ గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కోటప్పకొండ యాత్రకు వెళ్లే సమయంలో నుండి తిరిగి గ్రామానికి వచ్చే వరకు గ్రామ యువత సహకారం అందించాలని కమిటీ సభ్యులు కోరారు.

# ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు



మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: దాదాపు ఏడున్నరేళ్ల సుదీర్ఘ విరామం తరువాత సుప్రీంకోర్టు నియమించిన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. రాష్ట్ర బార్ కౌన్సిల్లోని 23 స్థానాలకు ఈ ఎన్నికలు జరిగాయి. దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా 109 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 35 వేల మందికిపైగా న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మాచర్ల బార్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. పట్టణంలో జరిగిన మాచర్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జనసేన నేత వకీల్‌సాబ్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం మాచర్ల బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల అధ్యక్షులు, కార్యదర్శులు, ఎన్నికల అధికారులు, ఇతర న్యాయవాదుల సమక్షంలో పారదర్శకంగా జరిగాయి.

## సంక్షేమ పథకాల కోసం రైతులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి: వ్యవసాయాధికారి



మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మాచర్ల మండల పరిధిలోని భూమి ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పాపకుమారి శుక్రవారం తెలిపారు. నమోదు చేసుకొని ఐడీ పొందిన వారికి మాత్రమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కావున మండల పరిధిలోని రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

మాచర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన లయన్ డాక్టర్ వై.రామచంద్రారెడ్డి





మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు పేద, మధ్య తరగతి వారికి ఆసరా అని పేర్కొన్నారు. హైదరాబాదు యశోద హాస్పిటల్, మాచర్ల శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజశేఖరరెడ్డి స్థానిక ప్రజల వైద్య అవసరం తెలిసి వైద్యశిబిరం ఏర్పాటు చేయడం ముదావహమని రీజియన్ చైర్మన్ లయన్ చినసాంబయ్య అన్నారు. వైద్యశిబిరంలో గుండె, షుగర్, ఎముకల సాంద్రత, బీపీ, 2డీ ఎకో, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. వలంటీర్లుగా చక్రధర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సేవలందించారు. కార్యక్రమంలో క్యాంప్ చైర్మన్ లయన్ పంతంగి అనిల్‌కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా॥ రాజశేఖరరెడ్డి, కార్యదర్శి మేడం వెంకట పుల్లారావు, సభ్యులు చీదెళ్ల వెంకటనారాయణ, బచ్చు సుబ్బారావు, కె.నాగేశ్వరరావు, సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధి పాఠశాలలో ముందస్తు మహా శివరాత్రి వేడుకలు




పిడుగురాళ్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో గల బోధి పాఠశాలలో శుక్రవారం మహా శివరాత్రి ప్రీసెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శివుని కుటుంబ వేషధారణలో విశేషంగా ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి గీతాలు, నృత్యాలు, స్కిట్లు ప్రదర్శించి అలరించారు. భక్తి భావాన్ని ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోర్టులో ఎగ్జామినర్ పోస్టుకు జోసఫ్ ఎంపిక



గురజాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా కోర్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షల్లో గురజాల పట్టణానికి చెందిన నాగెండ్ల జోసఫ్ కిషోర్ ఎగ్జామినర్ పోస్టుకు ఎంపికయ్యారు. పట్టణంలోని జీఐసీ కాలనీకి చెందిన కిషోర్ మాచర్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎగ్జామినర్ పోస్టును ఎంపిక చేసుకొని ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

## పల్నాడు చరిత్ర ఘనమైనది: ఏపీఎన్‌జీఓ సభ్యులు

కారంపూడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: పల్నాడు చరిత్ర ఘనమైనదని ఏపీఎన్‌జీఓ సభ్యులు అన్నారు. శుక్రవారం కారంపూడిలోని వీర్ల దేవాలయం, వీర్ల అంకాలమ్మ దేవాలయం, చెన్నకేశవ స్వామి



ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చరిత్రను భావితరాలకు అందించే విధంగా పల్నాటి ప్రాంతవాసులు కృషి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం కారంపూడిలో జరిగే పల్నాటి వీరారాధ నోత్సవాలు దేశ చరిత్రలో నిలిచాయన్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు రామకృష్ణ, గురజాల డివిజన్ అధ్యక్షులు హనుమంతరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు డి.రమాదేవిబాయి, కార్యవర్గ సభ్యులు ఎ.వాసు, నాగరాజు, అంకమ్మరావు, వేముల శ్రీనివాసరావు, ఇ.శ్రీనివాసరావు, డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 17న నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



కారంపూడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఈ నెల 17న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని కారంపూడి మండలంలో విజయవంతం చేయాలని డా॥ లక్ష్మీమౌనిక పిలుపునిచ్చారు. శుక్రవారం కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని అంగన్ వాడీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల వారికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ రమ్య, మౌనిక, విజయనాయక్, ఎంఈఓ -2 రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి మానం వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రం సిద్ధం

### -ప్రభల నిర్వహకులకు భక్తులకు అధికార యంత్రాంగానికి అన్నదానం ఏర్పాట్లు

### -త్రికోటేశ్వరుని ఆశీస్సులతో 3 దశాబ్దాలుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: చిలకలూరిపేట : మహా శివరాత్రి నీ పురస్కరించుకొని దక్షిణ కైలాసంగా పేరొందిన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఉత్సవాల నిర్వహణలో చిలకలూరిపేట కు ప్రత్యేక చరిత్ర ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మానం వెంకటేశ్వర్లు గారు అన్నారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని కొట్టప్పకొండ వద్దనున్న వారి వ్యవసాయ క్షేత్రంలో ఏట 10, నుంచి 15 వేల మందికి నిర్వహించుకునే అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లను ఆయన దగ్గరివుండి పర్యవేక్షిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన మహిమాన్విత క్షేత్రం.భక్తులకు ప్రీతి పాత్రుడైన శివుడు కోటప్పకొండలో కొలువై భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్నాడనీ.ప్రతి ఏటా మహాశివరాత్రి రోజునఎంతో వైభోవపేతంగా జరిగే కోటప్పకొండ తిరణాళ్లకు శివయ్య ఆశీస్సుల పొందేందుకు,మొక్కులు చెల్లించుకునేందుకు, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు,ఆ త్రికోటేశ్వరుని ఆశీస్సులతో గడిచిన మూడు దశాబ్దాలుగా ప్రతి ఏటా 10 నుంచి 15 వేల మందికి మా వ్యవసాయ క్షేత్రంలో నిర్విఘ్నంగా రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం తో పాటుగా ప్రభల నిర్వహకులకు కావలసిన నీటి వసతులు,సేద తీరేందుకు వసతులను ఎప్పుడూ ఏర్పాటు చేసుకునే విధంగానే ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు, మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శనానికి విచ్చేసే, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రంగానికి, భక్తులకు , ఉత్సవాలను తిలకించేందుకు విచ్చేసే పరిసరప్రాంత ప్రజలకు త్రికోటేశ్వర ని ఆశీస్సులు పొంది మా ఆతిథ్యం స్వీకరించవలసినదిగా కోరారు,

## కోటయ్య తిరునాళ్లకు గంగన్నపాలెం తెలుగు యువత ప్రభ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: గంగన్న పాలెం నుంచి కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంగన్న పాలెం గ్రామంలో ప్రభ ఏర్పాట్లు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా గ్రామ పెద్దలు యువకులు సమష్టిగా శ్రమించి కోటప్పకొండకు తీసుకోని వెళ్ళాలని 22 సంవత్సరాల తర్వాత గ్రామ ప్రభను సిద్ధం చేస్తుకున్నారు. ఏర్పాటు చేయడం



విశేషంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా గంగన్న పాలెం కొలువై ఉన్న విఘ్నేశ్వర స్వామి ఆశీర్వాదంతో కోటప్పకొండకు తీసుకెళ్లే ప్రభను భక్తి శ్రద్ధలతో అలంకరిస్తున్నారు. భజాభజంత్రీలు, డప్పుల వాయిద్యాల నడుమ విద్యుత్ కాంతులతో అలంకరించిన ప్రభ శోభాయమానంగా రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువతీ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. గ్రామ పెద్దల అండదండలతో, వారి మార్గదర్శకత్వంలో మొట్టమొదటిసారిగా విద్యుత్ దీపాల అలంకరణతో ప్రభను ఏర్పాటు చేయడం గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపుతోంది. ఈ సందర్భంగా గ్రామ ప్రభ నిర్వహణ కమిటీ గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కోటప్పకొండ యాత్రకు వెళ్లే సమయంలో నుండి తిరిగి గ్రామానికి వచ్చే వరకు గ్రామ యువత సహకారం అందించాలని కమిటీ సభ్యులు కోరారు.

## పేటలో బాలకార్మిక వ్యవస్థపై అధికారుల ఆకస్మిక తనిఖీ




చిలకలూరిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో బాల కార్మిక మరియు వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలనలో భాగంగా కార్మిక శాఖ అధికారులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. చిలకలూరిపేట పట్టణంలోని పలు హోటల్లు, బైక్ మెకానిక్ షాపులు, దుకాణాలపై అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి, అక్కడ పని చేస్తున్న వారి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా దుకాణాల యజమానులతో ప్రత్యేకంగా సమావేశమై, చిన్న పిల్లలను పనుల్లో పెట్టుకోవడం వల్ల కలిగే చట్టపరమైన ఇబ్బందులపై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లలోపు పిల్లలను పనిలో చేర్చుకోవడం నేరమని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ తనిఖీకార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (తిదిలి) షేక్ సుభాని, చిలకలూరిపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ (తిలివీ) విష్ణు, ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ సుధాకర్, డిసిపియు (దీదిశిగీ) అధికారి ప్రశాంతి, నీడ్స్ ఎన్జీవో ప్రతినిధి ప్రేమ్ కుమార్ మరియు కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.బాల కార్మిక రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

## కలెక్టర్ చేతుల మీదుగా సేవాలాల్ జయంతి కరపత్రం ఆవిష్కరణ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: గిరిజన ప్రజల అత్యంత ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి కార్యక్రమం ఈనెల 15వ తేదీన పల్నాడు బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి నరసరావుపేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న చెరువు రోడ్డు నందు గల



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో సేవాలాల్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నారు. దీనికి సంబంధించి కరపత్ర ఆవిష్కరణ పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కమిటీ నాయకులు తెలిపారు. దానికి కలెక్టర్ సేవలాల్ జయంతి కార్యక్రమానికి వస్తానని కమిటి నాయకులతో పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు, మేధావులు, ఉపాధ్యాయులు, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి కోటా నాయక్,బి.శ్రీను నాయక్,బి.రాంబాబు నాయక్, బి.రవి నాయక్,బి. వెంకటేశ్వర్లు నాయక్, ఆర్ సంజీవ్ నాయక్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బార్‌కౌన్సిల్ ఎన్నికలు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: బార్ కౌన్సిల్ ఎన్నికల్లో చిలకలూరిపేట పోలింగ్ కేంద్రం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సుగాలి కాలనీ నందు తన ఓటు హక్కును ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం,



న్యాయవ్యవస్థ బలోపేతం మరియు పారదర్శక పరిపాలనకు బార్ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించబడుతున్నందుకు నిర్వాహకులను అభినందించారు.ఒకవైపు శాసనమండలి సమావేశాలలో బిజీగా ఉంటూ ఆ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలు లేవనెత్తుతూ, మరోవైపు జరుగుతున్న బార్ కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యం పట్ల మర్రి రాజశేఖర్‌కు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

## తిరుపతమ్మకు బోనాలు



గురజాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : పట్టణంలోని పల్లెగుంత రోడ్డుల కొలువై ఉన్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి బోనాలు సమర్పించారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గురజాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : గురజాల సబ్‌స్టేషన్ ఫీడర్‌లో మెయింట్‌నెన్స్ పనుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నట్లు ఏఈ వివి ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. రైతులకు ఉదయం త్రీఫేజ్ సరఫరా చేస్తామన్నారు.




అమీన్ సాహెబ్ పాలెం గ్రామ ప్రభ కరెంట్ ప్రభ 70 వ వార్షికోత్సవం ఊరేగింపు చిత్రం (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

## మహాశివరాత్రి భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేయాలి: తహశీల్దార్ సిహెచ్ పద్మావతి



**చెరుకుపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఆదివారం మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ముందస్తుగా చేసి ఉంచాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి ఆలయ కమిటీ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గుల్లపల్లి,పలు శివాలయాల్లో మహాశివరాత్రి ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. భక్తుల రద్దీ దృష్ట్యా వారికి మంచినీరు , మందులు, వృద్ధులకు, వివిధ ప్రతిభావంతులకు ప్రత్యేక దర్శన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాన ఎప్పటికప్పుడు పరిరక్షి ంచాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్, విఆర్ఓ రమేష్ , ఆలయ శాశ్వత ధర్మకర్త పొందుపల్లి సత్యనారాయణ, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన

**రేపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యవంతమైన మెరుగైన విద్యాబోధన జరుగుతున్నదని విద్యాశాఖ కోఆర్డినేటర్ సిహెచ్.కిరణ్ చెప్పారు.శుక్రవారం రేపల్లె మండలంలోని వడ్డివారిపాలెం సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రేపల్లె భారత్ రాష్ట్రీయ సేవా ఫోరం ఆధ్వర్యంలో ఫైల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత స్థితికి వెళ్ళగలరని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు జి.లక్ష్మి,తులం రమణ,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇశ్రమ నమోదులో బాపట్ల భేష్

- -రాష్ట్రంలోనే జిల్లాకు ప్రథమ స్థానం
- -అసంఘటిత కార్మికులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి
- -లక్ష్యం దిశగా సచివాలయ సిబ్బంది కృషి చేయాలి
- -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వెల్లడి

**బాపట్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా ప్రతి కార్మికుడినీ ఇశ్రమ పోర్టల్‌లో నమోదు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి. అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఇశ్రమ పోర్టల్ అమలు, కార్మిక శాఖ పన్నుల వసూళ్లపై



జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఇశ్రమ నమోదు ప్రక్రియలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. జిల్లాలో మొత్తం 3.54 లక్షల మంది అసంఘటిత కార్మికులను పోర్టల్‌లో చేర్చాల్సి ఉండగా, ఇప్పటివరకు 1.93 లక్షల మంది వివరాలను నిక్షిప్తం చేసినట్లు ఆయన తెలిపారు. గడిచిన ఐదు నెలల్లోనే 12,303 మందిని కొత్తగా చేర్చామన్నారు. మిగిలిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిరోజూ జిల్లా వ్యాప్తంగా 300 మందిని నమోదు చేయాలని, ఈ బాధ్యతను క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉన్న ప్రతి కార్మికుడిని ఈ పరిధిలోకి తీసుకురావాలన్నారు.ఈ నిధులతో కార్మికులకు నైపుణ్య శిక్షణ, వివాహ కానుకలు, గర్భిణులకు ఆర్థిక సాయం, ప్రమాద బీమా వంటి పథకాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, కార్మిక శాఖ ఏసీ వెంకట శివప్రసాద్, పరిశ్రమల శాఖ జేఎం రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, జడ్పీ డిప్యూటీ సీఈవోలు కృష్ణ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అరవపల్లి తిరునాళ్ళను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి : కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**రేపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రేపల్లె మండలంలోని అరవపల్లిలో శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 14,15,16 తేదీలలో జరిగే తిరునాళ్ళ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వ శాఖల అధికారులు నిఘా కేంద్రీకరించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం శ్రీ బాలకోటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో కలెక్టర్ వినోద్‌కుమార్‌ను దేవాలయ పాలక మండలి ఘనంగా సత్కరించింది.దేవాలయం ప్రాంగణంలో ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ తిరునాళ్ళలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యతతో విధులను నిర్వర్తించాలని ఆయన చెప్పారు.ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు.దేవాదాయ ధర్మాదాయ,రెవెన్యూ,పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సులువుగా భక్తులు దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.అరవపల్లిలో మహాశివరాత్రి వేడుకలు విజయవంతమయ్యేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ వెల్లడించారు.ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు,రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు



అనగాని శివప్రసాద్,బాపట్ల,రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా,ఎన్.రామలక్ష్మి,రేపల్లె డిఎస్పీ ఎ.శ్రీనివాసరావు,రేపల్లె మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు,ఎస్ఐ వెంకట రాజ్యలక్ష్మి,ఆలయ ధర్మకర్త కొమ్మూరి సత్యనారాయణ,దేవాలయ కార్యనిర్వహణ అధికారి దీవి వెంకట అప్పలాచార్యులు,మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు,రేపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిబాబు,విద్యుత్ శాఖ డిప్యూటీ ఇఇ సుధాకర్‌బాబు,మండల పరిషత్ ఎఓ రమేష్‌బాబు,ఇఓ ఎ.ప్రసాద్ బాబు,పంచాయతీ కార్యదర్శి బాషా,సర్పంచ్ లోయ బాబు,నాంచారయ్య,ఆలయ అర్చకుడు రమేష్‌బాబు,ఆలయ కమిటీ సభ్యులు,ఇఓఆర్‌పిడి ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో మహిళల రక్షణే ముఖ్యం

**బాపట్ల, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సార్డ్స్ సంస్థ రూపొందించిన ఖిమహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం2013ఖి అవగాహన గోడపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీల ఏర్పాటు తప్పనిసరి: అన్నారు.పది మంది అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేసే ప్రతి సంస్థలో (ప్రభుత్వ, ప్రైవేట్) తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీలను (ఙది) ఏర్పాటు చేయాలన్నారు.సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళలందరికీ భద్రత కల్పించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. వేధింపులపై ఫిర్యాదు అందిన 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. జిల్లాలోని రొయ్యల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, ఇతర పరిశ్రమలలో ఈ చట్టం పక్కాగా అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలనీ ఆయన తెలిపారు.




**చట్టంపై అవగాహన:** 2013 చట్టంపై మహిళల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, ఐసిపిఎస్ డిసిపిఓ పురుషోత్తం, సార్డ్స్ సంస్థ జిల్లా మేనేజర్ సుజిని తదితరులు పాల్గొన్నారు.

## నాన్-ఫోకల్ పోస్టులోకి రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి

**రేపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** హైకోర్టు తీర్పు కారణంగా రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి ప్రాధాన్యత లేని పోస్టులోకి బదిలీ కాబోతున్న పరిస్థితి ఏర్పడింది.ఈ మేరకు 2018 గ్రూప్-1 బ్యాచ్‌కు సంబంధించి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఎపిపిఎస్‌సి గ్రూప్-1 వివాదానికి దారితీసింది.జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి.గ్రూప్ 1 మూల్యాంకనంలోని అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం(ఎస్ఐటి)తో విచారణ జరపాలని హైకోర్టు ఆదేశించింది.ప్రొఫెసర్లు దిద్దాల్సిన పేపర్లను ప్రైవేటు వ్యక్తులతో దిద్దించారనే ఆరోపణల నేపథ్యంలో గ్రూప్ 1 వివాదానికి దారితీసింది.ఈ నేపథ్యంలో రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మితో పాటు ఆర్డీవోలు కె.మాధవి (అమలాపురం), డి.కీర్తి(విజయనగరం),రాణి సుసి మ్రత రవికాంత్(కొవ్వూరు), కె.శ్రీనివాసరాజు (కుప్పం), పి.శ్రీలేఖ (విశాఖపట్నం) ఎన్.మనోజ్‌రెడ్డి(కడప మున్సిపల్ కమిషనర్), కె.మధులత (నరసన్నపేట),ఎస్.భరత్ నాయక్(పత్తికొండ),ఆదిమూలం సాయిశ్రీ (జమ్మలమడుగు), జి.వెంకటేష్(పలాస), ఎం.ఎ.అంబరీష్(ఏలూరు), జి.వి.రమణకాంత్(సత్తెనపల్లి), బిఎస్‌హెచ్ షారూన్(ఉయ్యూరు), పి.శ్రీకర్(కొత్తపేట) ఎ.మహేష్ (ధర్మవరం),ఎం.సూర్య వంశీకృష్ణ(కావలి) ,ఎం.కిరణ్మయి (సూళ్ళూరుపేట) ,వై.భవానీ శంకర్ (నగరి),కావేరి చైతన్య(విజయవాడ),ఎం.వాణీ(సిఎంఆర్ పీడీ-విజయవాడ), ఆర్.కృష్ణ నాయక్(రాజమండ్రి),డి.అఖిల(రామచంద్రాపురం), జి.కేశవర్ధన్ రెడ్డి(కనిగిరి), జాన్ ఆవిన్ వలపార్థి(కడప),కతీబ్ కౌషేర్ బానో(తాడేపల్లిగూడెం)లకు ప్రాధాన్యత పోస్టులలో నియమించాల్సి ఉంది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఉన్నతాధికారులు అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.



## సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**రేపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంబులెన్స్ సర్వీస్‌లో విధులను నిర్వర్తిస్తున్న ఇఎంటి,పైలట్స్‌కు అదనంగా జీతం పెంచిన తరుణంలో రేపల్లె,భట్టిప్రోలు 108 సిబ్బంది శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి




పాలాభిషేకం చేసి సంతోషం ప్రకటించారు.నెలకు అదనంగా రూ.2 వేలు జీతం పెంచడంతో పాటు,5 సంవత్సరాలు,10 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్‌గ్రేడ్ చేసేందుకు చంద్రబాబు నిర్ణయించడంతో ఆర్థిక వెసులుబాటు లభిస్తుందని 108 వాహనం ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు.భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కరపత్రాలను,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటాలను వాహనాల ముందు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో 108 వాహనం ఇఎంటి,పైలట్స్ పులివర్తి గీతాదేవి,దున్నా సురేష్‌కుమార్, బడుగు శ్రీనివాసరావు,వి.సుధీర్‌బాబు, ఎస్.మహేష్,జ్వాన సుందరరావు,మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి

**బాపట్ల.ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్



వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన బాల కార్మిక నిర్మూలన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక నిర్మూలన చట్టాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలన్నారు.జిల్లాలో ఎక్కడా బాల కార్మికులు కనిపించకూడదని స్పష్టం చేశారు.బడి బయటఒక్కరూ ఉండకూడదు అన్నారు.14 ఏళ్లలోపు బాలలందరూ ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలని, ఇందుకు విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. "బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి.. పనుల్లో కాదు" అని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల నుంచి మధ్యలో తప్పుకున్న (డ్రాప్ అవుట్స్) వారిని గుర్తించి, తిరిగి వారిని విద్యాసంస్థల్లో లేదా ఒకేషనల్ పాఠశాలల్లో చేర్పించి ఉపాధి నైపుణ్యాలు నేర్పించాలన్నారు. గడిచిన రెండు నెలల్లో రెస్క్యూ బృందాలు జరిపిన తనిఖీల్లో 15 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు ఆయన తెలిపారు..బాలలతో వెట్టిచాకిరీ చేయిస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుని, జరిమానాలు విధించినట్లు తెలిపారు.విముక్తి పొందిన బాలల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారం అందించామన్నారు.రెస్క్యూ చేసిన 15 మంది పిల్లలకు, వారి తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించేలా కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు.బాలల హక్కులకు ఎక్కడా ఉల్లంఘన జరగకూడదని, అధికారులు బృందాలుగా ఏర్పడి నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు.అర్హులైన బాలల కుటుంబాలందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాను బాలకార్మిక రహితంగా మార్చగలమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి డి.ఆర్.ఓ లవన్న, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన 108సిబ్బంది

**వేమూరు ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో 108 అంబెలెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్న ఈఎంటి మరియు పైలట్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదనంగా జీతం అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలకు ఉద్యోగులైన ఈఎంటి మరియు పైలెట్లు అందరూ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈనెల నుండి స్లాబ్ అప్రేగ్రేడ్ చేసిన జీవితాలు చేతికి




పెంచిన నేపథ్యంలో భట్టిప్రోలు 108 సిబ్బంది, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఉద్యోగం యొక్క జీతం కుదనంగా నెలకు రూ.2వేలు పెంచడంతో పాటు ఐదు, పది సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అఫ్ గ్రేడ్ చేసేందుకు నిర్ణయించడం ద్వారా ఉద్యోగులకు మరింత ఆర్థిక వెసులు బాటును అందించారన్నారు. 108 అందించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏకైక సంఘం అయిన ఏఈ 108సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమి టెడ్ అనే పాంప్లెట్లను, ముఖ్యమంత్రి చిత్రపటాలను వాహనం ముందు ప్రదర్శిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు, పైలెట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శ్రద్ధగా పాఠ్యాంశాలు బోధించాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు శ్రద్ధగా పాఠ్యాంశాలను బోధించాలని ఎంఇఓ శోభాచంద్ కోరారు.



శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నం శివారు శివపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరి మనస్తత్వాలు ఒకేలా ఉండవని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా బోధించాలన్నారు. ప్రాథమిక విద్య పునాది వంటిదని చిన్నతనంలో విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాల కారణంగానే ఉన్నత విద్యలో రాణిస్తారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఆయన వెంట ఎంఇఓ 2 శేషగోపాలం, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## కొయ్యబొమ్మల తయారీదారుల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్

**పిట్టలవానిపాలెం, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** తమ చేతులతో చెక్కకు జీవం పోస్తూ, వివిధ రకాల వస్తువులను తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న వృత్తి కళాకారుల స్థితిగతులను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ స్వయంగా పరిశీలించారు. శుక్రవారం ఉత్సవాల్లో ఈ వస్తువులను విక్రయిస్తామని, ఆదాయం స్థిరంగా ఉండదని వారు వివరించారు.పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ.వృత్తి పనుల్లో నిమగ్నమైన తల్లిదండ్రులకు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. పిల్లలను పనులకు పరిమితం చేయకుండా కచ్చితంగా



సాయంత్రం మండల పరిధిలోని రెడ్డిపాలెం రోడ్డు ప్రాంతంలో నివాస ముంటున్న 16 వలస కుటుంబాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారితో కాసేపు స్నేహపూర్వకంగా గడిపిన కలెక్టర్, వారి జీవన విధానం, పనితీరుపై ఆరా తీశారు.అక్కడి కుటుంబ సభ్యులు తయారు చేస్తున్న మంచాలు, కుర్చీలు, బల్లలు, పిల్లల ఆట వస్తువులు మరియు వంటింటి పరికరాలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. "చెక్కలు ఎక్కడి నుంచి తెస్తారు? మార్కెటింగ్ ఎలా చేస్తారు?" అని ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానంగా.. స్థానిక సంతలు, పండుగలు, పాఠశాలకు పంపాలని కోరారు. "ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయి. మీ పిల్లలకు చదువే అసలైన ఆస్తి. విద్య ద్వారానే వారి భవిష్యత్తు మారుతుం దన్నారు. సంప్రదాయ వృత్తులను నమ్ముకున్న ఈ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందేలా చూడాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వీరికి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ కె.సుజాత మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

**బాపట్ల,ఫిబ్రవరి 13 ,ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా



కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా రూపొందించిన బాలల సంపూర్ణ ఆరోగ్య రక్షవాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.బాలల ఆరోగ్యం రాష్ట్ర భవిష్యత్తుకు పునాదని తెలిపారు. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లోని చిన్నారులకు రక్తహీనత, పోషకాహార లోపం, కంటి మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించడం, అవసరమైన మందులు మరియు సలహాలు అందించడం సమయానుకూల వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య రక్ష వాహనంఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రత్యేక వైద్య సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు ఈ వాహనంతో కలిసి సేవలు అందిస్తార న్నారు, బాలల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ వైద్య అధికారులు తదితరులు ఉన్నారు

## "సంక్షేమ పథకాల జీవనాడి రైతన్న ఐడి"

### -మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

**కొల్లిపర,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల జీవనాడి రైతన్న ఐడి అని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర వ్యవసాయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరునికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ ద్వారా ఇచ్చే విశిష్ట నెంబరు వ్యవసాయ సంబంధిత సేవ పొందేందుకు అంతే ముఖ్యమన్నారు.ఇంకా ఈ విశిష్ట నెంబరు పొందని రైతులు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను కలసి నమోదు చేయుంచు కోవాలన్నారు. అదేవిధంగా స్మార్ట్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.ఈ యాప్ ద్వారా రైతులకు అవసరమైన అనేక వ్యవసాయ సేవలు సులభంగా పొంద వచ్చన్నారు. సమీప రైతు సేవా కేంద్రం ద్వారా ఎలా నమోదు చేయించు కోవచ్చు అనే విష యానికి వస్తే ముందు



గా రైతు సేవా కేంద్రాలకు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు.. ఆధార్‌కార్డుతో పాటు కార్డుకు అను సంధానమైన మొబైల్ నెంబరును తీసుకొని వెళ్ళినట్లయితే రైతు సేవా కేంద్రంలో ఉచితంగా నమోదు చేసా రన్నారు.రైతు ఐడి నమోదు చేయటం వలన పిఎం.కిసాన్ ఆర్థిక సాయం,పంట భీమా,ఇతర వ్యవసాయ పథకాలకు ఇది ఖచ్చితంగా ప్రయోజనాలు చేకూరుతుంద న్నారు.రైతు ఐడి వ్యవసాయ భవిష్యత్తుకు భద్రత అని శ్రీనివాసరెడ్డి తెలియజేసారు.

## స్త్రీ నిధి రుణాలు రికవరీ వేగవంతం చేయాలి : పిడి సింగయ్య

**వేమూరు ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** డ్వాక్రా గ్రూప్ మహిళలకు అందించిన స్త్రీ నిధి రుణాల రికవరీ



వేగవంతం చేయాలని డిఆర్‌డిఏ పిడి సింగయ్య తెలియజేశారు. శుక్రవారం వేమూరు మండల పరిషత్ కార్యాలయం రోశయ్య మీటింగ్ హాల్లో వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలు, విఎఎలతో రుణాల రికవరీపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ నిధి రుణాల టార్గెట్ 47.22కోట్లు రూపాయలు ఉండగా కేవలం 22.24కోట్ల రూపాయలు మాత్రమే రికవరీ జరిగిందన్నారు. రికవరీ వేగవంతం చేయాలని అదే రీతిలో కొత్త రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ధర్మేంద్ర, ఏజీఎం సతీష్, ఏరియా కో ఆర్డినేటర్ రమేష్, ఏపీఎంలు, సీసీలు వివోఏలు పాల్గొన్నారు

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రేపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఇఇ డి.శ్యామ్ సుధాకర్‌బాబు శుక్రవారం తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 33 కెవి రేపల్లె ఫీడరు పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.రేపల్లె పట్టణం,మండలంలోని పెనుమూడి,పేటేరు,అరవపల్లి, నల్లూరు, నల్లూరు పాలెం,సింగుపాలెం,విశ్వేశ్వరం,చాట్రగడ్డ కామరాజుగడ్డ,మోర్తోట,కారుమూరు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

**పెదపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలో..**

భట్టి ప్రోలు మండలంలోని పెదపులివర్రు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకుఅంతరాయమేర్పడుతుందని డిఇఇ శ్యామ్ సుధాకర్ బాబు చెప్పారు. తూర్పుపాలెం,పెదపులివర్రు,ఓలేరు,గొరిగపూడి,కోళ్ళపాలెం,పెదలంక,పెసర్లంక,చింతమోటు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన తెలిపారు.

## ఇరాన్‌పై దాడికి అమెరికా సన్నాహాలు!

# అతిపెద్ద విమాన వాహక నౌకను మధ్య ప్రాచ్యంవైపు తరలిస్తున్న యుఎస్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్న వేళ, ట్రంప్ ప్రభుత్వం తమ సైనిక శక్తిని ప్రదర్శిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక అయిన యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్‌ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్ పై సైనిక ఒత్తిడిని మరింత పెంచేందుకే ఈ చర్య తీసుకున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొం టున్నాయి. ఇరాన్‌తో అణు కార్యక్రమం పై చర్చలు విఫలమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు కొలిక్కి రాకపోతే దాడులకు దిగేందుకైనా సిద్ధమేనని అమెరికా సంకేతాలిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన విమాన వాహక నౌకలు అందుబాటులో ఉంటాయి. కరేబియన్‌లో ఉన్న జెరాల్డ్ ఫోర్డ్ స్ట్రైక్ గ్రూప్ అట్లాంటిక్ మహాసముద్రం, మధ్యధరా సముద్రం మీదుగా పర్షియన్ గల్ఫ్ వైపు పయనిస్తోంది. ఈ నౌకతో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ గ్రావ్యాన్స్, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ వంటి అత్యాధునిక డిస్ట్రాయర్లు కూడా ఈ బృందంలో ఉన్నాయి. ఈ విమానవాహక నౌక మే నెల ఆరంభం వరకు మధ్యప్రాచ్యంలోనే ఉండే అవకాశం ఉందని, దీంతో దీని మోహరింపు కాలం 10 నెలలకు పొడిగించవచ్చని తెలుస్తోంది. గతంలో వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించేందుకు అమెరికా చేపట్టిన సైనిక చర్యలో జెరాల్డ్ ఫోర్డ్ నుంచే యుద్ధ విమానాలు పాల్గొన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని తీవ్రతరం చేసేందుకే అమెరికా ఈ చర్య తీసుకుందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ యుద్ధ నౌక తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.



# అమలులోకి 'పిఎం - రాహత్'

- రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స
- వినూత్న పథకానికి ప్రధాని ఆమోదం
- కర్తవ్యభవన్ 1,2 సేవాతీర్థ సముదాయాలను జాతికి అంకితం చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** భారతదేశ పరిపాలన వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారు. దశాబ్దాల కాలం నాటి పాత మౌలిక సదుపాయాలకు స్వస్తి పలుకుతూ.. అత్యున్నత నిర్ణయాధికార సంస్థలన్నింటినీ ఒకే చోటకు చేరుస్తూ నిర్మించిన కర్తవ్య భవన్1, కర్తవ్య భవన్2, సేవా తీర్థ సముదాయాలను ఆయన జాతికి అంకితం చేశారు. ఇప్పటివరకు సెంట్రల్ విస్టాలోని వివిధ ప్రాంతాల్లో చెల్లాచెదురుగా ఉన్న కార్యాలయాలను ఇప్పుడు ఒకే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ లోకి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా.. ప్రధానమంత్రి కార్యాలయం, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్, క్యాబినెట్ సెక్రటేరియట్. దీనివల్ల శాఖల మధ్య సమన్వయం పెరగడమే కాకుండా పరిపాలనా పరమైన జాప్యం తగ్గి నిర్ణయాలు వేగంగా తీసుకునే అవకాశం కలుగుతుంది. అనంతరం నూతన పరిపాలనా కేంద్రం సేవా తీర్థలో తన కార్యాలయంలో కొలువుదీరిన ప్రధానమంత్రి మోడీ తనదైన శైలిలో పాలనా ముద్ర వేశారు. కేవలం భవనాల మార్పు మాత్రమే కాదు సామాన్యుడి మేలు చేకూర్చే దిశగా ప్రధాని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జనహితమే లక్ష్యంగా కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. రైతులు, మహిళలు, యువత, సామాన్య పౌరుల జీవితాల్లో వెలుగులు నింపేలా నాలుగు ప్రధాన పథకాలకు ఆయన ఆమోదం తెలిపారు. వాటిలో భాగంగానే ప్రమాదాల బారిన పడిన పౌరులను ఆదుకునేందుకు పిఎం రాహత్ పథకాన్ని ప్రధాని ప్రారంభించారు. ఈ పథకం కింద ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుంది. సకాలంలో వైద్యం అందక ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. అలాగే మహిళా సాధికారతలో భారత్ మరో మైలురాయిని అధిగమించింది. 3 కోట్ల మంది మహిళలను లఖ్పతి దీదీలుగా మార్చాలనే లక్ష్యాన్ని ఏడాది ముందే చేరుకోవడంతో, ప్రధాని ఈ లక్ష్యాన్ని ఇప్పుడు రెట్టింపు చేశారు. మార్చి 2029 నాటికి 6 కోట్ల మంది మహిళలను లఖ్పతి దీదీలుగా తీర్చిదిద్దాలని కొత్త లక్ష్యాన్ని నిర్దేశించారు. వీటితోపాటు అన్నదాతలకు అండగా ఉండాలనే లక్ష్యంతో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు ప్రధాని భారీ కేటాయింపులు చేశారు. గతంలో రూ.1 లక్ష కోట్లుగా ఉన్న వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని రూ.2 లక్షల కోట్లకు రెట్టింపు చేస్తూ సంతకం చేశారు. దీనివల్ల గ్రామాల్లో కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగులు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు వేగవంతం కానుంది. భారత యువతలోని సృజనాత్మకతను ప్రోత్స హిం చేందుకు స్టార్టప్ ఇండియా ఫండ్ ఆఫ్ ఫండ్స్ 2.0కు ఆమోదం తెలిపారు. రూ.10,000 కోట్ల భారీ కార్పస్‌తో ఈ నిధిని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా డీప్ టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాల్లో కొత్త ఆలోచనలతో వచ్చే యువ పారిశ్రామికవేత్తలకు ఇది గొప్ప వరంగా మారనుంది. వీటితోపాటు పర్యావరణ హితానికి పెద్దపీట వేస్తూ ఈ సముదాయాలను 4స్టార్ జీఆర్ఐహెచ్ఎ గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మించారు. ఇది దాదాపు 2.26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. దీనిని సుమారు రూ.1,189 కోట్ల వ్యయంతో నిర్మించారు. భవన అవసరాల కోసం సోలార్ ప్యానెల్స్, ఇతర ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం. అత్యాధునిక నీటి రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలు. డిజిటల్ ఇంటిగ్రేషన్, స్మార్ట్ యాక్సెస్ కంట్రోల్స్, అత్యున్నత స్థాయి నిఘా వ్యవస్థలు వంటివి ఉంటాయి. కర్తవ్య భవన్1, 2 భవనాల్లో రక్షణ, ఆర్థిక, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, న్యాయ శాఖలతో సహా మొత్తం 11 కీలక మంత్రిత్వ శాఖలు కొలువుదీర నున్నాయి. పౌరుల సౌకర్యార్థం ఇందులో కేంద్రీకృత రిసెప్షన్, పబ్లిక్ ఇంటర్‌ఫేస్ జోన్‌లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రజలు తమ సమ స్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుంది. ఈ నిర్ణయాల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం సేవా స్ఫూర్తి అన్నారు.

## న్యాయమూర్తులపై 8600కిపైగా ఫిర్యాదులు

### పార్లమెంటులో న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో పనిచేస్తున్న ప్రస్తుత న్యాయమూర్తులపై ఇప్పటివరకూ 8600వరకూ ఫిర్యాదులు వచ్చినట్లు ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం ప్రకటించింది. 2016 నుంచి ఇప్పటివరకూ మొత్తం 8600కిపైగా ఫిర్యాదులు వచ్చినట్లు న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘ్‌వాల్‌వెల్లడించారు. 2024లోనే అత్యధికంగా 1170 ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. అంతర్గత వ్యవస్థల ద్వారా ఈ న్యాయమూర్తులపై ఫిర్యాదులను విచారణ చేస్తామని మంత్రి వివరించారు. 1997 మేనెలలో సుప్రీంకోర్టు రెండు తీర్మానాలను కూడా ఆమోదించింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు నిర్దేశించిన కొన్ని ప్రామాణికాలకు అనుగుణంగా ఈ విచారణ ఉంటుంది. ఇన్‌హౌస్ విచారణలే ఉంటాయని, జడ్జిలపై సరైన నిర్ణయం కూడా ప్రకటించడం జరుగుతుందని, అంతర్జాతీయంగా ఆమోదించిన విలువలనే న్యాయవ్యవస్థలో కూడా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై వచ్చే ఫిర్యాదులను కేవలం సుప్రీం ప్రధానన్యాయమూర్తి మాత్రమే స్వీకరిస్తారు. అలాగే హైకోర్టుల్లోని చీఫ్‌జస్టిస్‌లు హైకోర్టు న్యాయమూర్తులపై వచ్చే ఫిర్యాదులు పరిశీలిస్తారు. ఉన్నతస్థాయి న్యాయవ్యవస్తలో వచ్చే ఫిర్యాదులపై కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పర్యవేక్షణ వ్యవస్థ సిపిజిరామ్స్ ద్వారానే పరిశీలన పరిష్కారం ఉంటుందని మంత్రి వివరించారు. వీటన్నింటినీ కేవలం సిజెఐ, లేదా హైకోర్టుల న్యాయమూర్తులవద్దకు పంపించడం జరుగుతుందన్నారు.

# డబ్బులు తీసుకోండి.. గట్టిగా 'విజిల్' వేయండి :విజయ్



**సేలం, ఫిబ్రవరి 13:** ఎన్నికల షెడ్యూల్ రాకముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. టీవీకే పార్టీకి రాజకీయాల్లో అనుభవం లేదంటూ ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలపై నటుడు, ఆ పార్టీ అధినేత విజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమకు దోపిడీల్లోనూ అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై విజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడుతూ నా ఓటు నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తారు. అది మీ డబ్బే దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత గట్టిగా విజిల్ వేయండి అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్యనే ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విజయ్ ఆరోపించారు. హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారని, అయితే వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని టీవీకే చీఫ్ ప్రశ్నించారు. తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని స్పష్టంచేశారు. రాజకీయాల్లో అనుభవం గురించి వచ్చిన విమర్శలపై మాట్లాడుతూ నా రాజకీయ అనుభవంపై అనేక మంది ప్రశ్నిస్తున్నారు. నన్ను ప్రశ్నించేవారికి దోపిడీల్లో కూడా అనుభవం ఉంది. కానీ మాకు అందులో కూడా అనుభవం లేదు అని కౌంటర్ ఇచ్చారు.

# చూపు కోల్పోయిన పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్

## జైలులో సాధారణ ఖైదీ కంటే దారుణ పరిస్థితి..



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ జీవితం జైలులోనే ముగిసిపోయేలా ఉంది. అడియాలా జైలులో ఉన్న ఆయన ఆరోగ్యం ఇప్పటికే క్షీణించగా.. ప్రస్తుతం కంటిచూపు కూడా మందగించినట్టు కోర్టు నియమించిన మధ్యవర్తి (అమికస్ క్యూరీ) నివేదిక పేర్కొంది. ఒంటరిగా ఓ గదిలో నిర్బంధించి, ఉద్దేశపూర్వకంగా, అమానవీయంగా, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపింది. ఈ మేరకు పాకిస్థాన్ సుప్రీంకోర్టు నియమించిన అమికస్ క్యూరీ సల్మాన్ సఫ్దర్ రూపొందించిన పూర్తిస్థాయి నివేదికలో భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నివేదిక ప్రకారం అనేక నెలలుగా ఆయన ఆరోగ్య సమస్యల గురించి జైలు అధికారులు పట్టించుకోకపోవడంతో కుడి కంటిచూపు 85 శాతం కోల్పోయారు. మాజీ ప్రధానిని ఒంటరిగా నిర్బంధించడం, సకాలంలో వైద్యసౌకర్యం అందజేయకపోవడం, కుటుంబ సభ్యులను కలవకుండా నిరోధించడం, న్యాయసహాయకులకు అనుమతి ఇవ్వకపోవడం వంటి దారుణమైన అంశాలను నివేదిక బయటపెట్టింది. ఈ పరిస్థితికి ప్రభుత్వం, పాకిస్థాన్ సైన్యమే కారణమనే విమర్శలు వస్తున్నాయి. దాదాపు మూడు, నాలుగు నెలల కిందట అంటే గతేడాది అక్టోబరులో తన కంటి చూపు సాధారణంగా ఉండేదని అమికస్ క్యూరీకి ఇమ్రాన్‌ఖాన్ వివరించారు. ఆ తర్వాత నుంచి క్రమంగా తగ్గిపోయిందని, ఈ విషయం గురించి జైలు సూపరింటెండెంట్‌కు పదేపదే చెప్పినా ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. ఈ నిర్లక్ష్యం కారణంగా కుడి కంటిచూపు పూర్తిగా పోయిందని పేర్కొన్నారు. జైలులో మాజీ ప్రధానమంత్రి పట్ల అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారని, ఆరోగ్య పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని లాయర్ సఫ్దర్ తన నివేదికలో ఆరోపించారు. 2023 అక్టోబరులో అడియాలా జైలుకు బదలీ అయినప్పటి నుంచి, ఇమ్రాన్‌ఖాన్ దాదాపు రెండు సంవత్సరాల నాలుగు నెలలుగా ఏకాంత నిర్బంధంలో ఉన్నారని నివేదిక ధ్రువీకరిస్తుంది. పలు అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయని, వ్యక్తిగత వైద్యుడ్ని చికిత్సకు అనుమతించలేదని ఇమ్రాన్ చెప్పారు. తన కుటుంబసభ్యులను కలవడానికి కూడా నిరాకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జైలు సూపరింటెండెంట్ వచ్చిన తర్వాత తన భార్యను వారానికి ఒకసారి కలవడానికి అనుమతిస్తున్నారని ఇమ్రాన్ అన్నట్లు నివేదికలో పొందుపరిచారు.

# ప్రధానిగా తారిక్‌రహమాన్ ఎంపిక లాంఛనమే!

## భారత్‌తో బిఎన్పీ వైఖరిపైనే ఇపుడు అంతటా చర్చ



**ఢాకా, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ) భారీ విజయం సాధించింది. దీంతో ఈ పార్టీ తరఫున తారిఖ్ రహమాన్ ప్రధానిగా ఎన్నిక ఏకపక్షం కానున్నది. ఒకప్పుడు దేశ బహిష్కరణకు గురైన తారిఖ్ బంగ్లాదేశ్ తిరిగొచ్చిన కొద్ది రోజుల్లోనే ఆయన ప్రధాని పదవి చేపట్టబోతుండటం విశేషం. తారిఖ్ రహమాన్ 17 ఏళ్ల దేశ బహిష్కరణకు గురై, బ్రిటన్‌లో ఉన్నారు. గత ఏడాది డిసెంబర్లో దేశానికి తిరిగొచ్చారు. రహమాన్ బంగ్లా మాజీ ప్రధాని ఖలిదా జియా తనయుడు. ఆమె అధికారంలో ఉన్న 2002-06 కాలంలో రహమాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి, అవినీతికి పాల్పడ్డాడని ఆరోపణలొచ్చాయి. దీంతో తన తల్లి ప్రభుత్వం కూలిపోయిన తర్వాత అతడిపై అవినీతి ఆరోపణలు రావడంతో 2007లో అప్పటి ప్రభుత్వం అరెస్టు చేసింది. 17 నెలలు జైలులో ఉన్నాడు. తర్వాత దేశ బహిష్కరణకు గురి కావడంతో బ్రిటన్ వెళ్లిపోయారు. తన తల్లి మరణంతో 17 ఏళ్ల తర్వాత గత ఏడాది డిసెంబర్‌లో బంగ్లాదేశ్ తిరిగొచ్చాడు. ఈ సందర్భంగా అతడికి ఘన స్వాగతం లభించింది. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తన తల్లి మరణం తర్వాత ఆయన ఆ పార్టీ బాధ్యతలు చేపట్టారు. గురువారం జరిగిన ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించారు. తన పార్టీని విజయపథంలో నడిపించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత బీఎన్‌పీ అధికారంలోకి వచ్చింది. డార్క్ ప్రిన్స్‌గా పిలిచే అతడు తన తల్లి ప్రధానిగా ఉన్నప్పుడు షాడో పీఎంగా వ్యవహరించారు. బీఎన్‌పీ గతంలో ఇండియాతో వ్యతిరేక వైఖరి అవలంబించింది. ఆమె తల్లి ప్రధానిగా ఉన్న సమయంలో ఇండియాకు వ్యతిరేకంగా చాలా చర్యలు తీసుకుంది. భారత వ్యతిరేక శక్తులకు ఆమె ఆశ్రయం ఇచ్చారనే ఆరోపణలున్నాయి. వ్యాపార, వాణిజ్య పరమైన అంశాలు, జల వివాదాల్లో ఇరు దేశాల మధ్య అనేక విబేధాలు తలెత్తాయి. ఇప్పుడు ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుంది అనేది కీలకం. ఈ అంశంపై తారిఖ్ భిన్నంగా వ్యవహరించవచ్చని విశ్లేషకుల అంచనా. సమ్మిళిత బంగ్లాదేశ్ అంటూ ఆయన కొత్త నినాదం అందుకున్నారు. అంటే ఎవరితో శత్రుత్వం లేకుండా వ్యవహరిస్తామని చెప్పారు. దీంతో ఆయన ఇండియాతో ఎక్కువ విబేధాలు తెచ్చుకోకపోవచ్చని అంచనా. ఇండియాకు బంగ్లాదేశ్‌తో ఇప్పుడు సంబంధాలు బలపడటం చాలా కీలకం. రెండు దేశాల మధ్య దాదాపు 4వేల కిలోమీటర్ల సరిహద్దు ఉంది. సరిహద్దు భద్రత, శాంతి భద్రతలు, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రత వంటి అనేక అంశాల్లో ఇరు దేశాలు సమన్వయంతో పని చేయాల్సి ఉంది.

# తమిళనాడులో స్టాలిన్ ఎన్నికల వరాలు!



**చెన్నై, ఫిబ్రవరి 13:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికార డీఎంకే ప్రభుత్వం మహిళలకు మరో ఆకర్షణీయ కానుక అందించింది. కలైంజ్ఞర్ మహిళా హక్కుల పథకం కింద 1.31 కోట్ల మంది లబ్ధిదారులకు ముందస్తు మూడు నెలల ప్యాకేజీని విడుదల చేసింది. ముందస్తుగా రూ.3,000తో పాటు వేసవి ప్రత్యేక ప్యాకేజీ కింద మరో రూ.2,000 మొత్తం రూ.5,000 లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ సోషల్ మీడియాలో ఈ వివరాలు వెల్లడించారు. ఎన్నికల సాకుతో ఈ సాయాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్టాలిన్ విపక్షాలపై మండిపడ్డారు. ఈ కారణంగానే, ముందస్తుగా నిధులు విడుదల చేశామని తెలిపారు. మళ్లీ గెలిస్తే ప్రస్తుతం ఇస్తున్న నెలవారీ రూ.1,000 సాయాన్ని రూ.2,000కు పెంచుతామని హామీ ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లకు ఇచ్చే సామాజిక భద్రతా పింఛన్లను రూ.1,200 నుంచి రూ.2,000కు పెంచుతామని తెలిపారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఈ ఏడాది ప్రథమార్థంలో ఎన్నికలు జరగనున్నాయి. 2021లో డీఎంకే 133 స్థానాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## ఏనుగుల దాడిలో ఆరుగురు దుర్మరణం

**రాంచీ, ఫిబ్రవరి 13:** జార్ఖండ్‌లోని హజీరాబాగ్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఏనుగుల దాడిలో ఆరుగురు వ్యక్తులు దుర్మరణం చెందినట్లు అక్కడి అధికారులు ప్రకటించారు. ఒక చిన్నారి తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. మరణించిన వారిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందిన వారున్నట్లు అధికారులు తెలిపారు. ఆ రాష్ట్రంలో కొద్ది రోజులుగా ఏనుగుల దాడులు తీవ్రతర మయ్యాయి. ఏనుగుల గుంపులు గ్రామంలోకి చొరబడి ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ఒక ఏనుగుల గుంపు చుర్చూ బ్లాక్ ప్రాంతంలోని గోండ్వార్ గ్రామంలోకి ప్రవేశించి ప్రజలపై దాడి చేశాయి. ఈ దాడుల్లో ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో గాయపడిన ఆరుగురు శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు.

## సంక్షిప్తంగా..

### రణ్‌వీర్, రోహిత్‌శెట్టిలకు బిష్ణోయ్‌గ్యాంగ్ బెదరింపులు



**ముంబయి, ఫిబ్రవరి 13:** బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి ని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు.

తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు.

### విజయ్ ర్యాలీలో గుండెపోటుతో ఒకరి మృతి

**చెన్నై, ఫిబ్రవరి 13:** సినీ నటుడు, టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. తమిళనాడులోని సేలంలో జరిగిన ఎన్నికల ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. విజయ్ మాట్లాడుతుండగా ఓ వ్యక్తి స్పృహ కోల్పోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడిని మహారాష్ట్రకు చెందిన సూరజ్(37)గా గుర్తించారు. ఉపాధి నిమిత్తం అతడు కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా సేలానికి వచ్చాడు. కొంత కాలంగా అతడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. మరోవైపు కరూర్ తొక్కిసలాట వంటి పరిస్థితులు తలెత్తకుండా విజయ్ ర్యాలీల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

### లోధా డెవలపర్స్ రాజేంద్ర లోధా అరెస్ట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** లోధా డెవలపర్స్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీ మాజీ డైరెక్టర్ రాజేంద్ర లోధాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతన్ని ఈడీ అదుపులోకి తీసుకున్నది. కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో సభ్యుడిగా ఉన్న సమయంలో రాజేంద్ర లోధా సుమారు 85 కోట్ల అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. మనీల్యాండరింగ్ కేసులో రాజేంద్ర లోధాను కస్టడీలోకి తీసుకునేందుకుగురువారమే ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఎల్‌డీఎల్ కంపెనీకి కావాలనే ఆయన సుమారు 85 కోట్ల నష్టానికి కలగచేసినట్లు లోధాపై ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో క్రైం బ్రాంచ్ కేసులో ఆయన్ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయన జుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

### పంజాబ్ మాజీ సిఎం అమరీందర్ ఆయన కుమారుడికి ఇడి నోటీసులు



చండీఘర్, ఫిబ్రవరి 13: పంజాబ్‌మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు కెప్టెన్ అమరీందర్‌సింగ్, ఆయన కుమారుడు రణీందర్‌సింగ్‌లకు సమన్లు జారీచేసిన ఈడీ అధికారిని చెన్నైకు బదిలీచేయడం ఇపుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగించింది. ఫెమా చట్ట నిబంధనలు ఉల్లంఘించారన్న కేసులో ఏజెన్సీ అదనపు డైరెక్టర్ జలంధర్‌లోపనిచేస్తున్న 2009 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి రవితివారిని బదిలీచేయడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జలంధర్‌లో 2023 సెప్టెంబరులోచేరిన తివారిని చెన్నైకు బదిలీచేసారు.

ఆయన స్థానంలో దినేష్ పచౌరిని నియిమంచారు. గురు,శుక్రవారాల్లోనే రణిందర్, అమరీందర్‌లు హాజరుకావాలని సమన్లుజారీచేసిన సంగతి తెలిసిందే.



# భారత్‌లో రోల్స్ రాయిస్ విస్తరణ ప్రణాళికలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** రోల్స్ రాయిస కంపెనీ ఇండియాలో తన వ్యాపార విస్తరణ ప్రణాళికలు అమలుచేస్తోంది. యుద్ధ విమానాల తయారీకి సంబంధించిన ఏరో ఇంజిన్లను అభివృద్ధి చేసేందుకు ఆ కంపెనీ ఆసక్తి ప్రదర్శిస్తున్నది. రక్షణ, పౌరవిమానయాన, ఎనర్జీ రంగాల్లోనూ రోల్స్ రాయిస్ కంపెనీ తన భాగస్వామ్యాన్ని విస్తరించనున్నది.

భారత్‌కు అవసరమైన 120 కిలో న్యూటన్ క్లాస్ యుద్ధ విమాన ఇంజిన్‌ను అభివృద్ధి చేయనున్నామని, దీని కోసం యూకే ప్రభుత్వంతో సహా భారత్ ఆసక్తిగా ఉన్నట్లు కంపెనీ తన ప్రకటనలో చెప్పింది. కో డెవలప్మెంట్‌లో భాగంగా పూర్తి స్థాయిలో టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. ఐపీ ఓనర్‌షిప్ కూడా ట్రాన్స్‌ఫర్ కానున్నది. ఈ నేపథ్యంలో రోల్స్ రాయిస్ సీఈవో టుఫాన్ ఎరిగిన్ బిల్‌జిక్ ప్రధాని మోదీని కలిశారు. భారత్ ప్రగతిలో భాగస్వామ్యం కావాలనుకుంటున్నట్లు రోల్స్ రాయిస్ సీఈవో తెలిపారు.

# హసీనా అప్పగింతకు భారత్‌పై బిఎన్పీ ఒత్తిడిపెంచే ఛాన్స్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో బిఎన్పీ అనూహ్య విజయం సాధించిన వేళ ఆపార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే భారత్‌పై తన వ్యూహాలు మారుస్తుందన్న ఊహాగానాలుపెరిగాయి. ప్రధానంగా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలన్న ఒత్తిడిని పెంచవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. సీనియర్ బిఎన్‌పి నేత సలాహుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ చట్టపరమైన విధానాలతో తమ పార్టీ ప్రబుత్వం హసీనాను వెనక్కు రప్పించేందుకు కృషిచేస్తుందని అన్నారు. మా విదేశాంగమంత్రి ఇప్పటికే ఆమెను స్వదేశానికి రప్పించేందుకు కస రత్తులు ప్రారంభించారని, మేం ఆ కార్యాచరణకు మద్దతిస్తామని చెప్పారు. చట్టపరమైన అప్పగింతనే తాము స్వాగతిస్తామన్నారు. రెండు దేశాల విదేశాంగమంత్రిత్వశాఖల మధ్య ఈ వివాదం నడుస్తోందన్నారు. అధికారం నుంచి దిగిపోయినప్పటినుంచి బంగ్లాలో జరిగిన తిరుగుబాటుతో హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. 2025 నవంబరులోనే బంగ్లా ప్రత్యేకట్రిబ్యునల్ ఆమెపరోక్షంలో మరణశిక్ష విధిం చింది. 2024 నిరసనలను హింసాత్మకంగా అణిచివేసిన నేరాలు ఆమెపై నమోదుచేసి ఆమె పరోక్షంలోనే విచారణజరిపి మరణశిక్ష విధించారు



# బిఎన్పీ విజయంపై తారిక్ రెహమాన్‌కు ప్రధానిమోడీ ఫోన్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** బంగ్లాదేశ్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత తారిక్ రహ్మాన్‌కు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. గురువారం బంగ్లాదేశ్ 13వ జాతీయ పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతురాలైన తర్వాత జరిగిన తొలి ఎన్నికలు ఇవే. వెలువడుతున్న అనధికారిక ఫలితాల ప్రకారం 17 ఏళ్ల ప్రవాసం తర్వాత ఇటీవలే దేశానికి తిరిగి వచ్చిన తారిక్ రహ్మాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ పార్టీ 300 స్థానాల పార్లమెంట్‌లో స్పష్టమైన మెజారిటీని కైవసం చేసుకుంది. ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. "బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయపథంలో నడిపించినందుకు మీకు నా హృదయపూర్వక అభినందనలు.

# పకడ్బందీగా పది,ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి : గుంటూరు జిల్లా కలెక్టర్

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** : జిల్లాలో పది, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. పది, ఇంటర్ పరీక్షలుపై జిల్లా కలెక్టర్



కార్యాలయంలో శుక్రవారం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయుటకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో కనీస అవసరాలైన తాగునీరు, వైద్య శిబిరాలు, అందులో అత్యవసర మందులు ఉండాలని చెప్పారు. పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు తగిన విధంగా బస్ సౌకర్యం ఉండాలని స్పష్టం చేశారు. పరీక్ష పత్రాలు పంపించుటకు తగిన వాహనాలు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాలకు బండిల్స్ పంపించు చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని చెప్పారు. చుట్టుప్రక్కల జెరాక్స్ మెషిన్ లను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురావద్దని అన్నారు. అనుకోని పరిస్థితుల్లో సెల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని ప్రత్యేకంగా డిపాజిట్ చేయుటకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనుమతించిన అధికారులు మినహా ఎవరు సెల్ ఫోన్లు వినియోగించరదని స్పష్టం చేశారు.

**వదంతులకు పాల్పడితే కఠిన చర్యలు..**

పరీక్షల సమయంలో అనవసరపు వదంతులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వదంతులకు పాల్పడే వారిపై సామాజిక మాధ్యమాల్లోనూ నిఘా పెడతామని చెప్పారు. జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మార్చి 16వ తేదీ నుండి జరుగుతాయన్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో 149 కేంద్రాల్లో 27,699 మందికి పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. 1714 మంది ఇన్విజిలేటర్ లను నియమించామని తెలిపారు. ఓపెన్ స్కూలింగ్ 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయన్నారు. 12 కేంద్రాల్లో 1083 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఓపెన్ స్కూలింగ్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరుగుతాయన్నారు. 9 కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు 2003 మంది హాజరు అవుతున్నారని తెలిపారు.ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటాయని చెప్పారు. జిల్లాలో 87 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, మొత్తం 68,898 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె.పద్మ, ప్రాంతీయ రవాణా అధికారి కె.శ్రీహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ భవనంలో శుక్రవారం ప్రారంభమైన మూడు రోజుల శాసనసభ శాసనమండలి సమావేశాల సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తత, తనిఖీల విధానం,పనితీరును ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు.చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పూర్తి అప్రమత్తతతో ఉండాలని, ప్రతి వాహనం, వ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వివరాలు నిర్ధారించిన తర్వాత మాత్రమే ప్రవేశం కల్పించాలనే ఆదేశాలు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.అలాగే, ఏవైనా అనుమానాస్పద వాహనాలు,వ్యక్తులు గుర్తించినట్లయితే వెంటనే పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్,సంబంధిత స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలి అని సూచించారు.అసెంబ్లీ భవనంలోని 1,2,3,4వ గేట్ల వద్ద విధులు నిర్వహిస్తున్న బందోబస్తు అధికారులు, అనుమతులు కలిగిన వ్యక్తులను మాత్రమే సంబంధిత గేట్ల ద్వారా లోనికి అనుమతించాలి అని స్పష్టం చేశారు.ఈ తనిఖీలలో భాగంగా వెంకటపాలెం, మల్కాపురం, చర్చ్ సెంటర్, వి9 జంక్షన్, సచివాలయం వెనుక భాగం, జ్రంక్షన్, జ్రంక్షన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన



బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు.ఈ పర్యటనలో అదనపు ఎస్పీ (లా అండ్ ఆర్డర్)ఏ. టీవీ. రవికుమార్,అదనపు ఎస్పీ (ఆర్మ్ రిజర్వ్) హనుమంతు, తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసులు,ఎస్‌బీ సీఐ అలహరి శ్రీనివాస్,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

**పెదనందిపాడు, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త)** ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, బహుముఖ ప్రజ్ఞాశీలి, భారత కోకిల్గా కీర్తి ఘటించిన శ్రీమతి సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెదనందిపాడు సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో భాగంగా



కళాశాలలో పనిచేస్తున్న టీచింగ్ మరియు నాన్‌టీచింగ్ మహిళా స్టాఫ్ మెంబెర్స్ కి కళాశాల పాలకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలుపుతూ సీనియర్ స్టాఫ్ మెంబెర్స్ శ్రీమతి డి.గీత లక్ష్మి జి. సరస్వతి సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జి వీర రాఘవయ్యమాట్లాడుతూ బాలికల చదువు మరియు విమెన్ ఎంపవర్మెంట్ ద్వారా వారి కుటుంబాలకు అలాగే సమాజాభివృద్ధికి తోడ్పడతాయని తద్వారా దేశాభ్యున్నతి సాధించవచ్చని దానికి శ్రీమతి సరోజినీ నాయుడు గారి జీవితమే ఆదర్శమన్నారు. ఈ కళాశాలలోని మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ. సరోజినీ నాయుడు 1879 ఫిబ్రవరి 13 న హైదరాబాద్ లో స్థిరపడిన ప్రముఖ బెంగాలీ కుటుంబంలో జన్మించారని. వారి తల్లి తండ్రులు డాక్టర్.అఘోరనాథ్ చటోపాధ్యాయ నిజాం కళాశాల ప్రిన్సిపాల్ అని తల్లి వరదసుందరి కవయిత్రి అని తెలిపారు.శ్రీమతి సరోజినీ నాయుడు12వ ఏట మెట్రిక్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమురాలు, నిజాం స్కాలర్‌షిప్‌తో కింగ్స్ కాలేజ్ లండన్, గిర్టన్ కేంబ్రిడ్జ్‌లో చదివారు. తదనంతరం వారు 1905లో బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమం నుంచి స్వాతంత్ర పోరాటంలో చేరారు. గాంధీజీ, గోఖలే ప్రభావంతో సత్యాగ్రహంలో చురుగ్గా పాల్గొన్నారు. 1917 లో భారత మహిళా సంఘం స్థాపించబడినది తదనంతరం మహిళా ఓటు హక్కు కోసం లండన్‌లోని జాయింట్ సెలెక్ట్ కమిటీ ముందు వాదించారన్నారు. 1930 ఉప్పు సత్యాగ్రహంలో గాంధీ అరెస్టు తర్వాత ఉద్యమాన్ని ముందుకు నడిపి, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడేళ్ళు జైలు జీవితం గడిపి. 1947 లో స్వతంత్ర భారత తొలి మహిళా గవర్నర్ గా (యునైటెడ్ ప్రావిన్సెస్ ఉత్తరప్రదేశ్) విధులు నిర్వర్తించారు. తన 13వ ఏట 1300 పంక్తుల లేడీ ఆఫ్ ది లేక్ రచించారు, వారు రచయిత్రిగా, సింగర్ గా మరియు సాహిత్యంలో చేసిన కృషికి భారత ప్రభుత్వం వారిని నైటింగేల్ అఫ్ ఇండియా గా కీర్తించారు. ఆమె జయంతి ఫిబ్రవరి 13 .2014 నుండి అధికారికంగా జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. తొలుత విద్యార్థినిలు మరియు మహిళా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శ్రీమతి సరోజినీ నాయుడు చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే. ప్రతాప్ కుమార్ కే. శ్రీనివాస్ మూర్తి , జి. గీత లక్ష్మి మహిళలకు మహిళా దినోత్సవ ఆవశ్యకతను వివరించినారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జన్మభూమి సేవలో ఎన్నారై డా రంగనాయకి ఎమ్మెల్సీ ఆలపాటిచే సత్కారం

**తెనాలి టౌన్ ఫిబ్రవరి13(ప్రభాతవార్త):** రూరల్ మండలగ్రామం గుడివాడకు చెందిన దాత సామాజిక సేవకురాలు, ప్రవాస భారతీయురాలు డాక్టర్



రంగనాయకి,తన జన్మభూమి గుడివాడ గ్రామానికి చేస్తున్న సేవలకు, ఘనంగా సత్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఆలపాటిరాజేంద్ర ప్రసాద్.శుక్రవారం డాక్టర్ రంగనాయకి అభినందన సభలో పాల్గొన్న ఆలపాటి మాట్లాడుతూ, తెనాలి రూరల్ గుడివాడ గ్రామంలో జన్మించి యూఎస్ఏ లో డాక్టర్‌గా స్థిరపడి గ్రామ అభివృద్ధికి ఆమె చేస్తున్న సేవలు అభినందనీయ మన్నారు. గుడివాడలో తనతండ్రి స్వగ్రామం నందు గ్రంధాలయాన్ని నెలకొల్పి, బస్ షెల్టర్ నిర్మించి,రైతుల కోసం కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఎన్నారై కాంట్రిబ్యూషన్ చెల్లించి,అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన 100 మంది బాధితులకు విద్యుత్ పరికరాలు ఉచితంగా అందించారని గుర్తు చేశారు.అలానే గ్రామస్తుల కోసం నేడు 25 లక్షలతో సామాజిక భవనం నిర్మించడం ఆమె ధాతృత్వానికి నిదర్శనమన్నారు.ఇలాగే భవిష్యత్ లోకూడా గ్రామస్తులకు ఉపయోగపడే ఏపనికైనా సహాయం చేస్తానని భరోసా ఇచ్చినందుకు రంగనాయకి పెద్ద మనసుకు ధన్యవాదములు తెలియజేస్తు న్నానన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు,సర్పంచ్ రాజేష్, కావూరు చంద్రమోహన్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో గ్రీవెన్స్

## ప్రజల నుండి అర్జీలు స్వీకరణ

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 13(ప్రభాతవార్త):** ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు ఏ విషయంలో ఇబ్బంది కలుగకుండా చేయడంలో ముందుంటామని పట్టణ టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ పేర్కొన్నారు.శుక్రవారం శాసన మండలి సభ్యులు,తెనాలి



టిడిపి ఇంచార్జీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆదేశములతో శుక్రవారం తెనాలి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల నుండి పలు అర్జీలు స్వీకరించి వాటిని ఆలపాటి కి అందజేసి వాటిపై తగిన న్యాయం జరిగేలా చేస్తామని అర్జీదారులకు టీడీపీ నేతలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఖుద్దూస్ మాట్లాడుతూ, ఈరోజు వచ్చిన అర్జీలలో గత వైసీపీ పాలనలో అందించిన జగనన్న కాలనీ భూమి ఎక్కడ ఉందో చెప్పకుండా తమకు పత్రాలు మాత్రం ఇచ్చారని కొందరు,తదుపరి వారి భూమి 22 యాక్ట్ కింద ఉందని న్యాయం చేయమని ఒకరు,పెన్షన్ల కోసం,రేషన్ కార్డులు,ఎన్టీఆర్ వైద్య సేవ కార్డుల కోసం మరికొందరు అర్జీలు సమర్పించారని వాటిపై మాజీ మంత్రి,శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తగు నిర్ణయం తీసుకుని అర్జీదారులకు న్యాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు,రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, కౌన్సిలర్ బోయపాటి అరుణ, వసంతం అశోక వర్ధన,ఫణిదపు దుర్గ,మల్లవరపు విజయ్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,వీంసాల మహేష్,ఆనంద్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాకుమానులో సమ్మె ర్యాలీ విజయవంతం

**కాకుమాను పిబ్రవరి 13( ప్రభాతవార్త) :** కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం కాకుమాను మండల కేంద్రము లోని స్టేట్ బ్యాంక్ వద్దనుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమ్మె ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జి. రమణ, సిఐటియు మండల నాయకులు కందుల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రం దుర్మార్గంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. కార్మికులు ఉన్న హక్కులను లేకుండా చేస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టానికి సవరణ చేసి, పేరు మార్చి నిధుల కేటాయింపులు తగ్గించారని తెలిపారు. అంగన్వాడీలకు, ఆశా వర్కర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు, పంచాయతీ వర్కర్లకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని కోరారు. నిత్యవసర వస్తువులు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు నియంత్రించాలని కోరారు. పెట్టుబడుదారులకు వేలకోట్ల రాయితీలు ఇస్తూ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, పంటల భీమా పథకాన్ని ప్రభుత్వాలే ఉచితంగా అమలు




చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. కాకుమాను ప్రధాన సెంటర్లో మానవహారం నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి సమస్యల గురించి తహాశీల్దార్ బి.వెంకట స్వామి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఏ. శ్రీ వాసవి, పి.శశికళ, ఆశా వర్కర్ల నాయకులు కె .సీతా మహాలక్ష్మి, వివో నాయకులు ఆషా, రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి కాలువల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ

## నీటిసంఘాల ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురళీధరరావు

**తెనాలి టౌన్ ఫిబ్రవరి13(ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ ప్రాజెక్టు కమిటీ కార్యవర్గ సమావేశం స్థానిక కృష్ణ వెస్ట్రన్ డెల్టా విభాగం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని




మురళీధరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నీటి సంఘాల ప్రతినిధులు సభ్యులు పాల్గున్నారు.గత ఏడాది ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో పూర్తయిన పనులు వివరాలను మురళీధర రావు సభ్యులకు వివరించారు.అనంతరం ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఎన్ సునీల్ చౌదరీ సభ్యులతో మాట్లాడారు.గుంటూరు జిల్లా ఇరిగేషన్ ఎస్ ఈ పులిపాటి వెంకటరత్నం మాట్లాడుతూ, కాల్వలు నిర్వహణ పనుల ప్రతిపాదనపై చర్చలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నామన్నారు. 202627 సంవత్సరానికి కాల్వలు,డ్రైన్లపై ఓ అండ్ ఎం పనులపై చర్చించినట్లు తెలిపారు.డిస్ట్రిబ్యూటరీ కమిటీలలో మరియు నీటి వినియోగదారుల సంఘాలలో సబ్ కమిటీలు ఏర్పాటు చేయడానికి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డివిజన్ గుంటూరు ఈఈ వెంకటరమణ,కృష్ణ పశ్చిమ భాగం తెనాలి ఈ ఎస్ సుధాకర్,రేపల్లె డ్రైనేజీ డివిజన్ ఈఈ ప్రేమకుమార్, కార్యాలయం పరిపాలన అధికారి దాసరి అనిల్ కుమార్,ఇరిగేషన్,డ్రైనేజీ డీఈ,ఏఈ లు పాల్గున్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకి స్టేషనరీ పంపిణీ

**తెనాలి టౌన్ ఫిబ్రవరి13(ప్రభాతవార్త):** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో,శుక్రవారం రూరల్ గ్రామం పెదరావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు,పరీక్షలకు అవసరమైన సామాగ్రి రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం తరపున అందజేశారు.స్టేషనరీ కి అవసరమైన ఫండ్ రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్



ఈదర వెంకట పూర్ణ చంద్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ 3150 జోనల్ జాయింట్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం,క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకట్ నారాయణ,ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి ప్రసాద్,సెక్రటరీ ఎలెక్ట్ మల్లాది అర్జున్, సూర్యనారాయణ,రఫీ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, సెక్రటరీ గుత్తా వెంకటరత్నం గార్లు మాట్లాడుతూ,స్కూలు సెండ్ పర్సెంట్ ఉత్తీర్ణుల అవ్వాలని, జిల్లా ఫస్ట్ వచ్చిన వారికి ట్యాబు,మంచి మార్కులతో పాస్ అయిన వారికి ప్రైజ్ మనీ ఇస్తామని తెలియజేశారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయం

**చెరుకుపల్లి,అమృతలూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** గోవాడ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి కి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. మహాశివరాత్రి అంటేనే ఈ చుట్టు ప్రక్కల 50 కిలోమీటర్ల వరకు గోవాడ తిరుణాల అనేది మారు మ్రోగుతుంది.



లక్షల సంఖ్యలో భక్తులు ఇక్కడ స్వామివారిని దర్శించుకోవడం దశాబ్దాల కాలంగా ఒక వేడుకగా జరుగుతుంది. ముఖ్యంగా గోవాడ తిరుణాల వారం రోజులు పాటు నిర్వహిస్తుండటం చుట్టూ ప్రక్కల, సుదూర ప్రాంతాల ప్రజలకు ఎంతో వినోదంతో పాటు స్వామివారి దర్శన భక్తి భావాన్ని పెంపొందిస్తుంది. ముఖ్యంగా స్వామివారిని దర్శించుకోవడానికి మహాశివరాత్రి ముందు రోజు నుండే భక్తులు క్యూ లైన్ లో వేచి ఉంటారంటే ఈ ఆలయ మహాశివరాత్రి ప్రాముఖ్యత అవగాహతమవుతుంది. శివరాత్రి ముందు రోజు రైతులు, పశు పక్షుల పెంపకం దారులు స్వామివారి ఆలయం చుట్టూ వాటితో ప్రదక్షణ చేయించి తీసుకువెళ్లడం పూర్వకాలం నుంచి ఇక్కడ ఆచార సాంప్రదాయం. అదేవిధంగా స్వామివారికి గోవాడ, చుట్టుప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విద్యుత్, భారీ ప్రభలను కట్టుకొని స్వామివారి తిరునాళ్లకు శివ శివ అనే నామస్మరణతో ఈ ప్రాంతం ప్రతిధ్వనిస్తుండడం చూపరులను తన్మయత్వానికి గురిచేస్తుంది .లక్షల సంఖ్యలో వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్సైలు, 151 మంది సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో మంతెన విటల్ శ్రీనివాస వర్మ శుక్రవారం తెలిపారు. వీరితోపాటు మరో 12 మంది ప్రైవేటు సిబ్బంది, 70 మంది వాలంటీర్స్ తో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా 16, 17 తేదీల్లో కూడా స్వామివారి అభిషేకాలు నిర్వహణ కొనసాగుతుందని ఈవో వర్మ తెలిపారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు అసిస్టెంట్ కమిషనర్ వి. అనుపమ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని ఆయన తెలిపారు. భక్తులకు స్థానికంగా సత్రాల్లో భోజన ఏర్పాట్లను ఆయా సత్రాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారని అదేవిధంగా గుడి ఆవరణలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటామని ప్రత్యేక మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# పాఠశాలల్లో టాయిలెట్స్ శుభ్రత పై దృష్టిపెట్టండి : మానవహక్కుల నేత నాగరాజు

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 13(ప్రభాతవార్త):** పురపాలకసంఘ పరిధిలోని పాఠశాలల్లో టాయిలెట్స్ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,మానవహక్కుల జాతీయనాయకులు, భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పల్నాటి నాగరాజు,శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామఅప్పల నాయుడికి వినతిపత్రం అందించారు. స్థానిక మార్కెట్ కాంప్లెక్స్ లో ఉన్న పుర పాలకసంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కి స్కూల్ పక్కన ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ మీద వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అదేవిధంగా



తెనాలిలో గత మూడు నెలలుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిజాయితీగా పని చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జె. అప్పల నాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తున్నామని తెలిపారు.అంతేకాకుండా పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను రోజు శుభ్రంగా ఉంచాలని,పాఠశాలలకి దగ్గరలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శుభ్రం చేయించి చిన్నపిల్లలకు అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలి కోరారు. మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ,మాదృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా నిజాయితీగా పరిష్కరిస్తామని ,చిన్నపిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పబ్లిక్ టాయిలెట్స్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి ప్రజారక్షణలో భాగంగా మావంతు పని చేస్తామని,అలాగే మున్సిపాలిటీలో చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తూ,సామాన్య ప్రజలకి న్యాయం చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో విద్యుత్తుసరఫరా నిలిపివేత

**కాకుమాను పిబ్రవరి 13(ప్రభాతవార్త ) :** మండలంలోని గ్రామాల్లో నేడు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి ఫటాన్. మోలాలి ఖాన్ శుక్రవారం తెలిపారు.విద్యుత్ మర్మతులు, ట్రీ కట్టింగ్ కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.మండల ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదనందిపాడు ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) నేడువరగాని . పెదనందిపాడు సబ్ స్టేషన్స్ పరిధి లోని గ్రామాలలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు మైంటెనెన్సు నిమిత్తము శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని పొన్నూరు విద్యుత్ శాఖ డి ఈ ఈ వెంకటేశ్వరరావు. పెదనందిపాడు ఏ ఈ మురళీకృష్ణ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ. సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# శివరాత్రికు ప్రత్యేక మెడికల్ క్యాంపులు

**అమరావతి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి అమరావతి శ్రీ అమరలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే మెడికల్ క్యాంపు ప్రదేశాలని సందర్శించి తగు సూచనలు తగు జాగ్రతల గురించి వైద్య సిబ్బందికి ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ డి ఐ ఓ డాక్టర్ హనుమకుమార్ అత్తలూరు పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ శివరత్నకుమార్ , అమరావతి కోలోకేటెడ్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మోనిక , శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవాలయం ఈవో రేఖ ఆరోగ్య విస్తరణాధికారి మనోహర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు సామ్రాజ్యం, ఆరోగ్య కార్యకర్తలు హరిశ్చంద్రప్రసాద్ కోటేశ్వరరావు, పలువురు వైద్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో తనిఖీ.. పాఠశాలలో అవకతవకల పై ఆగ్రహం!

## బాపట్ల జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి ఆకస్మిక తనిఖీ

**పిట్టలవానిపాలెం.ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మీ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పర్యటనలో భాగంగా పి.వి.పాలెం మండలం ఖాజీపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జ్ఞిబ్రీబీ)తో పాటు పాతనంద్యాపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మధ్యాహ్న భోజన పథకం అమలులో జరుగుతున్న తీవ్ర నిర్లక్ష్యాన్ని గుర్తించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పాఠశాలలో బయటపడ్డ లోపాలివే:** ఖాజీపాలెం ZPHS తనిఖీ సందర్భంగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నమోదు కాని రికార్డులు: ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇప్పటివరకు గుడ్ల సరఫరాకు సంబంధించిన రిజిస్టర్‌ను నమోదు చేయకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. గడువు ముగిసిన చిక్కీలు: విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన చిక్కీలలో రెండు పెట్టెలు గడువు ముగిసినట్లు గుర్తించారు. ఇలాంటివి పిల్లలకు పంపిణీ చేస్తే వారి ఆరోగ్య పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.విద్యార్థుల సంఖ్యకు తగ్గని గుడ్లు: పాఠశాలలో మొత్తం 216 మంది విద్యార్థులు ఉండగా, కేవలం 150 మందికి మాత్రమే గుడ్లు సిద్ధం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన విద్యార్థుల పరిస్థితి ఏంటని నిలదీశారు.



**గుడ్ల నాణ్యత:** పాఠశాలకు సరఫరా చేసిన గుడ్లు తెలుపు రంగులో ఉండటాన్ని ఆయన గమనించి, నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడకూడదని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధ నలను బేఖాతరు చేస్తూ, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు రికార్డ్ అసిస్టెంట్‌పై తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని (దీఈవీ) లక్ష్మీ రెడ్డి ఆదేశించారు. అంగన్‌వాడీల్లో పోషకాహారంపై ఆరా:అంతకు ముందు పాతనంద్యాపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న ఆహారంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని సూచించారు. పోషకాహార సరఫరా మరియు స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారుల భవిష్యత్తుతో ఆడుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు.

# సిపిఎస్ పై ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలి

**గుంటూరు విద్య ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ..అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ పై ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలనీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సర్వీసు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాష ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 192004 నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ లకు ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానం ఎవరికి పరిస్థితి చెప్పుకోలేను విధంగా మారిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పాలకులు సిపిఎస్ పైన ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెవుతున్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ గురించి ప్రస్తావించడం లేదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాష తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరంలో ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు, ఆ నిర్ణయం వలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.21 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న సిపిఎస్ ఉద్యోగులకు అందరికీ ఓ పి ఎస్(ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సర్వీసు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాష కోరారు

# అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలి

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్



**పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల, పట్టణ పరిధిలోని పలు దేవాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీశైలంలో జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మండలంలో శివరాత్రి మహోత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేవిధంగా చూడాలన్నారు. భక్తులకు రాకకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. తొక్కిసలాటకు అవకాశం లేకుండా ప్రతి ఒక్కరూ భక్తిభావంతో స్వామివారిని దర్శించుకునేవిధంగా చూడాలన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ మంది పోలీసులను ఏర్పాటు చేసి ఎలాంటి దొంగతనాలకు, దొమ్మీలకు అవకాశం లేకుండా చూడాలన్నారు.అదేవిధంగా ప్రభలు దేవాలయం వద్దకు వచ్చే సమయంలో కూడా పోలీసులు భక్తులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాద్, పట్టణ, రూరల్ ఎస్సైలు ఎ.లక్ష్మి, వాగాల శ్రీహరి తదితరులున్నారు.

# మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

## -ఆదివారం రాత్రి శివ కళ్యాణం -కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్



**పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మహాశివరా త్రి పర్వదినం సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్ తెలిపారు. భక్తుల తాకిడికి తగ్గట్లుగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భక్తులకు అవసరమైన త్రాగునీరు, మొక్కులు తీర్చుకునేందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు. మహోత్స వాన్ని పురస్కరించుకొని దేవాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించామన్నారు. ఆదివారం రాత్రి స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహిస్తా మన్నారు. భక్తులు కూడా దేవాలయం సిబ్బందికి సహకరించి క్యూలైన్లో స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకోవాలని కోరారు. స్వామివారికి జలాభిషేకం ఏర్పాటు చేశామన్నారు. ఇందులో పాల్గొనేవారు రూ.516లు చెల్లించాలన్నారు. గంధాభిషేకంలో పాల్గొనేవారు రూ.516లు చెల్లించి పాల్గొనాలన్నారు. స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొనేవారు రూ.1516చెల్లించి కళ్యాణం జరిపించుకోవచ్చన్నారు.

# ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికల పోలింగ్

## -పోటీలో 143మంది అభ్యర్థులు

## -ఎన్నికల అధికారి షేక్ బాజిసాహెబ్

**పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టులో శుక్రవారం జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా



సాగింది. పొన్నూరు బార్ అసోసియేషన్‌లో 57మంది ఓటు హక్కు పొంది ఉండగా, వీరిలో 53మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో 143మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు చెప్పారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరిగిందన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ ఎస్సై ఎ.లక్ష్మి నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# విద్యార్థులకు చదవడం వ్రాయడం నేర్పించాలి

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం నేర్పించాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు.



మండల పరిధిలోని కట్టెంపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలో ఉన్నటువంటి వసతులు తదితరాలను పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులు ఆహారపదార్థాలు అందిస్తున్నారా..?లేదా..?అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయుడు తహశీల్దార్‌కు వివరించారు.

# మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

## -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీగంగా పార్వతి సమేత సంగమేశ్వరస్వామివారి దేవాలయాన్ని శుక్రవారం తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. శివరాత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ దేవాలయానికి పెద్ద ఎత్తున చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు రానున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఏ మేరకు చేశారన్న అంశాలను ఆయన పరిశీలించారు. ఇటీవల రాష్ట్రంలో పలు చోట్ల భక్తుల తాకిడి ఎక్కువై తోపులాటలు, తొక్కిసలాటలు జరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలపై ఈ పర్యటనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. భక్తులకు ఏర్పాటు చేసిన క్యూలైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం,తదితర అంశాలన్నింటిన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు



చేశారు. భక్తులు ఎక్కువసేపు క్యూలైన్లో వేచి ఉండకుండా ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దేవాలయం వద్ద చేసిన ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను దేవాలయం మేనేజర్ ఎం.రమేష్ తహశీల్దార్‌కు వివరించారు.

# విద్యార్థులు సరస్వతీదేవి అనుగ్రహం పొందాలి

## -ధర్మకర్తల మండలి డైరెక్టర్ శిఖాకొల్లి గుర్నాధరావు



**పొన్నూరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** విద్యార్థులు సరస్వతీదేవి అనుగ్రహాన్ని పొందాలని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావచ్చని శ్రీ సాక్షి భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండల డైరెక్టర్ శిఖాకొల్లి గుర్నాధరావు సూచించారు. శ్రీ సరస్వతీ అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ కాశీవిశాలక్షి అమ్మవారి మూలవిరాట్‌కు శ్రీ సరస్వతీదేవి అలంకరణ చేశారు. విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గుర్నాధరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను చక్కగా విని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. తద్వారా తల్లిదండ్రుల మనసుల్లో ఆనందాన్ని నింపాలన్నారు. చదువుతోపాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్ర మాల్లో కూడా విద్యార్థులు పాల్గొనేవిధంగా ఆలోచన చేయాలన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కీర్తిప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో గుడివాడ పవన్, ఆకురాతి శ్రీనివాసరావు, ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు తదితరులున్నారు.

# నేడు పంచలోహ సహస్ర లింగేశ్వర స్వామి విగ్రహావిష్కర




**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండలంలోని వింజనంపాడు గ్రామంలో పంచలోహ నటరాజస్వామి, పంచలోహ సహస్ర లింగేశ్వర స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఉదయం శ్రీ సహస్రాంబిక సమేత సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో జరుగనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు చిరుమామిళ్ల మోహన రావు, వెంకటరత్నం, రాంబాబు శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ స్కూల్, పార్కు వద్ద అన్న ప్రసాద వితరణ జరుగుతుందని వివరించారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు సహస్రాంబిక సమేత సహస్ర లింగేశ్వర స్వామి వారికి శాంతి కల్యాణం, రాత్రి 11:45 నిమిషాలకు ఏకాదశ రుద్రాభిషేకం జరుగుతుందని చెప్పారు. కావున భక్తులందరూ అభిషేకం మరియు కళ్యాణం, విగ్రహావిష్కరణ, పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి పరమేశ్వరుని అనుగ్రహాన్ని పొందాలని కోరారు. ఇప్పటికే దేవాలయాన్ని రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందస్తు వెసులుబాటు : తెదేపా మండల అధ్యక్షులు మర్రి



**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 16 నుంచి మార్చి19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లిం ఉద్యోగుల ప్రార్థనల నిమిత్తం సాయంత్రం పనివేళం ముగింపుకు ఒక గంట ముందుగా వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ..ఈ వెసులుబాటు ప్రతి ముస్లీం ప్రభుత్వ ఉద్యోగి, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బందితో సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులు మినహా, రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు తమ మతపరమైన ఆచారాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకునేలా మానవతా పరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని నిరూపించుకున్నడని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి భావోద్వేగాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ఆనందం వ్యక్తంచేశారు. మైనారిటీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని తెలియజేశారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** నేడు జరుగనున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనాదేవి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్లపల్లి వాణి, వట్టిచెరుకూరు మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన వందనాదేవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నేటి సాయంత్రం నాలుగున్నర గంటలకు గుంటూరు అరండల్ పేట 5వ లైన్లోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మరియు జనసేన మరియు బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు, నీటి సంఘాలు, సొసైటీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ముఖ్య నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బీసీ పారిశ్రామికవేత్తలకు కూడా అన్ని రకాల పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలి : కేశన శంకరరావు



**మంగళగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** అనాదిగా వెనుకబడిన తరగతులకు చెందిన బీసీలు అన్ని రంగాలలో అన్ని విధాల వెనక్కు నెట్టబడ్డారని, నేటి ఆధునిక యుగంలో ఇప్పుడిప్పుడే ముందుకొస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల పరిశ్రమలు నెలకొల్పుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. ఈరోజు అమరావతి సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు రాష్ట్ర నాయకులు పూర్ణచంద్రరావులతో ప్రభుత్వ పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ యువరాజ్ ను కలిసి ఆ మేరకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సచివాలయ మీడియాతో కేసన మాట్లాడుతూ, గతంలో తమ సంఘం విజ్ఞాపనను మన్నించి వెనుకబడిన తరగతులకు చెందిన బిసి పరిశ్రమాధిపతులకు ఎస్సీ ఎస్టీలతో పాటు పెట్టుబడి రాయితీ కల్పించారన్నారు. మొత్తం పెట్టుబడిలో 45 శాతం రాయితీ కల్పించినందుకు ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపరేషన్ గైడ్లైన్స్ జి.ఓ.ఎమ్.ఎస్ నెం:28 ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ ది:25022025 ఇచ్చి ఉన్నారు. అందులో వెనుకబడిన తరగతుల వారికి ఎస్సీ ఎస్టీలకు వలెనే అనర్హత జాబితా అనుబంధం 1 అనుబంధం3తిలలో న్యాయం చేయలేదు. పరిశ్రమల యూనిట్ల అనుబంధం1, అనుబంధం 3తి అనర్హత జాబితాల నుండి ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు మినహాయింపునిచ్చి, వారు అన్ని రకాల యూనిట్లను నెలకొల్పుకొనుటకు వీలుగా అర్హత కల్పించారు. అదేవిధంగా బీసీ పారిశ్రామికవేత్తలను కూడా అనర్హత జాబితాల నుండి మినహాయించి అన్ని రకాల యూనిట్లను నెలకొల్పుకునే అర్హత కల్పించాలన్నారు. ఈ విషయమై తమరి పరిశ్రమల శాఖ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేసి బీసీ పారిశ్రామికవేత్తల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ ను శంకరరావు కోరారు.

# మంగళగిరిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పంద

## -15 కంపెనీల ప్రతినిధులు హాజరు,344 మంది ఉద్యోగాలకు ఎంపిక



**మంగళగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరంలా మారిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్ మేళాను వీటిజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. 15 కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ.10 వేల మొదలుకొని రూ.50 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 344 మందిని ఎంపిక చేసి నియామక ఉత్తర్వులను కూటమి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ 15 కంపెనీల ద్వారా సుమారు 344 ఉద్యోగావకాశాలు కల్పించడమైనదని, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మంచి భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.వీటిజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల డా. గోదావర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో యువతి యువకులు తమ నైపుణ్యాల ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ద్వారా అందించవలసిన శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకుని తమ నైపుణ్యాలలో మెరుగుపరుచుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంట్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోటప్పకొండలో జరుగు అన్నదానానికి నిత్యవసరాలు అందజేత

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమానికి మరియు కూరగాయలు అందివ్వడం జరిగిందని స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు గోగునేని కళ్యాణ్ చక్రవర్తి




భక్తులు, దాతలు బియ్యం, పప్పులు, నూనె, కూరగాయల వంటి నిత్యవసర వస్తువులను విరివిగా అందజేశా రు. పల్నాడు జిల్లాలోని ఈ పుణ్యక్షేత్రంలో జరిగే అన్న దానానికి దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది, అలాగే అధికారుల పర్యవేక్షణలో భక్తులకు తాగునీరు, పాలు, బిస్కెట్లు వంటి వసతులు కల్పిస్తున్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరు శ్రీ స్వామి వివేకానంద యూత్ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కోటప్పకొండలో జరుగునున్న మహా అన్నదాన కార్యక్రమానికి నాలుగు టన్నుల బియ్యం , లక్ష రూపాయలు నగదు, నిత్యవసర సరుకులు శుక్రవారం తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమానికి గ్రామంలో నగదు, నిత్యావసరాలు సేకరించేం దుకు చొరవ చూపిన భక్తులను స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన భక్తులు, గ్రామస్తులు రేషన్ బియ్యం,నిత్యవసర సరుకులతో ఎనిమిది ట్రాక్టర్లలో బయలుదేరి కోటప్పకొండ పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లినట్లు కళ్యాణ్ చెప్పారు. ప్రతి ఏటా మా గ్రామము నుంచి భక్తులు తమకు తోసిన సహాయ సహకారాలు ఈ మహా అన్నదాన కార్యక్రమానికి అందివ్వటం జరుగుతుందని తెలియజేశారు.

# ఎన్నారై మిత్రమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ, పాలు, తాగునీరు పంపిణీ

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఈనెల 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యుఎస్ఏ ఎన్నారై మిత్రమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ, పాలు, త్రాగునీరు అందించనున్నట్లు ఉప్పుటూరి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, ప్రముఖ ఎన్ఆర్ఐ ఉప్పుటూరి రామ్ చౌదరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చౌదరి మాట్లాడుతూ..మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లాలోని అమరావతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు 6వందల లీటర్ల పాలు, పది వేల మజ్జిగ ప్యాకెట్లు, పదివేల వాటర్ బాటిళ్లతో పాటు బిస్కెట్ ప్యాకెట్లు



కూడా అందజేయనున్నట్లు వివరించారు. వాలంటీర్స్ తో ప్రైవేటిని భక్తులకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమరావతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, పాలు, మజ్జిగ, బిస్కెట్స్ ప్యాకెట్లను అందిస్తున్నట్లు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమరావతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులందరికీ మంచి జరగాలని, పూజా కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన 108సిబ్బంది

**కొల్లూరు, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్న ఈయంటి మరియు పైలెట్‌లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం అప్పటి జీతనంకు అదనంగా ప్రతి ఒక్క ఉద్యోగికి నెలకు రూ.2వేలు పెంచారు. ఇది కాకుండా 5,10సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొన్న, వారికి తర్వాత నెల నుండి పెరిగిన జీతం అందే విధంగా చేశారు.



108అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అందరూ హర్షిస్తున్నారు. ఈనెల నుండి పెరిగిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108ఉద్యోగులు అందరూ సీఎం చంద్రబాబునాయుడు, మరియు భవ్య సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిబ్బంది మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆపదలో ఉన్న వారికి మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరి సుజాత, మేకతోటి ప్రసన్న, కృష్ణమోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే పై రైతులకు ముందుగా తెలియజేయాలి

## -తహశీల్ధార్ సిద్దార్ధ

**కొల్లిపర,పిబ్రవరి 13 ప్రభాతవార్త:** భూముల రీసర్వేపై రైతులకు ముందుగా తెలియ జేయాలని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో విఆర్ వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలిం చాలన్నారు.మండల గ్రామాల ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూచు కోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన



ఓలు,విలేజ్ సర్వేయర్లతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ భూములను రీసర్వే చేసేటప్పుడు తప్పనిసరిగా సంభంధిత రైతులు పంట పొలాల వద్ద ఉండేవిధంగా చూడాలన్నారు.గ్రీవెన్స్ ద్వారా కలిగించాలన్నారు.విఆర్ఓలు..విలేజ్ సర్వేయర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి ద్వారా వచ్చిన దర ఖాస్తులను పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిప్యూటి తహశీల్ధార్ రాజేష్, మండల సర్వేయర్ హరికృష్ణ, ఆర్ఐ వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి

## -మండల వైద్యాధికారి నేహ

**కొల్లిపర,పిబ్రవరి 13 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చివలూరులో వైద్యాధికారులు పామిలీ



ఫిజిషియన్ కాన్సెప్ట్ నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదన్నారు. ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ..షుగర్ ఉన్నవారు ఎప్పటికప్పుడు జాగ్రత్రలు తీసుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ రమ్య,ఎఎన్ఎమ్ మున్నీసాబేగమ్,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నృత్య కళాభారతి 27వ వార్షికోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా నృత్య కళాభారతి నిర్వాహకులు ఎన్.బాలు,నవ్యశ్రీ దంపతుల నిర్వహణలో 27వ వార్షికోత్సవాలు ఆదివారం (ఫిబ్రవరి 15) నిర్వహించనున్నట్లు నాట్య విజ్ఞాన్ ఎన్.బాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా 76మంది నర్తకీమణులతో అద్భుతమైన కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,కూచిపూడి అధ్యాపకులు నాట్యశిఖామణి మట్టుపల్లి విశ్వం ను సన్మానిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో నవ్యశ్రీ పాల్గొన్నారు.అందరూ ఆహ్వానితులేనని కళాకారులు,కళాభిమానులు, కళాపోషకులు అందరూ పాల్గొని కళాకారులను ఆశీర్వదించాలని కోరారు.

# 15న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం 15వ తేది ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో యోగా,ధ్యానం,ప్రాణాయామంలతో ఆరోగ్యం అన్న అంశంపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. రోగ్యసభలో ప్రముఖ యోగాచార్యులు ప్రొఫెసర్ కె.కొండయ్య,ప్రొఫెసర్ గుంటుపల్లి సాంబశివరావు,అవగాహన యోగా కేంద్ర అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్‌లు పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

14-2pg 12 GNT_14-2pg10.qxd 13/Feb/26 10:17 PM Page 1





జింబాబ్వే ఉంచిన లక్ష్యం 170 రన్స్
ఆస్ట్రేలియా ఈ స్కోరును ఊదేస్తుందని అందరి అంచనా
పెవిలియన్‌కు క్యూకట్టిన హేమాహేమీలు
తీరా చూస్తే కంగారూలు 146 ఆలౌట్

# ఆస్ట్రేలియాకు షాక్‌లగా!

## టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వే సంచలనం * ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ముజర్బానీ

**కొలంబో:** టీట్వంటీ ప్రపంచకప్ లో ఎట్టకేలకు సంచలనం నమోదైంది. హాట్ ఫేవరేట్ ఆస్ట్రేలియాకు అనామక జింబాబ్వే షాకిచ్చింది. 23 పరుగుల తేడాతో చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ లో మెరు పులు మెరిపించిన జింబాబ్వే... బంతితోనూ చెలరేగింది.

**అదిరిన శుభారంభం**

కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో మొదట జింబాబ్వేకు దిగిన ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్, తదివనాషే చక్కని శుభారంభాన్ని అందించారు. ఆస్ట్రేలియా బౌలర్లపై విరుచుకుపడుతూ ఓవర్‌కు పది పరుగుల చొప్పున సాధిస్తూ తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వా మ్యాన్ని అందించారు. 21 బంతుల్లో 35 రన్స్ చేసిన తదివనాషే ను స్టోయినీస్ అవుట్ చేశాడు. క్రీజ్ లోకి వచ్చిన ర్యాన్ బర్ల్‌తో కలిసి బెన్నెట్ స్కోరును ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో 43 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. జింబాబ్వే స్కోరును వంద పరుగులు దాటించాడు. ర్యాన్ బర్లేతో కలిసి రెండో వికెట్ కు 70 పరుగులు, మూడో వికెట్ కు కెప్టెన్ సికిందర్ రజా కలిసి అజేయంగా మూడో వికెట్‌కు 38 పరుగులు అందించాడు. దీంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. బెన్నెట్ 56 బంతుల్లో 64 పరుగులతో, సికిందర్ రజా 25 పరుగులతో అజేయంగా నిలిచారు.

**ఆరంభం నుంచే తడబాటు**

170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా ఆరంభంనుంచే తడబడింది. 24పరుగులకే ఓపెనరిద్దరినీ కోల్పోయింది. మొదట కామెరూన్ గ్రీన్ ను డకౌట్ చేసి ఇవాన్స్... కాసేపటికే ట్రావిస్ హెడ్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి జింబాబ్వేకు బ్రేక్ అందించాడు. మరో అయిదు పరుగులకు మరో రెండు వికెట్లు కోల్పోయింది. టిమ్ డేవిడ్ డకౌట్ కాగా, 31 పరుగులు చేసి మాక్స్‌వెల్ అవుటయ్యాడు. ఈ రెండు వికెట్లు కూడా ముజర్బానీ ఖాతాలో చేరాయి.

**పోరాడిన మాట్ రెన్‌షా**

ఒకవైపు సహచరులు పెవిలియన్‌కు చేరుతున్నా మరో ఎండ్‌లో మాట్ రెన్‌షా ఒంటరిపోరాటం చేశాడు. జింబాబ్వే బౌలర్లను ధాటిగా ఎదుర్కొంటూ 44 బంతుల్లో 5 బౌండరీలు, ఓ సిక్స్‌తో 65 పరుగులు సాధించాడు. బ్రాడ్ ఇవాన్స్, ముజర్బానీ బౌలింగ్ ధాటికి మార్కస్ స్టోయినీస్, బెన్, నాథన్ ఇలియాస్, ఆడమ్ జంపా సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరారు. దీంతో ఆస్ట్రేలియా మరో మూడు బంతులు మిగిలిఉండగానే 146 పరుగులకు ఆలౌటైంది. జింబాబ్వే బౌలర్లలో ముజరబ్బానీ 4 వికెట్లు,బ్రాడ్ ఇవాన్స్ మూడు వికెట్లు పడగొట్టి జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. ముజర్బానీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

**సంక్షిప్త స్కోర్లు: జింబాబ్వే-169/2**(20 ఓవర్లలో) (బెన్నెట్ 64 నాటౌట్, తదివనాషే 35, ర్యాన్ 35, సికందర్‌రజా 25 నాటౌట్); **ఆస్ట్రేలియా-146 ఆలౌట్**(19.3 ఓవర్లలో) (మాట్ రెన్‌షా 65, మాక్స్‌వెల్ 31, ముజర్బానీ 4/17, బ్రాడ్ ఇవాన్స్ 3/23)

# ఆట

## కోలుకున్న అభిషేక్ శర్మ, పాక్‌తో మ్యాచ్‌కు రెడీ



**న్యూఢిల్లీ:** చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆదివారం తలపడనున్న టీమిండియాకు గుడ్ న్యూస్ అందింది. కడుపు ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ కోలుకున్నాడు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడే అవకాశాలున్నట్లు టీమిండియా ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తెలిపాడు. ప్రసుత్తం అభిషేక్ ఆరోగ్యం బాగానే ఉందని, ప్రాక్టీసులో కూడా చేశాడని వెల్లడించాడు. టోర్నీ ఆఫ్ ది మ్యాచ్‌కు సిద్ధమవుతున్నట్లు తెలిపాడు.

### మహిళల ఆసియా కప్

## భారత్‌పై 7 వికెట్లతో యుఎఇ విజయం



**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2026 టోర్నీలో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. పసికూన యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) చేతిలో రాధయాదవ్ సారథ్యంలోని భారత జట్టు ఖంగుతింది. దాంతో ఈ టోర్నీని ఘోర పరాజయంతో ప్రారంభించింది. యూఏఈతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన టీమిండియా 7 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఇషా ఒజా(72 నాటౌట్, 2/30) ఆల్‌రౌండ్ షోతో భారత్ పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 130 పరుగులు చేసింది. అనుష్క శర్మ(45 బంతుల్లో 7 ఫోర్లతో 47), తనూజ కన్వార్(25 బంతుల్లో 5 ఫోర్లతో 34) మినహా, మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. కెప్టెన్ రాధా యాదవ్(7) తీవ్రంగా నిరాశపర్చింది. యూఏఈ బౌలర్లలో సమైరా ధరింధర్కా(3/40) మూడు వికెట్లు తీయగా, వైష్ణవే మహేష్(2/13), ఇషా ఒజా(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. కొట్టే సురక్ష, అతిగే సిల్వా చెరో వికెట్ తీసారు. అనంతరం యూఏఈ 19.2 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ ఇషా ఒజా(61 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 72 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. సమైరా(31 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34) కీలక ఇన్నింగ్స్ ఆడింది. భారత బౌలర్లలో రాధా యాదవ్, ప్రేమ రావత్, తనూజ కన్వార్ తలో వికెట్ తీసారు. కాగా భారత్ సెమీఫైనల్ చేరాలంటే తదుపరి రెండు మ్యాచ్‌లను మెరుగైన రన్‌రేట్‌తో గెలవాలి. లేదంటే లీగ్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది

## క్వార్టర్ ఫైనల్లో దియా, మనుష్ జోడీ



**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కాంటెండర్ చెన్నై 2026టోర్నమెంట్‌లో భారత్ టాప్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ దియా చిటాలే-మనుష్ షా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. మరో భారత్ టాప్ సీడ్ పురుషుల డబుల్స్ కలయిక మానవ్ ఠక్కర్- మనుష్ షా ద్వయం తొలిరౌండ్లోనే ఓడిపోయారు. ఈ టోర్నీలో షా-దియా కొరియా, రిపబ్లిక్‌కు చెందిన ఓహ్ సెయుంగ్వాన్-కిమ్ సియోంగ్జిన్‌లను ఓడించారు. తర్వాత హోమ్ ఫేవరెట్ జట్టు 42 నిమిషాల్లో 3-2 (10-12, 11-6, 12-10, 5-11, 12-10) తేడాతో విజయం సాధించింది. మొదటి రౌండ్ పోరులో కజకిస్తాన్‌కు చెందిన ఇస్కేందర్ ఖార్కి-సర్వినోజ్ మిర్కాదిరోవాను 11-8, 11-6, 11-7 తేడాతో ఓడించిన భారత వైల్డ్ కార్డ్స్ పయాస్ జైన్-సిండ్రెలా దాస్‌లను ఎదుర్కోనున్నారు. మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో 15 ఏళ్ల దివ్యాంశి భౌమిక్ కొరియా ప్లేయర్ ర్యూ హన్నాపై చేతిలో పోరాడి ఓడింది.

# అర్జెంటీనా చేతిలో భారత్ చిత్తు

## పురుషుల ప్రో లీగ్ హాకీ

**న్యూఢిల్లీ:** పురుషుల ప్రో లీగ్ 2025-26, రూర్కెలా లెగ్‌లో అర్జెంటీనా చేతిలో భారత్ 0-8 తేడాతో ఓడిపోయింది. టోమస్ డొమెనె (15వ నిముషం, 20, 26, 60), టోమస్ రూయిజ్ (14), లూసియో మెండెజ్ (22), ఇగ్నాసియో ఇబారా (25), నికోలస్ డెల్లా టోర్రే (30) గోల్స్ చేశారు. భారత్ మొదటి క్వార్టర్ చివరిలో పెనాల్టీ స్ట్రోక్ లభించడంతో ఆతిథ్య జట్టుకు తొలి గోల్ చేసే అవకాశం లభించి గోల్ చేసింది. రూయిజ్ తొలి క్వార్టర్‌లో డొమెనే సూరజ్ కర్కేరాను అధిగమించి జట్టుకు 2-0 తో ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. భారత్ రెండవ క్వార్టర్‌ను అర్జెంటీనాపై ఒత్తిడి పెంచుతూ ప్రారంభించింది. శిలానంద్ లక్రా మరియు హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు పెనాల్టీ కార్నర్‌లను సాధించడంలో రాణించినా కానీ ఆతిథ్య జట్టు తమ మొదటి గోల్‌ను పూర్తిగా సాధించలేకపోయింది. అర్జెంటీనాపై ఒత్తిడిని తెచ్చినా దాన్ని అధిగమించి లూసియో మెండెజ్ ద్వారా నాల్గవ గోల్‌ను జోడిం ఆధి క్యాన్ని పెంచుకుంది. ఇబార్రా ఐదవ గోల్, ఆ తర్వాత డొమెనే హ్యాట్రిక్‌తో మరో గోల్, డెల్లా టోర్రే కూడా స్కోర్‌షీట్‌లో నిలవడంతో అర్జెంటీనా 7-0 ఆధిక్యంతో మొదటి అర్ధభాగాన్ని ముగించింది. రెండవ అర్ధభాగంలో భారత్ శిలానంద్ లక్రా, ఆదిత్య లాలేజ్ గోల్స్‌కు దగ్గరగా వచ్చినా థామస్ శాంటియాగో గోల్ చేయడంతో అర్జెంటీనా అగ్రస్థానంలో నిలిచింది. చివరి క్వార్టర్‌లో భారత్‌కు మూడో పెనాల్టీ కార్నర్ లభించినా విఫలమయ్యారు.



### ఆర్యాన్ష్, సోహైబ్ హాఫ్ సెంచరీలు

# కెనడాపై యుఎఇ విజయం



**న్యూఢిల్లీ:** టీ ట్వంటీ ప్రపంచకప్‌లో యూఏఈ తొలి విజయం నమోదుచేసింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కెనడాపై అయిదు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 20 ఓవర్లలో 7 వికెట్లకు 150పరుగులు చేసింది. హార్ష్ థాకర్ 50పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. నవ్‌నీత్ 34 పరుగులతో రాణించాడు. జునైద్ సిద్దిఖీ 5వికెట్లు తీసి కెనడాను కట్టడిచేశాడు.

అనంతరం 151 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ 19.4 ఓవర్లలోనే అయిదు వికెట్లు కోల్పాయి అందుకుంది. 66 పరుగులకే నాలుగు టాప్ ఆర్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ యూఏఈని ఆర్యాన్ష్ శర్మ, సోహైబ్ ఖాన్ ఆదుకున్నారు. అర్ధసెంచరీలతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆర్యాన్ష్ 53 బంతుల్లో 6 బౌండరీలు, మూడు సిక్స్‌లతో అజేయంగా 74 పరుగులు సాధించాడు. 5 వికెట్లు తీసిన జునైద్ సిద్దిఖీ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో రూ.7లక్షల కోట్లు ఆవిరి

## ఎఐ ప్రభావంతో ఐటి షేర్లు భారీ పతనం




**ముంబయి, ఫిబ్రవరి 13:** ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ స్టాక్స్‌లో నెలకొన్న భారీ ప్రతికూలత వారాంతంలో కూడా కొనసాగింది. ఎఐ అమలుతో మార్కెట్లలోని ఐటి కంపెనీలకు భారీ విఘాతం కలిగింది. మేజర్ ఐటి కంపెనీల షేర్లుఐదుశాతం వరకూ ఇంట్రాడేలో నష్టం జరిగింది. దిగువ స్థాయిలో జరిగిన కొన్ని కొనుగోళ్లు మార్కెట్లకు కొంత కలిసొచ్చింది. నిఫ్టీ ఐటి సూచీ ఇప్పటికీ 1.50శాతం దిగజారింది. ఐటిస్టాక్స్‌లో నిరంత అమ్మకాలు కొనసాగాయి. గ్లోబల్‌ధోరణులు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత కుంగదీసింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీలు రెండూ కూడా 1.3శాతం చొప్పున క్షీణించాయి. సెన్సెక్స 1038 పాయింట్లు క్షీణించి 82,627 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా 336 పాయింట్లు క్షీణించి 25,471వద్ద స్థిరపడింది. అమ్మకాల ఒత్తిడి ఎక్కువ కనిపించింది నిఫ్టీ 50లో కనీసం 44 విభాగాలు నష్టాల్లోనే కొనసాగాయి. ఇన్వెస్టర్లు సుమారు ఏడులక్షలకోట్ల సంపదను నష్టపోయినట్లు తేలింది. బిఎస్‌ఇలో నమోదయిన కంపెనీల విలువలు సుమారు 465.37 లక్షలకోట్లుగా ఉంది. అదే ముందురోజు ట్రేడింగ్‌ముగిసేనాటికి 472.50 లక్షలకోట్లుగా ఉందని తేలింది. ప్రైవేటు బ్యాంకులు, మెటల్స్, ఇంధన షేర్లుకూడా అమ్మకాల జోరులో వెనక్కితగ్గాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.58 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.50శాతం క్షీణించింది. పదేళ్ల బెంచ్‌మార్కు బాండ్లు 0.10శాతం 6.679వద్దముగిసాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతోరూపాయి మారెం విలువలు 90.65వద్ద కదలాడింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఏప్రిల్2 సెటిల్‌మెంట్‌నాటివి 0.74శాతం క్షీణించి రూ.153.970గా నడిచింది. నిఫ్టీలో మెటల్ సూచీ 3.31శాతం క్షీణించింది. హిందాల్కో 6.08శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 5.42శాతం, హిందూస్థాన్ కాపర్ 5.16శాతం జింక్ 4.91శాతం, వేదాంత 4.11శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 4.10శాతం, ఆదాని ఎంటర్‌ప్రైజెస్ 383శాతం వెల్‌స్పన్ కార్ప్ 3.63 శాతం, ఎన్‌ఎండిసి 342శాతం క్షీణించాయి. ఇంజినీర్స్ ఇండియా 11.64శాతంపెరిగింది. ఇక ఓఎన్‌జిసి 3.17శాతం, మోనాసా కన్స్యూమర్ 0.82శాతం లాభపడ్డాయి.

# టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 12.6శాతం పెరిగాయి. 4,49,616 యూనిట్లు విక్రయించారు. గత ఏడాది 3,99,386 యూనిట్లవరకూ విక్రయించిన కంపెనీ ఈసారి భారీ వృద్ధిని నమోదు చేసినట్లు ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య సియామ్‌ప్రకటించింది. ప్యాసింజర్ వాహనాలు, త్రీవీలర్లు, టూవీలర్లు, క్వాడ్రిసైకిళ్లు వంటివి జనవరిలో మొత్తం 29,27,394వరకూ విక్రయించామని తెలిపింది. త్రీవీలర్లు పటిష్టంగా వృద్ధినమోదుచేసాయి. 30.2శాతం పెరిగి 75,725 యూనిట్లు అమ్ము డయినట్లు తెలిపింది. ప్యాసింజర్ వాహనాలు, టూవీలర్లు, త్రీవీలర్లు జనవరిలో గతంలో ఎన్నడూలేనంతగా విక్రయాలు జరిగాయని సియామ్ డైరెక్టర్‌జనరల్ రాజేష్ మీనన్ తెలిపారు. బడ్జెట్ వరాలు కొంత కలి సొచ్చాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరగలవని అంచనావేస్తున్నారు. టూవీలర్ విభాగంలో స్కూటర్ల విక్రయాలు 36.9శాతంపెరిగి 7,50, 580 యూనిట్లుపెరిగాయి. మోటారు సైకిళ్లు 20.3శాతంపెరిగి 11,26,416 యూనిట్లకు చేరాయి. మోపెడ్లు 16.1శాతంపెరిగి 48,607 యూనిట్లకు చేరాయి. త్రీవీలర్ల విభాగంలో ప్యాసింజర్ వాహణాలు 30.4శాతం పెరిగి 60,881 యూనిట్లుగా ఉన్నాయి. రవాణా వాహనాలు 33.4శాతంపెరిగి 13,374 యూనిట్లుగా ఉంటే ఈరిక్షా అమ్మకాలు మాత్రం 7.9శాతం క్షీణించి 925 యూనిట్లకు చేరాయి.



# టొరెంట్ ఫార్మా నికరలాభం రూ.635కోట్లు

**ముంబయి, ఫిబ్రవరి 13:** టొరెంట్ ఫార్మాక్యూటికల్స్ సంస్థ నికరలాభం 26.2శాతంపెరిగింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.635 కోట్లు ఆర్జించినట్లుప్రకటించింది. ఇదే కంపెనీ గత ఏడాది ఇదే కాలానికిగాను రూ.503 కోట్లు ఆర్జించింది. కంపెనీ రాబడులు రూ.1798 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది కంటే 14శాతం పెరిగాయి. బ్రెజిల్ దేశపు రెవెన్యూ రూ.371 కోట్లుగా ఉంది. 27శాతంపెరిగింది. అమెరికా రాండులు 321కోట్లుగా ఉంటే 19శాతం పెరిగింది. జర్మనీదేశంలో అమ్మకాల రాబడులు రూ.304 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ తెలిపింది. అన్ని విదేశీ మార్కెట్లలోను తాము గణనీయంగా వృద్ధిని నమోదుచేసినట్లు కంపెనీ ప్రకటించింది. టొరెంట్ ఫార్మా తాత్కాలిక డివిడెండ్ ప్రతి వాటాను రూ.29గా ప్రకటించింది. ఈ డివిడెండ్‌ను 2026 మార్చి 5 నాటికి పంపిణీ చేయాలిని నిర్ణయించినట్లు తెలిపింది. టొరెంట్ కంపెనీషేర్లు బిఎస్‌ఇలో శుక్రవారం 4074.05గా ట్రేడింగ్ కొనసాగింది.

# డాలరుతో రూపాయి మారకం 90.64



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** డాలరుతో రూపాయి మారకం విలువలు మూడు పైసలు క్షీణించి 90.64 రూపాయలవద్ద నమోదయింది. వారాంతంలో అమెరికన్ కరెన్సీ విదేశీ మార్కెట్లలో పటిష్టం అయితే దేశీయ ఈక్విటీల్లో కొంతమేర ప్రతికూలంగా నడిచింది. ఫోరెక్స్ ట్రేడర్లు వివరాలప్రకారం రూపాయి స్వల్పంగా క్షీణించిందని వర్ధమాన దేశాల మార్కెట్ కరెన్సీలపరంగా చూస్తే రూపాయి కొంతమేర సానుకూలంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజి మార్కెట్‌లో డాలరుతోరూపాయి మారకం విలువలు 90.69వద్ద ప్రారంభించి ఇంట్రాడేలో 90.60వరకూ వెళ్లింది. ఒకదశలో అత్యంత కనిష్టంగా 90.79కి కూడా క్షీణించినట్లు తేలింది. చివరికి రూపాయి ట్రేడింగ్ ముగింపులో 90.64వద్ద ట్రేడ్ అయింది. ముందురోజు రూపాయి17 పైసలు బలసడి 90.61గా నిలిచింది. రిస్ట్‌సెంటిమెంట్ మరింతగా రూపాయి క్షీణతకు దోహదంచేసింది. ఎఐ కారణంగా పరిశ్రమల్లో సురక్షిత పెట్టుబడుల స్థావరాల్లోకి పెట్టుబడులు మళ్లిపోయాయి. డాలర్‌సూచీని చూస్తే ఆరు కరెన్సీల్లో 0.10శాతం ఎగువన 97.01గా నిలిచింది. బ్రెంట్ ముడిచమురు పరంగా చూస్తే 0.04శాతం దిగువన అంటే బ్యారెల్‌కు 67.49 డాలర్లుగా నడిచింది. సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా ఈక్విటీల్లో 108.42కోట్లపెట్టుబడులు పెట్టినట్లు కనిపించింది. రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా జనవరి నెలలో 2.75శాతంమేర నమోదయి కొంత మార్కెట్లకు సానుకూల వాతావరణం కల్పించింది.

# ముంబయి బోరివాలిలో యాపిల్ రెండో స్టోర్



**ముంబయి, ఫిబ్రవరి 13:** ఐఫోన్ తయారీ కంపెనీ యాపిల్ తన కొత్తస్టోర్‌ను ముంబయిలోని బోరివాలిలో ప్రారంభిస్తోంది. మొత్తంగా చూస్తే భారత్‌లో ఆరోస్టోర్ ప్రారంభిస్తోంది. ముంబయిలోనే రెండోస్టోర్‌గా చెపుతున్నారు. మొదటి స్టోర్‌ను ముంబయి, రెండో ఢిల్లీలోను గత ఏడాది ఏప్రిల్‌లోప్రారంభించింది. గత ఏడాది యాపిల్ హెబ్బల్‌ను బెంగళూరులోను, యాపిల్ కోరెగాంవ్ పార్క్ స్టోర్ పూణెలోను ఇటీవలే నోయిడాలోను యాపిల్‌స్టోర్లుప్రారంభించింది. ఈనెల 26వ తేదీ ముంబయిలోని బోరివాలి స్టోర్‌ప్రారంభం అవుతున్నట్లు కంపెనీ ప్రకటించింది. నెమలిని పోలిన ఆకృతితో ఈస్టోర్‌ను ప్రారంభిస్తారు. గతంలో బెంగళూరు, పూణెలోను నోయిడాలోకూడా ఇదే తరహా స్టోర్లు ప్రారంభించింది డిజైన్‌కారణంగా విశ్వాసం, సమగ్ర వివరణ, కస్టమర్లను రాబట్టుకునేందుకు ఎక్కువ వీలుంటుందని అన్నారు. యాపిల్ బోరివాలి స్టార్టప్ కమ్యూనిటీలు, బిజినెస్ సంస్థలకు ఎక్కువ లాభదాయకంగా ఉంటుందని కంపెనీ వివరించింది.

# ఓలా ఎలక్ట్రిక్ రూ.487 కోట్ల నష్టం




**బెంగళూరు, ఫిబ్రవరి 13:** విద్యుత్ స్కూటర్ల తయారీ సంస్థఓలా ఎలక్ట్రిక్ మూడో త్రైమాసికంలో రూ.487 కోట్ల నికరనష్టం చవిచూసింది. గత ఏడాది ఇదే కాలంలో చూ.564 కోట్లు నష్టం చవిచూసిన కంపెనీ ఈఏడాది నష్టాలను తగ్గించుకోగలిగింది. 2026 రెండో త్రైమాసికంలో రూ.418 కోట్లు మేర నష్టం చవిచూసింది. సాఫ్ట్‌బ్యాంకు మద్దతున్న స్టార్టప్ కంపెనీ ఓలా కొత్తలేబర్‌కోడ్‌ల అమలు ద్వారా రూ.5.06 కోట్ల ఒకేసారి వ్యయభారం పడింది. సంస్థ రాబడులపరంగా కూడా 55శాతం క్షీణించి రూ.470కోట్లుగా ఉంది. అదే గత ఏడాది మూడోత్రైమాసికంలో 1045 కోట్లు ఆర్జించింది. రెండోత్రైమాసికంలో కూడా 32శాతం క్షీణించి రూ.690 కోట్లుగా నమోదయింది. కంపెనీ స్కూటర్ అమ్మకాల్లో భారీ క్షీణవల్లననేనని నిపుణుల అంచనా. కంపెనీ స్కూటర్ సేల్స్ రూ.32,680యూనిట్లు విక్రయించగలిగింది. స్థూల మార్జిన్ మాత్రం 34.3శాతంమేర ఉన్నట్లుతెలిపింది. అంటే 15.7 పర్సంటేజ్ పాయింట్లు మెరుగుపడిందని చెపుతోంది. కంపెనీ ఆటోమేషన్‌ను పెంచింది. ఇటీవలపెంచిన జాబ్‌కట్స్‌కూడా త్రైమాసిక నిర్వహణ ఖర్చులు రూ.250 నుంచి రూ.300 కోట్లవరకూ ఆదా అవుతాయని చెపుతోంది. కంపెనీ మొత్తం వ్యయాలు మూడో త్రైమాసికంలో రూ.714 కోట్లుగా ఉన్నాయి. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ షేర్లు బిఎస్‌ఇలో రూ.30.9గా కొనసాగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14